# తెలుగు

## లాంగ్వేజ్ పండిట్ - స్కూల్ అసిస్టెంట్

"దేశభాషలందు తెలుగు లెస్స"



## TET & DSC

## స్టడీ మెటీరియల్

(ఆన్‌లైన్‌లో)

డిస్క్రిప్టివ్ అప్రోచ్ ప్రాక్టీస్ బిట్స్

టీచింగ్ మెథడ్స్


**కంటెంట్ రైటర్స్**

సారిపల్లి. గౌరీ శంకర్
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

డా॥ ద్వానా.శాస్త్రి
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

నల్లా. నరసింహమూర్తి
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

డా॥ పి.వి.సుబ్బారావు
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్

సూరే. శ్రీనివాసులు
సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్



రచన, సేకరణ : చేయూత ఫౌండేషన్

Free Download

Visit : cheyutha-foundation.org

# వాచకాలపై పట్టు... డీఎస్సీ కొట్టు

## డీఎస్సీ లాంగ్వేజ్ పండిట్ / స్కూల్ అసిస్టెంట్ ప్రత్యేకం
## తెలుగు

సారిపల్లి గౌరీశంకర్
తెలుగు స్టడీ సర్కిల్,
విజయనగరం



**లాంగ్వేజ్ పండిట్, స్కూల్ అసిస్టెంట్ పరీక్షల్లో తెలుగు పేపర్‌కు 60 మార్కులు కేటాయించారు. కంటెంట్‌కు 40 మార్కులు, మెథడాలజీకి 20 మార్కులు నిర్దేశించారు. ప్రభుత్వ తెలుగు వాచకాలు, ఉపవాచకాల పాఠ్యాంశాల నుంచే ప్రశ్నలు వస్తాయి. లాంగ్వేజ్ పండిట్లకు మూడు నుంచి పదవ తరగతి వరకు స్కూల్ అసిస్టెంట్లకు ఆరు నుంచి ఇంటర్మీడియెట్ వరకు తెలుగు వాచకాలను దృష్టిలో ఉంచుకొని ప్రశ్నలు ఇస్తారు. తెలుగులో మంచి మార్కులు సాధించాలంటే ఏ అంశాలను ఎంతమేరకు చదువుకోవాలో తెలుసుకుందాం.**



వాచకాల్లో చదవాల్సిన అంశాలు
- కవి పరిచయం
- నేపథ్యం
- ప్రక్రియ
- పాఠ్య భాగ ఉద్దేశం
- పాఠ్య భాగ విశేషాంశాలు, పాత్రలు, వాటి స్వభావాలు

### పాఠ్యాంశాల నుంచి ప్రశ్నలు వచ్చే విధానం

ఉదాహరణకు ఒక పాఠ్య భాగాన్ని తీసుకుంటే అందులో నుంచి ప్రశ్నలు కింది అంశాలనుంచి వచ్చే అవకాశం ఉంటుంది.
- కవి - శ్రీనాథుడు
- కాలం - 15వ శతాబ్దం (14వ శతాబ్ద ఉత్తర భాగం)
- బిరుదులు - కవి సార్వభౌముడు, ఈశ్వరార్చన కళాశీలుడు, బ్రహ్మీదత్త వరప్రసాదుడు.

| శ్రీనాథుని రచనలు | అంకితమిచ్చిన కవి |
|---|---|
| మరుత్తరాట్చరిత్ర | మామిడి వేమన |
| శాలివాహన సప్తశతి | పెద కోమటి వేమా రెడ్డి |
| పండితారాధ్య చరిత్ర (పద్య రూపం) | మామిడి ప్రెగ్గడయ్య |
| శృంగార నైషధం | మామిడి సింగనామాత్యుడు |
| హర విలాసం | అవచి తిప్పయ్య శెట్టి |
| భీమ ఖండం (భీమేశ్వర పురాణం) | బెండపూడి అన్నయామాత్యుడు |
| కాశీ ఖండం | వీరభద్రా రెడ్డి |
| పలనాటి వీర చరిత్ర | చెన్న కేశవ స్వామి |
| శివరాత్రి మహత్మ్యం | ముమ్మడి శాంతయ్య |

### నేపథ్యం ఆధారంగా వచ్చే ప్రశ్నలు

వేద విభజన చేసి పంచమ వేదంగా పేరున్న మహాభారతాన్ని, అష్టాదశ పురాణాలను రచించిన బ్రహ్మజ్ఞాని వేదవ్యాసుడు. పరమేశ్వరునికి ప్రీతిపాత్రమైన కాశీలో పదివేల మంది శిష్యులతో నివశించాడు. బ్రహ్మీ ముహూర్తంలో నిద్ర లేచి ప్రాతర్మాధ్యాహ్నిక విధులను పూర్తి చేసేవాడు. శిష్యులతో కలసి కాశీ నగరంలో భిక్షాటన చేసేవాడు. కాశీ విశ్వేశ్వరుడు వ్యాసుడిని పరీక్షించదలచి భిక్ష దొరక్కుండా చేసిన సందర్భంలో భిక్ష పాఠ్యభాగం ప్రారంభమవుతుంది.

**ప్రశ్నలు**

1. **బ్రహ్మీ ముహూర్తం అంటే ఏమిటి?**
   ఎ) సూర్యోదయానికి 60 నిముషాల ముందు కాలం
   బి) సూర్యోదయానికి 90 నిముషాల ముందు కాలం
   సి) సూర్యాస్తమయ సమయం
   డి) బ్రహ్మ పెట్టిన ముహూర్తం
2. **బ్రహ్మీ అంటే ఎవరు?**
   ఎ) బ్రహ్మ జ్ఞానం తెలిసినవాడు
   బి) ముని సి) సరస్వతి డి) పైవన్నీ
3. **కింది వాటిలో ప్రాతర్మాధ్యాహ్నిక విధిని గుర్తించండి?**
   ఎ) స్నానం బి) సంధ్యా వందనం
   సి) నిత్యాగ్నిహోత్రం డి) పైవన్నీ
4. **కింది వాటిలో ఉపవాసానంతర భోజనాన్ని ఏమంటారు?**
   ఎ) పారణ బి) మాధుకరము
   సి) దీక్షా విరమణ డి) ప్రాతర్మాధ్యాహ్నికం

**సమాధానాలు**
1) బి 2) సి 3) డి 4) ఎ

### పదజాలం

ప్రతి పాఠంలోని పదాల అర్థాలు, పర్యాయ పదాలు, నానార్థాలు, వ్యుత్పత్త్యర్థాలు, ప్రకృతులు, వికృతులు, జాతీయాలు, సామెతలు చదువుకోవాలి. వీటికి సంబంధించిన ప్రశ్నలను వాచకాలనుంచి మాత్రమే ఇస్తారు. పాఠాల చివర ఇచ్చిన అకారాది పట్టికలు చదివితే మంచి మార్కులు వస్తాయి.

### భాషాంశాలు

వాచకాల్లోని పాఠాల చివర ఇచ్చే సంధులు, సమాసాలు, ఛందస్సు, అలంకారాలు, పారిభాషిక పదాలు, క్రియలు, వాక్యాలు తప్పనిసరిగా చదువుకోవాలి. వీటినుంచే ప్రశ్నలు వస్తాయి.

**ప్రశ్నలు**

1. **కిందివాటిలో పంచమీ తత్పురుష సమాసాన్ని గుర్తించండి**
   ఎ) గుణహీనుడు బి) సభా భవనం
   సి) దొంగల భయం డి) రామ బాణం
2. **కిందివాటిలో ఉత్పలమాల పద్య లక్షణం కానిది?**
   ఎ) యతి స్థానం పదో అక్షరం
   బి) ప్రతి పాదంలో మూడో గణంగా 'భ' ఉంటుంది.
   సి) ప్రతి పాదంలో 20 అక్షరాలు ఉంటాయి
   డి) ప్రాస నియమం ఉంటుంది.
3. **మధువనమెల్ల గొల్ల గొన, మర్కటవల్లభునాజ్ఞ ద్రోయ' ఈ వాక్యంలో మర్కటవల్లభుడు ఎవరు?**
   ఎ) సుగ్రీవుడు బి) దధిముఖుడు
   సి) హనుమంతుడు డి) నలుడు

**సమాధానాలు:** 1) సి 2) బి 3) ఎ

### భాషా చరిత్ర

ఈ విభాగంలో అర్థ పరిణామం, ధ్వని పరిణామం, మాండలికాలు, అన్యాదేశ్యాలు చదువుకోవాలి.

**అర్థ పరిణామం:** ఇందులో అర్థ సంకోచం, అర్థ వ్యాకోచం, అర్థ గౌరవం, మృధూక్తి, సభ్యోక్తి వంటి అంశాలను ఉదాహరణలతో చదువుకోవాలి.

**అర్థ సంకోచం:** ప్రాచీన కాలంలో విస్తృతమైన అర్థాన్ని ఇచ్చిన పదాలు నేటి కాలంలో పరిమితార్థంగా మారడమే అర్థ సంకోచం. ఉదా: కోక / చీర
పూర్వ కాలంలో పురుషులు, మహిళలు ఇరువురూ ధరించే వస్త్రాన్ని చీర అనేవారు. కానీ నేటి కాలంలో చీర అనే పదాన్ని మహిళలకు మాత్రమే పరిమితం చేశారు.

**అర్థ వ్యాకోచం:** పూర్వ కాలంలో పరిమితార్థంలో ఉన్న పదాలు నేటి కాలంలో విస్తృతార్థంగా మారడమే అర్థ వ్యాకోచం. ఉదా: చెంబు.
పూర్వ కాలంలో చెంబు అంటే ఎర్రని లోహం (రాగి)తో తయారు చేసేది అనే అర్థం వాడుకలో ఉండేది. కానీ నేడు అనేక రకాల చెంబులు అందుబాటులో ఉన్నాయి. ఉదా: స్టీలు, బంగారం, వెండి చెంబులు

**అర్థ సామ్యత, అర్థ గౌరవం, అర్థోత్కర్ష:** పూర్వ కాలంలో నిందార్థంలో ఉన్న పదాలు నేడు గౌరవార్థాన్ని పొందుతున్నాయి.

| పదం | పూర్వం | నేడు |
|---|---|---|
| సభికులు | జూదగాళ్లు | సభలోని ప్రేక్షకులు |
| ముహూర్తం | నిముష కాలం | శుభకార్యాలకు నిర్ణీత సమయం |
| వైతాళికుడు | రాజును నిద్ర లేపేవాడు | సమాజాన్ని చైతన్య పరచేవాడు |
| అదృష్టం | చూడకూడనిది | భాగ్యం, మేలు |

### సాహిత్య విమర్శ

ఈ విభాగంలో కావ్యాల రకాలు వాటికి సంబంధించిన నిర్వచనాలు, ప్రయోజనాలు, హేతువులు, సంప్రదాయాలు వంటి అంశాలను సమగ్రంగా చదువుకోవాలి.

**కావ్య రకాలు:**
- కావ్యాలను వాటి స్వభావం ఆధారంగా రెండు రకాలుగా విభజించారు. అవి.. దృశ్య కావ్యం, శ్రవ్యకావ్యం.
- కావ్య స్వరూపాన్ని అనుసరించి మూడు రకాలుగా వర్గీకరించారు. అవి.. పద్య కావ్యం, గద్య కావ్యం, చంపూ కావ్యం.
- కావ్య వస్తువును బట్టి మూడు రకాలుగా విభజించారు. అవి.. ప్రఖ్యాతం, ఉత్పాద్యం, మిశ్రమం
- కావ్య అర్థం ప్రకారం మూడు రకాలుగా పేర్కొన్నారు. అవి.. ధ్వని కావ్యం, గుణీభూత వ్యంగ్యం, చిత్ర కావ్యం.

| కావ్య సంప్రదాయాలు | కర్తలు |
|---|---|
| గుణ | దండి |
| అలంకార | బామహుడు |
| రస | భరతుడు |
| ఔచిత్య | క్షేమేంద్రుడు |
| వక్రోక్తి | కుంతకుడు |
| రీతి | వామనుడు |

### తెలుగు సాహిత్య చరిత్ర

- నన్నయకు పూర్వయుగం నుంచి నేటి వరకు ఉన్న సాహిత్యాన్ని చదవాలి. తెలుగు సాహిత్యాన్ని తెలుసుకోవడానికి అనేక ఆధార గ్రంథాలున్నప్పటికీ పింగళి లక్ష్మీకాంతం యుగ విభజన ప్రకారం అంశాలను నేర్చుకుంటే ప్రయోజనకరంగా ఉంటుంది.
- పింగళి లక్ష్మీకాంతం 'ఆంధ్ర సాహిత్య చరిత్ర' గ్రంథంలో తెలుగు సాహిత్యాన్ని 10 యుగాలుగా వర్గీకరించారు. ప్రతి యుగం నుంచి ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.

| యుగం | కాలం |
|---|---|
| ప్రాఙ్నన్నయ | క్రీ.పూ.200 - క్రీ.శ.1000 |
| నన్నయ | క్రీ.శ.1000 - 1100 |
| శివకవి | క్రీ.శ.1100 - 1225 |
| తిక్కన | క్రీ.శ.1225 - 1300 |
| ఎర్రన | క్రీ.శ.1300 - 1350 |
| శ్రీనాథ | క్రీ.శ.1350 - 1500 |
| ప్రబంధ | క్రీ.శ.1500 - 1600 |
| దక్షిణాంధ్ర | క్రీ.శ.1600 - 1775 |
| క్షీణ | క్రీ.శ.1775 - 1875 |
| ఆధునిక | క్రీ.శ.1875 - నేటి వరకు |

- ఆధునిక యుగంలో భాగంగా కవితోద్యమాల గురించి చదువుకోవాలి.
- ఈ విభాగంలో భాగంగానే ప్రక్రియలు - నిర్వచనాలు, విశేషాంశాలు, ఆధునిక కవిత్వ ధోరణులు, ఉద్యమాలు కూడా చదవాలి.

**ప్రశ్నలు**

1. **'నన్నయ తిక్కనాదులు చూపిన త్రోవ పావనం బెన్న' అని ఎర్రన ఏ రచనలో అన్నారు?**
   ఎ) హరివంశం బి) రామాయణం
   సి) అరణ్య పర్వ శేష భాగం డి) నృసింహ పురాణం
2. **శ్రీనాథునికి కవి సార్వభౌముడు అనే బిరుదును ప్రసాదించింది?**
   ఎ) పెద కోమటి వేమారెడ్డి బి) ప్రోలయ వేమారెడ్డి
   సి) శ్రీకృష్ణ దేవరాయలు డి) ప్రౌఢ దేవరాయలు
3. **వ్యాస మహాభారతం అనేది**
   ఎ) 18 పర్వాల శాస్త్రేతిహాసం
   బి) 100 పర్వాల కావ్యేతిహాసం
   సి) 100 పర్వాల శాస్త్రేతిహాసం
   డి) 18 పర్వాల కావ్యేతిహాసం
4. **కవితలు చెప్పి 'ఉభయకవి మిత్రుని' మెప్పింపనంది బ్రహ్మకైనా సాధ్యమా అని తిక్కన గురించి అన్నది ఎవరు?**
   ఎ) కేతన (దశ కుమార చరిత్ర)
   బి) మారన (మార్కండేయ పురాణం)
   సి) కేతన (ఆంధ్ర భాషా భూషణం)
   డి) ఎర్రన అరణ్య పర్వ శేష భాగం
5. **సరస్వతీ, చతుర్ముఖుల ప్రణయ గాథ నుంచి ఉద్భవించిన కావ్యం?**
   ఎ) కథా సరిత్సాగరం బి) కళా పూర్ణోదయం
   సి) ప్రభావతీ ప్రద్యుమ్నం
   డి) నీలా సుందరి పరిణయం
6. **'అల్పాక్షరముల అనల్పార్థ రచనా కావించుట కాదె కవి వివేకంబు' అన్న కవి?**
   ఎ) తిక్కన బి) పాల్కురికి సోమన
   సి) ఎర్రన డి) బమ్మెర పోతన

**జవాబులు:** 1) ఎ 2) డి 3) సి 4) సి 5) బి 6) బి.

### బాల వ్యాకరణం

ఈ విభాగాన్ని సిలబస్‌లో కొత్తగా చేర్చారు. డీఎస్సీ పరీక్షలో ఉద్యోగ నిర్ణేతగా దీనికి ప్రాధాన్యమిచ్చారు. ఇందులో పరిచ్ఛేదాల గురించి సవివరంగా చదువుకోవాలి. సంజ్ఞ, సంధి, తత్సమ, ఆచ్ఛిక, సమాస పరిచ్ఛేదాల నుంచి ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది.

**ప్రశ్నలు**

1. **సంజ్ఞా పరిచ్ఛేదంలో సూత్రాల సంఖ్య?**
   ఎ) 16 బి) 21 సి) 23 డి) 24
2. **క్త్వార్థంబైన ఇత్తునకు సంధి?**
   ఎ) ఉంది బి) లేదు సి) బహుళం డి) నిత్యం
3. **చిన్నయసూరి చెప్పిన తెలుగు భాషకు గల వర్ణాల సంఖ్య?**
   ఎ) 40 బి) 56 సి) 50 డి) 36

**సమాధానాలు:** 1) సి 2) బి 3) డి.

# వ్యాకరణ సాహిత్యాంశాలకే పెద్దపీట!

ఏ ఉపాధ్యాయ ఉద్యోగానికైనా తెలుగు భాషా సాహిత్యాలు తప్పనిసరి చేశారు. తెలుగు పండితులకు 60 మార్కులుంటే మిగిలినవారికి 12 మార్కులే. మార్కులు తక్కువే కానీ పాఠ్యాంశాలు దాదాపుగా ఒకటే. వ్యాకరణం, సాహిత్యాంశాలే ఉపాధ్యాయ పరీక్షకు కీలకం. కాబట్టి వీటిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలంటున్నారు డా. ద్వా.నా. శాస్త్రి.



తెలుగు పాఠ్యప్రణాళిక చూసి నిరాశ చెందడమో, అధైర్య పడడమో సమంజసం కాదు. నిజానికి పాఠ్యాంశాల్లోని సగానికి పైగా ఇంతకుముందు ప్రతి అభ్యర్థీ చదివినవే! వాటితో పనిలేదు కాబట్టి మరచిపోవడం సహజం. బాగా అధ్యయనం చేస్తే 'ఇంతేనా? !' అనిపిస్తుంది.

తెలుగు అంటే సాహిత్యమే! సాహిత్యంలో కవిత్వం, కథ, నవల, నాటకం, వ్యాసం అనేవి భాగాలు. వీటిల్లో మరీ ముఖ్యమైనది కవిత్వం. అందుకే- కవులు- రచయితలు- కావ్యాలు- రచనలు అనే అధ్యాయం విస్తృతంగా ఉంది. ఏయే అంశాలపై దృష్టి ఉంచాలో సిలబస్‌లోనే ఇచ్చారు- 'పాత్రలు, నేపథ్యం, పూర్వాపరాలు, ఇతివృత్తాలు, సందర్భ వాక్యాలు, విశేషాలు'. అయితే అధ్యయనం చేసేటపుడు మరింతగా వింగడించుకుని లోతుగా చదవాలి.

ఉదాహరణకు 'కవులు' అన్నారు. ఏ కవులు? ఎంత మంది? అనే సందేహం వస్తుంది. సామాన్యంగా ప్రసిద్ధ కవులనే చదవాలి కానీ ఎక్కువ మార్కులు రావాలంటే అంతగా ప్రసిద్ధికెక్కని వారినీ తెలుసుకోవాలి.

ఇతివృత్తం అంటే కథ. కథల పేర్లు, అందులోగల ముఖ్య పాత్రలు తెలుసుకోవాలి.

✤ నిగమశర్మ కథ ఎందులోది?

1. మనుచరిత్ర 2. వసుచరిత్ర 3. పాండురంగ మాహాత్మ్యం 4. పారిజాతాపహరణం జవాబు: 3

కవుల కవిత్వంలో ముఖ్యమైన, ప్రసిద్ధమైన పంక్తులుంటాయి. వాటినే 'సందర్భ వాక్యాలు' అంటారు.

**ఉదా:** 'కాదేదీ కవితకనర్హం' అన్న కవి? (శ్రీశ్రీ)

విశేషాంశాలు అనే అంశంలో కవుల వివరాలు తెలుసుకోవాలి. కవి అనగానే జన్మస్థలం, ఆస్థాన పదవి, కాలం, బిరుదులు, తొలి రచన, మిగిలిన రచనలు, కవితా గుణాలు చదవాలి. ఈ విధంగా ఒక్కో కవి గురించి పూర్తిగా తెలుసుకున్న తరువాతే మరొక కవిని చదవాలి. ఈ వివరాలు ప్రాచీన కవులకు ఎక్కువ. ఆధునిక కవుల గురించి అంతగా తెలుసుకోనవసరం ఉండదు.

## పాఠాల పరిచయ వాక్యాలు

ప్రక్రియలు అనే అధ్యాయంలోని అంశాల్లో చాలావరకు కవులలో వచ్చేస్తాయి. కథ, నవల, నాటకం, వ్యాసం వంటి వాటిపై శ్రద్ధ వహించాలి. 8, 9, 10 తెలుగు వాచకాల్లోని పాఠాలు ఈ ప్రక్రియలతోనే ఉంటాయి. అందుకని ఆ పాఠాల పరిచయ వాక్యాలు చదివితే చాలు.

ఆధునిక కవిత్వ ఉద్యమాల గురించి అవగాహన ఉండాలి. పైన పేర్కొన్న ఆధునిక కవులలోకి ఈ ఉద్యమ కవులు వస్తారు. ఏ ఉద్యమం గురించి చదివినా ఉద్యమ ఆశయాలు- నాయకుడు- కావ్యాలు- సందర్భ వాక్యాలు అనేవిధంగా తెలుసుకోవాలి.

✤ భావకవిత్వం అనగానే ప్రేమ- ప్రకృతి, స్వేచ్ఛ, ఆత్మాశ్రయత్వం వంటివి తెలుసుకుని రాయప్రోలు నాయకుడు, దేవులపల్లి కృష్ణశాస్త్రి ప్రచారకుడని తెలుసుకోవాలి.

'నవ్వినోదురుగాక నాకేటి సిగ్గు' (కృష్ణశాస్త్రి) వంటి ఉక్తులు చాలా ముఖ్యం.

భాషపై నాలుగు అధ్యాయాలున్నాయి. అయితే అన్నింటిని లోతుగా, విస్తారంగా తెలుసుకోనక్కర్లేదు. తెలుగులోని పారశీ, తమిళ, కన్నడ, మరాఠీ పదాలు ముఖ్యం. మాండలిక పదాల గురించి తెలుసుకోవాలి. ఒకే పదం ఏ ప్రాంతంలో ఎలా వాడుకలో ఉందో గ్రహించాలి.



టెట్- టీఆర్టీ: తెలుగు

✤ బేడ- కోస్తాలో ఒకనాటి నాణెం- రూపాయిలో ఎనిమిదో వంతు; రాయలసీమలో పప్పు అని అర్థం- కంది బేడ అంటారు.

✤ 'పుంటికూర' అనేది గోంగూరకు బదులుగా ఏ మాండలికంలో కనిపిస్తుంది? (తెలంగాణ)

'సాహిత్య విమర్శ' అనే అధ్యాయం తెలుగు పండితులకు చాలా అవసరం. మిగిలినవారు అవగాహన కోసం చదివితే చాలు. 'కావ్య నిర్వచనాల'పై ప్రశ్నలు రావచ్చు.

## అతి ముఖ్యం.. వ్యాకరణం

ఇక కంటెంట్‌లో సాహిత్యం తరువాత వ్యాకరణం అతి ముఖ్యమైనది. సంధులు, సమాసాలు, ఛందస్సు, వ్యాకరణం, అలంకారాలు, ప్రకృతి- వికృతులు, నానార్థాలు, పర్యాయ పదాలు, వ్యాకరణ పరిభాష అనేవి క్షుణ్ణంగా చదవాల్సినవే. అందరూ లోగడ వీటిని చదివినవారే. అయితే అప్పుడు చదివే పద్ధతీ, ప్రశ్నలు అడిగే పద్ధతీ వేరు. ఇప్పుడు 'ఆబ్జెక్టివ్ పద్ధతి' కాబట్టి నిశితంగా చర్చించుకుంటూ అధ్యయనం చేయాలి. వ్యాకరణానికి అధ్యయనం ఒక్కటే చాలదు. గణిత శాస్త్రంలా అభ్యాసం చాలా ముఖ్యం. 'అభ్యాసం కూసు విద్య' అన్నారు కదా!

ఇక ప్రశ్నలడిగే పద్ధతి చూడండి:

✤ స్వాగతం విడదీయండి

1. స్వ+ ఆగతం 2. స+వాగతము 3. సుః+ఆగతం 4. సు+ఆగతం. **జవాబు:** (4)

✤ **గోరంతలు కొండంతలుగా చెప్పడాన్ని ఏ అలంకారమంటారు?** **జవాబు:** (1)

1. అతిశయోక్తి 2. శ్లేష 3. విశేషోక్తి 4. ఉత్ప్రేక్ష

✤ **పద్మమునకు పర్యాయపదం?** **జవాబు:** (3)

1. అంబుజం 2. పంకజం 3. రెండూ 4. రెండూ కావు

ఈవిధంగా తిరగేసి కొన్ని, అయినది అంటూ కొన్ని, కానిదంటూ మరికొన్ని ప్రశ్నలు వస్తాయి. అందువల్ల వ్యాకరణం అంతా చదవాలి తప్ప ముఖ్యమైనవి అనే ఆలోచన ఉండకూడదు.

అనువాదం ఆంగ్లం నుంచి తెలుగులోకి గానీ, తెలుగు నుంచి ఆంగ్లానికి గానీ అడగవచ్చు. అనువాద పద్ధతుల గురించి స్థూలంగా తెలుసుకోవాలి. కొన్ని పదాలను ఇచ్చి అనువదించమని అడుగుతారని అనుకుని దానికి అనుగుణంగా నేర్చుకోవాలి.

'పఠనావగాహనం' అనేది కంటెంట్‌లో చివరి భాగం. ఒక పేరా వచనభాగం ఇచ్చి- కిందగల నాలుగైదు ప్రశ్నలకు పై వచనంలోగల సరైన సమాధానాన్ని గుర్తించడం. ఇది సరిగా చదివితే చాలా తేలిక.

ఆబ్జెక్టివ్ విధానపు పరీక్షలో ఛాయిస్ అనేది ఉండదని గ్రహించాలి. ఇప్పటివరకూ చదివినది డిగ్రీ కోసం మాత్రమే. ఇప్పుడు ఉద్యోగం కోసం, స్థిరజీవితం కోసం చదువుతున్నామనే లక్ష్యం అవసరం.

ఆబ్జెక్టివ్ పద్ధతిలో.. ✦ సామాన్యమైన ప్రశ్నలు (తేలిక ప్రశ్నలు) ✦ క్లిష్టమైన ప్రశ్నలు ✦ తికమకపెట్టే ప్రశ్నలు ✦ లోతైన ప్రశ్నలు ఉంటాయి. వీటిని బట్టి పరీక్షకు సన్నద్ధం కావాలి.

శ్రీశ్రీ కవిత్వపాదాన్ని పోటీ పరీక్షలకు అన్వయిస్తే... వీటిలో ఒకరిని మరొకరు తోసుకుపోవాలి! అప్పుడు ఉద్యోగమనే 'మరో ప్రపంచం'లోకి అడుగుపెడతారు.

ఎస్‌జీటీ:
తెలుగు
కంటెంట్

# భాషా కవిత్వాలే కీలకం

**టీఆర్‌టీ ప్రకటనలో తెలుగు భాషా సాహిత్యాల పాఠ్యాంశాలున్నాయి. ఏ అభ్యర్థికైనా భాషా సాహిత్యాల అధ్యయనం తప్పనిసరి. అయితే ఎస్‌జీటీలో పాఠ్యాంశాలు తక్కువని తెలుసుకోవాలి. తెలుగు భాష, కవిత్వాలపై పట్టు ఉంటేనే ఎక్కువ మార్కులు వస్తాయంటున్నారు డాక్టర్ ద్వా.నా.శాస్త్రి.**

'కంటెంట్' పేరుతో తెలుగు భాషా సాహిత్యాలపై 8 అంశాలున్నాయి. అయితే కవిత్వం, భాషాంశాలపైనే ప్రశ్నలు ఎక్కువ ఉంటాయి. సాహిత్యంలో జానపద సాహిత్యం, కథ, నవల, వ్యాసం, సంపాదకీయం వంటివి ఉన్నా కవిత్వమే కీలకం. అందుకే 'కవులు, కావ్యాలు, సాహిత్య ఉద్యమాలు, ధోరణులు' అనేవాటికి ఎక్కువ ప్రాధాన్యమిచ్చి పట్టు సాధించాలి.



'కవులు, కావ్యాలు'లో నన్నయ నుంచి నేటివరకు చదవాలి. సాహిత్య చరిత్రలో గల యుగాల ఆధారంగా అధ్యయనం చేయాలి. అంటే నన్నయ యుగం, శివ కవి యుగం, తిక్కన యుగం, ఎర్రన యుగం... అనే పద్ధతిలో కవులు, కావ్యాల గురించి తెలుసుకోవాలి. ప్రాచీన కవులు అనగానే ఒక పద్ధతిని పాటించాలి. అంటే..

- కవి పరిచయం
- రచనలు
- అంకితాలు
- కవి తారీతులు
- ముఖ్యమైన కొటేషన్లు
- కవుల గురించి ఇతరుల ప్రశంసలు
- కావ్యాల్లో గల కథలు- పాత్రలు
- కవుల సమకాలికులు... ఈ తీరులో అధ్యయనం చేయాలి.

**ఉదాహరణకు–** నన్నయను తీసుకుంటే..

- చాళుక్య రాజైన రాజరాజ నరేంద్రుని ఆస్థానకవి.
- ఆంధ్ర మహాభారతంలో రెండున్నర పర్వాలు రాశాడు.
- రాజరాజుకి అంకితమిచ్చి ఉంటాడని భావిస్తారు.
- ప్రసన్న కథా కలితార్థయుక్తి, అక్షరరమ్యత, నానారుచిరార్థ సూక్తులు నన్నయ కవితా గుణాలు.
- 'గత కాలము మేలు వచ్చు కాలము కంటెన్', 'సంసారమతి చంచల మెండమావులట్టులు' (కొటేషన్లు).
- నన్నయ గురించి మారన- 'ఆంధ్ర కవితా గురుడు', విశ్వనాథ- 'రుషి వంటి నన్నయ రెండో వాల్మీకి' అన్నారు.
- శకుంతలోపాఖ్యానం- దుష్యంతుడు, కణ్వుడు.
- వేములవాడ భీమకవి, మల్లియరేచన సమకాలికులు.

ఈవిధంగా ఒక ప్రణాళిక వేసుకోవాలి. కొన్ని ప్రశ్నలు లోతుగా, సంక్లిష్టంగానూ ఉండవచ్చు. దానికీ సిద్ధం కావాలి.

**ఉదాహరణకు–** నన్నయ భారతంపై ఎవరి ప్రభావం ఉందంటారు? జవాబు: పంప కవి ప్రభావం.

## ముఖ్యం కానివి ఉండవు

ఆబ్జెక్టివ్ పద్ధతిలో ముఖ్యమైనవి, అతి ముఖ్యమైనవి, వదిలివేయాల్సినవి అంటూ ఉండవు. ఎక్కడి నుంచైనా ఎలాగైనా ప్రశ్న రావచ్చు. సామాన్యంగా 'కిందివాటిలో పోతన రచన ఏది?' అని అడుగుతారు. 'కిందివాటిలో పోతన రచన కానిదేది?' అనీ అడగవచ్చు.

ప్రక్రియల్లో కూడా కవిత్వ ప్రక్రియలకే ప్రాధాన్యమివ్వాలి. శతకం, ప్రబంధం, వచన కవిత్వం, గేయం వంటి వాటితోపాటు ఇటీవలి ప్రక్రియలైన నానీలు, గజళ్లను కూడా తెలుసుకోవాలి. శతకాలలో భక్తి, నీతి శతకాలుగా విభజించుకోవాలి. సుమతీ శతకం, వేమన శతకం, భాస్కర శతకం, భర్తృహరి సుభాషితాలను బాగా అవగాహన చేసుకోవాలి. శతకాల ఛందస్సుపైనా దృష్టిసారించాలి.

**ఉదా:** సుమతీ శతకం కంద పద్యాల్లో ఉంది. వేమన శతకం ఆటవెలది పద్యాల్లో ఉంది. శేషప్ప నరసింహ శతకం సీస పద్యాల్లో ఉంది.

వచన కవిత్వంలో మైలురాళ్ల వంటి కావ్యాలను గుర్తుంచుకోవాలి. కేంద్రసాహిత్య అకాడమీ బహుమతులు వచ్చినవాటిని ప్రత్యేకంగా రాసుకోవాలి. జ్ఞానపీఠ్ పురస్కారం పొందిన విశ్వనాథ, సినారెల కావ్యాలు ముఖ్యం. గజల్ ఉర్దూ ప్రక్రియ. 'నానీలు' అనేవాటిని ఎన్.గోపి రూపొందించారు.




**'ఆబ్జెక్టివ్' పద్ధతిలో ప్రతి అంశమూ అవసరమే. ఒకటి, రెండు మార్కుల్లో విజయం చేజారిపోయిన సంఘటనలు ఉన్నాయి. అందువల్ల మార్కులు ఎక్కువ కాబట్టి భాష, కవిత్వాంశాలను పదేపదే అధ్యయనం చేయాలి. ఆ తరువాత బోధనా పద్ధతులను చదవాలి.**

## ఉద్యమ కవిత్వం

కవిత్వంలో ఉద్యమాలు వెలువడ్డాయి. ఈ అంశాన్ని బాగా చదివితే ఆధునిక కవులూ, కావ్యాలూ చాలావరకు తెలుస్తాయి. ఉద్యమ కవిత్వం అన్నప్పుడు..

1. సిద్ధాంతం, ఆశయం
2. ముఖ్యమైన ఉద్యమ కవులూ, కావ్యాలూ
3. విమర్శ అనేవాటిపై శ్రద్ధ పెట్టాలి.

**ఉదాహరణకు–** భావకవిత్వం అనగానే రాయప్రోలు, ఆ తర్వాత దేవులపల్లి కృష్ణశాస్త్రి ముఖ్యులు. అభ్యుదయ ఉద్యమం అన్నప్పుడు శ్రీశ్రీ, దాశరథి, కాళోజీ, ఆరుద్ర, సోమసుందర్ వంటి వారిని తెలుసుకోవాలి. తెలంగాణ అస్తిత్వవాద కవిత్వం కూడా ముఖ్యమే.

ఇక భాషాంశాలు కవిత్వం కంటే కొంచెం కష్టమైనవి. గ్రాంథిక, వ్యావహారిక, మాండలిక భాషలపై గురిపెట్టాలి. ఈ భాషా పరిశోధకులను, ఇందులో వచ్చినవారి రచనలను అధ్యయనం చేయాలి. తెలుగులో గల ఇతర భాషా పదాలపై ప్రత్యేక దృష్టిసారించాలి (ఇది ఎస్‌జీటీ వాళ్లకు లేదు). ఈ అంశంపై రెండు, మూడు ప్రశ్నలు రావచ్చు.

- 'తువ్వాలు' అనేది- పోర్చుగీసు పదం.
- బాజార్ (బజారు)- ఉర్దూ (పర్షియన్) పదం.
- చిల్లర అనేది- మరాఠీ పదం.

భాషాంశాల్లో మరీ ముఖ్యమైనది, తప్పకుండా పునశ్చరణ చేయవలసింది, అభ్యాసం చేయాల్సింది- వ్యాకరణం. ఇందులో సగానికి పైగా ఇంతకుముందు చదివినవే. ప్రకృతి-వికృతులు, పర్యాయపదాలు, నానార్థాలు అనే వాటిపై ఒకటో రెండో తప్ప ఎక్కువ ప్రశ్నలు రావు. వాక్యభేదాలు, ఛందస్సు, సమాసాలు, సంధులు చాలా ముఖ్యమైనవి.

వాక్యభేదాలు 15 వరకూ ఉన్నాయి. ఇవి చదువుతూనే వాక్యాల మార్పిడి, నామ్నీకరణం అనే అంశాలను అభ్యాసం చేయాలి. సంయుక్త వాక్యాన్ని సంశ్లిష్టవాక్యంగా, సంశ్లిష్ట వాక్యాన్ని సామాన్య వాక్యాలుగా మార్చమంటారు. నామ్నీకరణ వాక్యాలను కూడా తెలుసుకోవాలి.

ఛందస్సులో–

1. వృత్త పద్యాలు (ఉత్పలమాల, చంపకమాల, శార్దూలం, మత్తేభం)
2. ద్విపద లక్షణాలు
3. తేటగీతి, ఆటవెలది
4. యతి

సమాసాల్లో 15 వరకూ చదవాలి. తత్పురుష సమాసాలు, రూపకం, ద్విగు, బహువ్రీహి, అవ్యయీభావ సమాసాలు ముఖ్యం. విగ్రహవాక్యం ఇచ్చి సమాసాన్ని అడగవచ్చు. సమాసం ఇచ్చి పేరు లేదా విగ్రహవాక్యం అడగవచ్చు. అప్పుడప్పుడు నిర్వచనం అడిగే అవకాశమూ లేకపోలేదు. అంటే 'అన్యపదార్థ ప్రాధాన్యం గలది' (బహువ్రీహి) అనవచ్చు.

## సంధుల్లో...?

సంధుల్లో సంస్కృత సంధులు, తెలుగు సంధులు అని వేర్వేరుగా చదవాలి. సవర్ణ దీర్ఘ, గుణ, యణాదేశ సంధులు తప్పకుండా వస్తూ ఉంటాయి. సంధులపై ప్రశ్నలు..

- సూత్రం అడగవచ్చు.
- పదాన్ని విడదీయమనవచ్చు.
- సంధి పేరు అడగవచ్చు.
- పారిభాషిక పదం అడగవచ్చు (విభాష అంటే..).

అభ్యర్థులు కొత్తగా చదవాల్సిన అంశాలు ఏమంటే.. అర్థపరిణామం, ధ్వని పరిణామం. ఇవి ఎంఏ స్థాయిలోనివి. అర్థాల్లో గల భేదాలు (సుమారు 8), ధ్వనుల్లో (శబ్దాల్లో) గల మార్పులు (సుమారు 10) తెలుసుకోవాలి. ఇవి భాషాశాస్త్రంలోని పాఠ్యాంశాలు. ఒకనాడు 'కంపు' అంటే వాసన అని అర్థం. ఇప్పుడు దుర్వాసన అని అర్థం. ఇదీ అర్థ పరిణామం.

ధ్వని పరిణామానికి ఒక ఉదాహరణ- 'పోపు' అనేది పొగపు నుంచి ఏర్పడింది.

భాష, కవిత్వాలపై ఎక్కువ శ్రద్ధ ఉంచాలిగానీ బోధనా పద్ధతులపై నిర్లక్ష్యం కూడదు. 'ఆబ్జెక్టివ్' పద్ధతిలో ప్రతి అంశమూ అవసరమే. ఒకటి, రెండు మార్కుల్లో విజయం చేజారిపోయిన సంఘటనలు ఉన్నాయి. అందువల్ల మార్కులు ఎక్కువ కాబట్టి భాష, కవిత్వాంశాలను పదేపదే అధ్యయనం చేయాలి. ఆ తరువాత బోధనా పద్ధతులను చదవాలి. ఇందులో..

- భాషా నైపుణ్యాలు
- సాహిత్య ప్రక్రియలు- బోధన పద్ధతులు
- సహపాఠ్య కార్యక్రమాలు
- మూల్యాంకనం అనేవాటిపై తరచుగా ప్రశ్నలు వస్తుంటాయి.

ఆబ్జెక్టివ్ పద్ధతిలో పరీక్షకి సన్నద్ధమవుతున్నవారు 'మెటీరియల్'ను సొంతంగా తయారు చేసుకుంటే బాగా గుర్తుండి 'ర్యాంకు' సాధించవచ్చు. ప్రామాణిక పుస్తకాల నుంచే మెటీరియల్ తయారు చేసుకోవాలని ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. తెలుగును ఆత్మవిశ్వాసంతో, ఆనందంగా చదివితే మార్కులు ఎందుకు రావు!

# తెలుగు బోధనా పద్ధతుల్లో అనువర్తనానికి అధిక ప్రాముఖ్యం

ఎస్‌జీటీ- తెలుగు

'సెకండరీ గ్రేడ్ టీచర్స్' పరీక్ష విభాగంలో బోధనా పద్ధతులు అత్యంత కీలకం. అయిదు బోధన పద్ధతులకు కలిపి **12** మార్కులు కేటాయించారు. అందులో భాగంగా తెలుగు బోధన పద్ధతుల్లో **12** మార్కులకుగానూ **24** ప్రశ్నలు అడుగుతారు. 'కాదేదీ ప్రశ్నకనర్హం' కాబట్టి ఆరు చాప్టర్లకి సంబంధించి ఆరు ప్రశ్నలు వస్తాయి. అనువర్తిత ప్రశ్నలను ఎదుర్కొనే విధంగా సిద్ధమవ్వాలి. అన్ని బోధనా పద్ధతులు ఒకేవిధంగా ఉండవని గ్రహించి ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన బోధన పద్ధతులు వేరనే దృష్టితో సిద్ధమవ్వాలి.

**తె**లుగు బోధనా పద్ధతులకు సంబంధించి ఆరు విభాగాలున్నాయి.

1. భాష, వివిధ భావనలు- మాతృభాష- మాతృభాషలో బోధన లక్ష్యాలు 2. భాషా నైపుణ్యాలు 3. బోధన పద్ధతులు 4. ప్రణాళిక రచన- వనరుల వినియోగం, సహపాఠ్య కార్యక్రమాలు 5. బోధనాభ్యసన ఉపకరణాలు- విద్యా సాంకేతికశాస్త్రం 6. మూల్యాంకనం

## భాష- వివిధ భావనలు

విద్య, విజ్ఞానార్జనలో భాషకున్న స్థానం చాలా గొప్పది. బోధన మాధ్యమం భాషే. భావగ్రహణ, భావవ్యక్తీకరణల సాధన భాష. క్రమ నియమబద్ధ సాంకేతిక వ్యవస్థ. భాష సంఘ విదిత భావ సంకేతం. భాష నిర్వచనాలపై ఈ విభాగంలో దృష్టిసారించాలి. ప్రధానంగా సైమన్ పాటర్, హాకెట్, ఎస్. కె. వర్మ, ఎన్. కృష్ణస్వామి, రామచంద్ర వర్మ, ఇజ్లర్, సెఫైర్, ఎమ్మెన్ బాక్, జాన్.పి. హ్యూగ్స్, స్టర్ట్ వర్ట్, కాంట్- డెస్‌క్రేట్స్, నోమ్‌చామ్‌స్కీ, రామచంద్రవర్మ వంటి భాషా శాస్త్రవేత్తల నిర్వచనాలతోపాటు సమాజంలో పలువురి దృష్టిలో భాషా భావనలపై ప్రశ్నలు తారసపడవచ్చు.

భాషోత్పత్తి వాదాలపై ప్రత్యేక దృష్టిసారించాలి. భాషకు మూలం, భాషలో కనిష్ఠమైన అంశం ధ్వని. ఒక అక్షరం లేదా ఒక పదాన్ని ఇచ్చి దీనిలోని ధ్వనుల సంఖ్య ఎంత అని తరచూ ప్రశ్నలు అడగడం కనిపిస్తుంది.

తెలుగు లిపి పరిణామం, ధ్వని విజ్ఞానం, గ్రాంథిక, వ్యావహారిక, మాండలిక భాష, భాషాంతరీకరణాలపై లోతైన అధ్యయనం చేయాలి. ఆంధ్రసాహితీ సంగ్రహంపై స్థూల అధ్యయనం చేయాలి. మాతృభాష లక్ష్యాలు- స్పష్టీకరణలు అత్యంత ప్రాధాన్యమివ్వాల్సిన అంశం.

'పాఠ్యాంశ సందర్భం చెప్పడం' అనేది ఏ లక్ష్యానికి స్పష్టీకరణ? - ఇలాంటి ప్రశ్నలు ఎదురవుతున్నాయి. జ్ఞానం, అవగాహన, వినియోగం, నైపుణ్యం అన్న కోణాల్లో ఆలోచించాల్సి ఉంటుంది.

## భాషా నైపుణ్యాలు

ఆలోచనలకు ఆకృతి భాష. భావవ్యక్తీకరణ, భావగ్రహణాలు చక్కగా జరగాలంటే ఎవరికైనా భాషలో సంపూర్ణమైన అధికారాన్ని కలుగజేసేవి భాషానైపుణ్యాలే (1. శ్రవణం, 2. భాషణం 3. పఠనం 4. లేఖనం). వీటిని చతుర్విధ భాషా నైపుణ్యాలు/ భాషా నైపుణ్య చతుష్కం/ భాషా కౌశలాలని కూడా పేర్కొంటారు.

నైపుణ్యానికి సమానార్థకంగా కౌశలం, సామర్థ్యం వ్యవహారంలో ఉన్నాయి. భాషలను చాలా నిపుణతతో, సమర్థతతో వినియోగించగలిగే నేర్పును నైపుణ్యం, సామర్థ్యం, కౌశలం అని చెప్పవచ్చు.

ఈ విభాగంలో శ్రవణ భేదాలైన సూక్ష్మ అభేద గ్రాహక, విస్తార, విమర్శనాత్మక, ప్రశంస, చికిత్సాత్మక శ్రవణాల గురించి విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేయాలి. భాషణంలో భాగంగా ధ్వన్యుత్పత్తి స్థానాలు, భావ, వాక్య, పద, ఉచ్చారణ దోషాలను అధ్యయనం చేయాలి. పఠన భేదాలు, ఉద్దేశాలు, ప్రయోజనాలతోపాటు లేఖన దోషాలపై ప్రత్యేక దృష్టిసారించాలి.

**ఉదా:** విద్యార్థి 'కర్మం' అనే పదానికి బదులు ఖర్మం అని ఉచ్చరించాడు. దీనిలోని దోషమేంటి?

1. వర్ణ దోషం 2. పద దోషం 3. భావ దోషం 4. విరామ చిహ్న దోషం జవాబు: 1

## బోధన పద్ధతులు

ఈ విభాగంలో సంప్రదాయ బోధన పద్ధతులైన పద్య, గద్య, వ్యాకరణం, ఉపవాచకం, వ్యాసం, లేఖ, నాటక, కథానిక బోధనా పద్ధతులున్నాయి. వీటితోపాటు ఆధునిక భాషా బోధన పద్ధతులైన క్రీడ, కిండర్‌గార్టెన్, మాంటిస్సోరి, ప్రాజెక్టు, డాల్టన్, కృత్యాధార, కార్యక్రమయుత పద్ధతులు, పర్యవేక్షణాత్మక అధ్యయనం, బృంద బోధన, సూక్ష్మ బోధనలపై పట్టు సాధించాలి.



డా. పి. విజయకుమార్

**ఉదా:** ఎవరి దృష్టిలో అభ్యసనం అంటే ప్రవర్తనల పరివర్తనం?

1. డేల్ 2. స్టీవెన్‌సన్ 3. కార్లో ఆబ్బున్ 4. స్కిన్నర్ జవాబు: 4

## ప్రణాళిక రచన- వనరుల వినియోగం- సహపాఠ్య కార్యక్రమాలు

'పాఠశాల లోపల పొందే అభ్యసనానుభవాలు, వెలుపల వినియోగించుకోవడానికి ఉపయోగపడే జ్ఞానం మొదలైనవాటి సమగ్ర స్వరూపమే విద్యా ప్రణాళిక. విద్యార్థుల్లో చైతన్యాన్ని తీసుకురావడానికి ముఖ్య సాధనం కూడా. విద్యా ప్రణాళిక నిర్మాణ సూత్రాలు, జాతీయ విద్యా ప్రణాళిక చట్రం- 2005, విద్యాహక్కు చట్టం-2009, ఉపాధ్యాయ విద్య జాతీయ విద్యా ప్రణాళిక చట్రం-2010, రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం- 2011లపై క్షుణ్ణ అధ్యయనం చేసి సహపాఠ్య కార్యక్రమాల పట్ల అవగాహన కలిగి ఉండాలి.

## బోధనాభ్యసన ఉపకరణాలు- విద్యా సాంకేతికశాస్త్రం

భాషాభ్యసనం కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కారాదనీ, ఇతర సామగ్రినీ వినియోగించుకోవాలనీ ఎన్‌సీఎఫ్- 2005 ప్రతిపాదించింది. బోధన, శిక్షణ సన్నివేశాల్లో ఆలోచనలను పంచుకోవడానికి తోడ్పడే వస్తు సముదాయమే బోధనోపకరణాలు. వీటి వర్గీకరణ, వినియోగం, డేల్ అనుభవ శంకువు, కంప్యూటర్ సహాయక బోధన (సీఏఐ) గురించి లోతైన అధ్యయనం చేయాలి.

**ఉదా:** 'విద్యా ఫలితాలను సాధించడానికి విద్యార్థికి కంప్యూటర్ నియంత్రిత ప్రదర్శనలకు, ప్రతిస్పందిత ప్రవేశ ఉపకరణాలకు మధ్య జరిగే పరస్పర చర్య కంప్యూటర్ సహాయక శిక్షణ అనవచ్చు' అన్నదెవరు?

1. స్కిన్నర్, డేల్ 2. కబీర్, స్కిన్నర్ 3. హిల్‌గార్డ్, లేవర్ 4. స్టీవెన్‌సన్, కిల్‌పాట్రిక్ **జవాబు:** 3

## మూల్యాంకనం

బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విద్యార్థి ప్రవర్తనలో వచ్చిన ప్రవర్తన మార్పుల మొత్తాల గురించి తెలిపేదే మూల్యాంకనం. నియంత్రిత వాతావరణంలో తరగతి గదిలో బోధన లక్ష్యాల/ సామర్థ్యాల మదింపిది. అభ్యసనం కొనసాగుతుంటే ప్రతి దశలోనూ లేదా అభ్యసనం పూర్తయిన తరువాత గానీ విద్యార్థిలో అభిలషణీయ మార్పులను తీసుకురావడానికి అభ్యసన సన్నివేశం ఎంతవరకూ కృతకృత్యమైందో తెలుసుకోవడానికి చేసే ప్రయత్నమే మూల్యాంకనం.

నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) నిర్వచనాలు, నిర్వహణ విధానం, మూల్యాంకన భేదాలు, ఫలితాలు-పరిశీలన-విశ్లేషణ, గ్రేడింగ్ విధానం, లోప నివారణ బోధన, ఉత్తమ నికష లక్షణాలు, నియోజనాల గురించి లోతైన అధ్యయనం తప్పనిసరిగా చేయాలి.

**నిర్మాణాత్మక వాదంలో దేనికి ప్రాధాన్యం ఉంది?**

1. అన్వేషణ 2. నిమగ్నత 3. విస్తరణ 4. పైవన్నీ **జవాబు:** 4

ఈ ఆరు విభాగాల నుంచి ఆరు ప్రశ్నలకు మాత్రమే అవకాశమున్నందున క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. లక్ష్యాలు- స్పష్టీకరణలకు సంబంధించి అనువర్తిత ప్రశ్నలను ఇస్తున్నందువల్ల ఈ విభాగానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలి.

ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతోపాటు నిర్దిష్టమైన ప్రణాళిక, దానికి తోడు ఆచరణ ఉంటే విజయం సాధ్యమవుతుంది. నిర్దిష్ట ప్రణాళికతో లక్ష్యానికి చేరువవ్వాలనే సంకల్పంతో అభ్యసనానికి సిద్ధం కండి.

# వ్యాకరణంతో.. మార్కులు

**టార్గెట్ డీఎస్సీ**

డీఎస్సీలో లాంగ్వేజ్ పండిట్ పోస్టులు ఉన్నాయి. వీటిల్లో తెలుగు లాంగ్వేజ్ పండిట్ ఉద్యోగాలు ప్రముఖమైనవి. విద్యార్థులు భాషా సామర్థ్యాలను మెరుగుపరచడంలో తెలుగు లాంగ్వేజ్ పండిట్లు / భాషా ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైంది. ఈ నేపథ్యంలో ఆయా పోస్టులకు ఏవిధంగా సిద్ధం కావాలో తెలుసుకుందాం.

భాషోపాధ్యాయ ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న అభ్యర్థులు విద్యా దృక్పథాలు, బోధనా పద్ధతులు, కంటెంట్‌లపై శ్రద్ధ వహించాలి. కంటెంట్‌లో భాగమే వ్యాకరణం. చదవటం కంటే పునశ్చరణ, అభ్యాసాలపై అధికంగా దృష్టి ఉంచాలి.

## విస్తృతంగా, లోతుగా

వ్యాకరణం చదివి చాలా సంవత్సరాలై ఉంటుంది. డిగ్రీ వరకు ఏదో కొంత వరకు చదివితే సరిపోయేది. కంఠస్థం చేసి చదివినా ఉత్తీర్ణులు కావడానికి అవసరమైన మార్కులు తేలికగా పొందేవారు. కానీ డీఎస్సీ వంటి పోటీపరీక్షల్లో అలా కుదరదు. ఇక్కడ ప్రతి మార్కు కీలకమే. కాబట్టి విస్తృతంగా, లోతుగా అధ్యయనం చేయాలి. ఎక్కువ మార్కులు సాధించేందుకు కృషి చేయాలి.

### అభ్యాసానికి ప్రాధాన్యం

వ్యాకరణంలో అన్నిటికీ సరైన సమాధానం గుర్తిస్తే అత్యధిక మార్కులను సాధించడం సులభమవుతుంది. గణితం మాదిరిగా వ్యాకరణంలో కూడా అభ్యాసానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి. చదువుతున్నపుడు, పాఠ్య భాగాల చివర గల వ్యాకరణం, సంబంధిత అంశాలను అభ్యాసానికి ఉపయోగించాలి. అపుడు వ్యాకరణ అంశాలు కష్టమనిపించవు (స్వాగతం = సు+ఆగతం).

## ప్రశ్నల సరళి

డీఎస్సీ పరీక్ష ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఉంటుంది. ప్రశ్న కింద ఇచ్చే నాలుగు ఐచ్ఛికాల్లో ఏదో ఒక దాన్ని జవాబుగా గుర్తించాలి. చూడ్డానికి ఈ ప్రక్రియ సులభంగానే తోస్తుంది. దీంతో చాలా మంది అభ్యర్థులు ఎక్కువగా పొరపాట్లు చేస్తుంటారు. ఇందులో ఆబ్జెక్టివ్ ప్రశ్నల సరళి ఈ విధంగా ఉండొచ్చు..

- కొన్ని ప్రశ్నలు తేలిగ్గా ఉంటాయి.
- మరి కొన్ని ప్రశ్నలు కష్టంగా.. అంటే లోతుగా ఉంటాయి.
- కొన్ని ప్రశ్నలు తికమక కలిగించి ఎక్కువ సమయం తీసుకుంటాయి.

**ఉదాహరణ:**

- రాజాధిరాజు - వీడదీయండి
  ఎ) రాజా+అధిరాజు బి) రాజాధిర+ఆజు
  సి) రాజు+అధిరాజు డి) రాజాధి+రాజు
  **సమాధానం: ఎ**
- కింది వాటిలో **దేవేంద్ర** కి సమానమైంది.
  ఎ) కవీశ్వర బి) పరమేశ్వర సి) అత్యంత
  డి) ఏదీకాదు **సమాధానం: బి**
- ప్రథమ మీది పురుషాలకు వచ్చేది
  ఎ) గసడదవలు బి) గజడదబశషలు
  సి) సియరలవలు డి) అన్నీ **సమాధానం: ఎ**

## ఛందస్సు ఇలా

ఛందస్సులో పద్యమిచ్చి గణాలు, గణాలిచ్చి పద్యం, యతి అడగటం తరహా ప్రశ్నలు ఉంటాయి. సాధారణంగా వృత్తపద్యాలు (చంపకమాల.. వంటివి) ఇస్తారు. అప్పుడప్పుడు కందం, ఆటవెలది, తేటగీతలు కూడా అడగొచ్చు. పాఠ్య పుస్తకాల్లో ఉన్న పద్యాలపై కూడా ప్రశ్నలు ఇవ్వొచ్చు. సంధులు, ఛందస్సు ముఖ్యమంటే మిగిలినవి చదవనక్కర లేదని కాదు. ఆబ్జెక్టివ్ పద్ధతిలో ఇది రాదు అనుకోవటం సరికాదు. అన్నీ వస్తాయి అనుకొని చదవాలి. సమాసాలలో తత్పురుష, కర్మధారయ ప్రధానమైనవి. నిర్వచనాలు కూడా అడగొచ్చు.

- "అన్యపదార్థ ప్రాధాన్యం గలది" (బహువ్రీహి సమాసం)
- "పూర్వపదరం సంఖ్యావాచకమైతే " (ద్విగు సమాసం)
- "పూర్వ పదం అవ్యయమైతే" (అవ్యయీభావ సమాసం)

## వాక్య భేదాలు

వాక్య భేదాల నుంచి ప్రశ్నలు తప్పక వస్తాయి. మొత్తం పదిహేను వాక్య భేదాలు ఉంటాయి. తెలుగు వాక్యం రాసింది చేకూరి రామారావు. బాల వ్యాకరణంలో లేనిది ప్రౌఢ వ్యాకరణలో గలది అని అడిగితే వాక్య పరిచ్ఛేదం అనే సమాధానం గుర్తించాలి. వాక్య భేదాలలో నామ్మీకరణ వాక్యంపై ప్రశ్న లేదా ప్రశ్నలు రావొచ్చు.

- ఉదాహరణ... నేను పుస్తకం చదివాను
- దీన్ని నామ్మికరణ వ్యాకంగా మార్చుమంటే.. నేను చదివిన పుస్తకం

**అలంకారాలు:** అలంకారాలలో ఉపమ, ఉత్ప్రేక్ష, రూపక, అర్థాంతరన్యాస, అతిశయోక్తి ఎక్కువగా వస్తుంటాయి. ఉదాహరణ ఇచ్చి అడగటంతోపాటు ఉపమావాచకమేది? ఉపమేయ ఉపమానాలకు అభేదం చెప్తే (రూపకాలంకరం) అని ఇవ్వొచ్చు.


డాక్టర్ ద్వా.నా.శాస్త్రి

సీనియర్ ఫ్యాకల్టీ




# తెలుగు బోధనా పద్ధతుల్లో అనువర్తనానికి అధిక ప్రాముఖ్యం

ఎస్‌జీటీ- తెలుగు

'సెకండరీ గ్రేడ్ టీచర్స్' పరీక్ష విభాగంలో బోధనా పద్ధతులు అత్యంత కీలకం. అయిదు బోధన పద్ధతులకు కలిపి *12* మార్కులు కేటాయించారు. అందులో భాగంగా తెలుగు బోధన పద్ధతుల్లో *12* మార్కులకుగానూ *24* ప్రశ్నలు అడుగుతారు. 'కాదేదీ ప్రశ్నకనర్హం' కాబట్టి ఆరు చాప్టర్లకి సంబంధించి ఆరు ప్రశ్నలు వస్తాయి. అనువర్తిత ప్రశ్నలను ఎదుర్కొనే విధంగా సిద్ధమవ్వాలి. అన్ని బోధనా పద్ధతులు ఒకేవిధంగా ఉండవని గ్రహించి ప్రతి సబ్జెక్టుకు సంబంధించిన బోధన పద్ధతులు వేరనే దృష్టితో సిద్ధమవ్వాలి.

తెలుగు బోధనా పద్ధతులకు సంబంధించి ఆరు విభాగాలున్నాయి.

1. భాష, వివిధ భావనలు- మాతృభాష- మాతృభాషలో బోధన లక్ష్యాలు 2. భాషా నైపుణ్యాలు 3. బోధన పద్ధతులు 4. ప్రణాళిక రచన- వనరుల వినియోగం, సహపాఠ్య కార్యక్రమాలు 5. బోధనాభ్యసన ఉపకరణాలు- విద్యా సాంకేతికశాస్త్రం 6. మూల్యాంకనం

## భాష- వివిధ భావనలు

విద్య, విజ్ఞానార్జనలో భాషకున్న స్థానం ఛాలా గొప్పది. బోధన మాధ్యమం భాషే. భావగ్రహణ, భావవ్యక్తీకరణల సాధన భాష. క్రమ నియమబద్ధ సాంకేతిక వ్యవస్థ. భాష సంఘ విదిత భావ సంకేతం. భాష నిర్వచనాలపై ఈ విభాగంలో దృష్టిసారించాలి. ప్రధానంగా సైమన్ పాటర్, హాకెట్, ఎస్. కె. వర్మ, ఎన్. కృష్ణస్వామి, రామచంద్ర వర్మ, ఇజ్జర్, సెపైర్, ఎమ్మెన్ బాక్, జాన్.పి. హ్యూగ్స్, స్టర్ట్ వర్ట్, కాంట్- డెస్‌క్రేట్స్, నోమ్‌చామ్‌స్కీ, రామచంద్రవర్మ వంటి భాషా శాస్త్రవేత్తల నిర్వచనాలతోపాటు సమాజంలో పలువురి దృష్టిలో భాషా భావనలపై ప్రశ్నలు తారసపడవచ్చు.

భాషోత్పత్తి వాదాలపై ప్రత్యేక దృష్టిసారించాలి. భాషకు మూలం, భాషలో కనిష్ఠమైన అంశం ధ్వని. ఒక అక్షరం లేదా ఒక పదాన్ని ఇచ్చి దీనిలోని ధ్వనుల సంఖ్య ఎంత అని తరచూ ప్రశ్నలు అడగడం కనిపిస్తుంది.

తెలుగు- లిపి పరిణామం, ధ్వని విజ్ఞానం, గ్రాంథిక, వ్యావహారిక, మాండలిక భాష, భాషాంతరీకరణాలపై లోతైన అధ్యయనం చేయాలి. ఆంధ్రసాహితీ సంగ్రహంపై స్థూల అధ్యయనం చేయాలి. మాతృభాష లక్ష్యాలు- స్పష్టీకరణలు అత్యంత ప్రాధాన్యమివ్వాల్సిన అంశం.

'పాఠ్యాంశ సందర్భం చెప్పడం' అనేది ఏ లక్ష్యానికి స్పష్టీకరణ? - ఇలాంటి ప్రశ్నలు ఎదురవుతున్నాయి. జ్ఞానం, అవగాహన, వినియోగం, నైపుణ్యం అన్న కోణాల్లో ఆలోచించాల్సి ఉంటుంది.

## భాషా నైపుణ్యాలు

ఆలోచనలకు ఆకృతి భాష. భావవ్యక్తీకరణ, భావగ్రహణాలు చక్కగా జరగాలంటే ఎవరికైనా భాషలో సంపూర్ణమైన అధికారాన్ని కలుగజేసేవి భాషానైపుణ్యాలే (1. శ్రవణం, 2. భాషణం 3. పఠనం 4. లేఖనం). వీటిని చతుర్విధ భాషా నైపుణ్యాలు/ భాషా నైపుణ్య చతుష్కం/ భాషా కౌశలాలని కూడా పేర్కొంటారు.

నైపుణ్యానికి సమానార్థకంగా కౌశలం, సామర్థ్యం వ్యవహారంలో ఉన్నాయి. భాషలను చాలా నిపుణతతో, సమర్థతతో వినియోగించగలిగే నేర్పును నైపుణ్యం, సామర్థ్యం, కౌశలం అని చెప్పవచ్చు.

ఈ విభాగంలో శ్రవణ భేదాలైన సూక్ష్మ అభేద గ్రాహక, విస్తార, విమర్శనాత్మక, ప్రశంస, చికిత్సాత్మక శ్రవణాల గురించి విశ్లేషణాత్మకంగా అధ్యయనం చేయాలి. భాషణంలో భాగంగా ధ్వన్యుత్పత్తి స్థానాలు, భావ, వాక్య, పద, ఉచ్చారణ దోషాలను అధ్యయనం చేయాలి. పఠన భేదాలు, ఉద్దేశాలు, ప్రయోజనాలతోపాటు లేఖన దోషాలపై ప్రత్యేక దృష్టిసారించాలి.

ఉదా: విద్యార్థి 'కర్మం' అనే పదానికి బదులు ఖర్మం అని ఉచ్చరించాడు. దీనిలోని దోషమేంటి?

1. వర్ణ దోషం 2. పద దోషం 3. భావ దోషం 4. విరామ చిహ్న దోషం జవాబు: 1

## బోధన పద్ధతులు

ఈ విభాగంలో సంప్రదాయ బోధన పద్ధతులైన పద్య, గద్య, వ్యాకరణం, ఉపవాచకం, వ్యాసం, లేఖ, నాటక, కథానిక బోధనా పద్ధతులున్నాయి. వీటితోపాటు ఆధునిక భాషా బోధన పద్ధతులైన క్రీడ, కిండర్‌గార్టెన్, మాంటిస్సోరి, ప్రాజెక్టు, డాల్టన్, కృత్యాధార, కార్యక్రమయుత పద్ధతులు, పర్యవేక్షణాత్మక అధ్యయనం, బృంద బోధన, సూక్ష్మ బోధనలపై పట్టు సాధించాలి.



డా. పి. విజయకుమార్

ఉదా: ఎవరి దృష్టిలో అభ్యసనం అంటే ప్రవర్తనల పరివర్తనం?

1. డేల్ 2. స్టీవెన్‌సన్ 3. కార్లో ఆబ్సన్ 4. స్కిన్నర్ జవాబు: 4

## ప్రణాళిక రచన- వనరుల వినియోగం- సహపాఠ్య కార్యక్రమాలు

'పాఠశాల లోపల పొందే అభ్యసనానుభవాలు, వెలుపల వినియోగించుకోవడానికి ఉపయోగపడే జ్ఞానం మొదలైనవాటి సమగ్ర స్వరూపమే విద్యా ప్రణాళిక. విద్యార్థుల్లో చైతన్యాన్ని తీసుకురావడానికి ముఖ్య సాధనం కూడా. విద్యా ప్రణాళిక నిర్మాణ సూత్రాలు, జాతీయ విద్యా ప్రణాళిక చట్రం- 2005, విద్యాహక్కు చట్టం-2009, ఉపాధ్యాయ విద్య జాతీయ విద్యా ప్రణాళిక చట్రం-2010, రాష్ట్ర విద్యా ప్రణాళిక చట్రం- 2011లపై క్షుణ్ణ అధ్యయనం చేసి సహపాఠ్య కార్యక్రమాల పట్ల అవగాహన కలిగి ఉండాలి.

## బోధనాభ్యసన ఉపకరణాలు- విద్యా సాంకేతికశాస్త్రం

భాషాభ్యసనం కేవలం పాఠ్య పుస్తకాలకే పరిమితం కారాదనీ, ఇతర సామగ్రినీ వినియోగించుకోవాలనీ ఎన్‌సీఎఫ్- 2005 ప్రతిపాదించింది. బోధన, శిక్షణ సన్నివేశాల్లో ఆలోచనలను పంచుకోవడానికి తోడ్పడే వస్తు సముదాయమే బోధనోపకరణాలు. వీటి వర్గీకరణ, వినియోగం, డేల్ అనుభవ శంకువు, కంప్యూటర్ సహాయక బోధన (సీఏఐ) గురించి లోతైన అధ్యయనం చేయాలి.

ఉదా: 'విద్యా ఫలితాలను సాధించడానికి విద్యార్థికి కంప్యూటర్ నియంత్రిత ప్రదర్శనలకు, ప్రతిస్పందిత ప్రవేశ ఉపకరణాలకు మధ్య జరిగే పరస్పర చర్య కంప్యూటర్ సహాయక శిక్షణ అనవచ్చు' అన్నదెవరు?

1. స్కిన్నర్, డేల్ 2. కబీర్, స్కిన్నర్ 3. హిల్‌గార్డ్, లేవర్ 4. స్టీవెన్‌సన్, కిల్‌పాట్రిక్ జవాబు: 3

## మూల్యాంకనం

బోధనాభ్యసన ప్రక్రియల ద్వారా విద్యార్థి ప్రవర్తనలో వచ్చిన ప్రవర్తన మార్పుల మొత్తాల గురించి తెలిపేదే మూల్యాంకనం. నియంత్రిత వాతావరణంలో తరగతి గదిలో బోధన లక్ష్యాల/ సామర్థ్యాల మదింపిది. అభ్యసనం కొనసాగుతుంటే ప్రతి దశలోనూ లేదా అభ్యసనం పూర్తయిన తరువాత గానీ విద్యార్థిలో అభిలషణీయ మార్పులను తీసుకురావడానికి అభ్యసన సన్నివేశం ఎంతవరకూ కృతకృత్యమైందో తెలుసుకోవడానికి చేసే ప్రయత్నమే మూల్యాంకనం.

నిరంతర సమగ్ర మూల్యాంకనం (సీసీఈ) నిర్వచనాలు, నిర్వహణ విధానం, మూల్యాంకన భేదాలు, ఫలితాలు-పరిశీలన-విశ్లేషణ, గ్రేడింగ్ విధానం, లోప నివారణ బోధన, ఉత్తమ నికష లక్షణాలు, నియోజనాల గురించి లోతైన అధ్యయనం తప్పనిసరిగా చేయాలి.

నిర్మాణాత్మక వాదంలో దేనికి ప్రాధాన్యం ఉంది?

1. అన్వేషణ 2. నిమగ్నత 3. విస్తరణ 4. పైవన్నీ జవాబు: 4

ఈ ఆరు విభాగాల నుంచి ఆరు ప్రశ్నలకు మాత్రమే అవకాశమున్నందున క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. లక్ష్యాలు- స్పష్టీకరణలకు సంబంధించి అనువర్తిత ప్రశ్నలను ఇస్తున్నందువల్ల ఈ విభాగానికి అత్యంత ప్రాధాన్యమివ్వాలి.

ఉద్యోగం సాధించాలనే లక్ష్యంతోపాటు నిర్దిష్టమైన ప్రణాళిక, దానికి తోడు ఆచరణ ఉంటే విజయం సాధ్యమవుతుంది. నిర్దిష్ట ప్రణాళికతో లక్ష్యానికి చేరువవ్వాలనే సంకల్పంతో అభ్యసనానికి సిద్ధం కండి.

**దాదాపు అన్ని పోటీపరీక్షల్లో జనరల్‌స్టడీస్ తప్పనిసరి. దీనిలో ముఖ్యాంశమైన సంస్కృతి గురించి అభ్యర్థులు అధ్యయనం చేయాలి. వివిధ వ్యక్తులు విభిన్న కోణాల్లో దీన్ని ఎలా నిర్వచించారో చదివి, అవగాహన పెంచుకోవాలి!**

# మనుగడ... సంస్కృతి

'ఒక జాతి అభివృద్ధి మార్గంలో నడచిన రీతిని సంస్కృతి అంటారు. వ్యక్తి చేసే అభివృద్ధి యత్నాన్ని సంస్కారం అనవచ్చు. సంస్కృతి, సంస్కరణం, సంస్కృతం, సంసారం మొదలైన పదాలన్నీ ఒకే కుదుట పుట్టాయి. వీటన్నింటికీ ఒకే అర్థం- హీనదశ/ ప్రాథమిక దశ నుంచి ఉత్తమ దశను చేరటానికి చేసే ప్రయత్నం. జాతులు కానీ, సంఘాలు కానీ భౌతికంగా, మానసికంగా ఉచ్ఛదశ పొందటానికి చేసే 'నిరంతర' యత్నమే వారి సంస్కృతి అని చెప్పవచ్చు'.



డా. ద్వా.నా. శాస్త్రి

ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనం, ఖండవల్లి బాలేందు శేఖరం కలిసి రాసిన 'ఆంధ్రుల చరిత్ర-సంస్కృతి'లోని నిర్వచనాన్ని వాడుకభాషలో ఇలా చెప్పొచ్చు. 1951లో ప్రచురితమైన ఈ గ్రంథాన్ని మాడపాటి హనుమంతరావు ప్రశంసించారు. ప్రసిద్ధ చరిత్రకారులు మారే మండ రామారావు దీన్ని ప్రామాణిక రచనగా పేర్కొన్నారు.

సురవరం ప్రతాపరెడ్డి, నేలటూరి వేంకట రమణయ్య, చిలుకూరి వీరభద్రరావు, మాడపాటి హనుమంతరావు, పి. శ్రీనివాసాచారి, ఆదిరాజు వీరభద్రరావు, కొమర్రాజు లక్ష్మణరావు పంతులు మొదలైనవారు తెలుగు వారి సంస్కృతి గురించి గ్రంథాలు, వ్యాసాలు రచించి ఎన్నో అంశాలు వెల్లడించారు.

సంస్కృతి చరిత్రలో అంతర్భాగం. సంస్కృతి లేని చరిత్ర ఉండదు. జీవనవిధానమే సంస్కృతి. కొందరు సంస్కృతి అనగానే ఆధ్యాత్మికపరమైనదిగా భావించడం సరికాదు. సమాజాన్ని సక్రమ మార్గంలో పయనింపజేసేది సంస్కృతి.

భిన్న మానవ జాతుల్ని ఒకే తాటిపై కలిపేది సంస్కృతి. అంటే రకరకాల పూలను కలిపే అంతసూత్రం వంటిది. సమాజం ఒక సభ్యతగా క్రమపద్ధతిలో నడవడానికి కారణమిది. దీని నుంచి అలవడేది సంస్కారం. ప్రాచ్య, పాశ్చాత్య విద్వాంసులు, తత్త్వవేత్తలు 'సంస్కృతి'ని పలు విధాలుగా నిర్వచించారు. సంస్కృతి అనేది ఘన రూపం కాదు- ద్రవ రూపం వంటిది. అనేక భావజాలాల, మతాల, ఆశయాల, ఆచరణల.. సమాహారం. అందుకే విభిన్న నిర్వచనాలు వెలువడ్డాయి. వాటిలో ముఖ్యమైనవి కొన్ని-

- 'సహనమే సంస్కృతి'
  - డా. సర్వేపల్లి రాధాకృష్ణన్

సమాజంలో, జీవితంలో సహనం అన్ని సమస్యలనూ పరిష్కరిస్తుంది. మానసిక ప్రశాంతత కలిగిస్తుంది. ఆవేశాన్ని చల్లార్చి సన్మార్గంవైపు ఆలోచింపజేస్తుంది.

- 'ఒక జాతి ప్రజల మౌలిక జీవనవిధానమే సంస్కృతి' - డి.డి.కోశాంబి

ఇందులో 'మౌలిక' అనేది గమనార్హం. 'ఒరిజినల్' అని అర్థం. తెచ్చిపెట్టుకున్నదీ, అనుకరణతో కూడుకున్నదీ కాదు.

- 'ఆచార సంప్రదాయాల ద్వారా భావితరాలకు అందింపగల మానవ భౌతిక, మానసిక సాధనాల సమాహారమే సంస్కృతి'. - మజుందార్

ఇందులో సంస్కృతి వారసత్వమన్న అంశం ఇమిడివుంది. ఆధ్యాత్మికమైనవే కాకుండా, భౌతికపరమైన అంశాలను కూడా చేర్చడం ప్రత్యేకత. ఆచారాలు సంప్రదాయ పుత్రికలే. ఈ ఆచారాల్లో కూడా కులాలవారీగా, ప్రాంతాలవారీగా, జాతులవారీగా భిన్నంగా ఉంటాయి.

- 'ఒక జాతి లేదా సంఘం భౌతికంగా, మానసికంగా హీనదశ నుంచి ఉత్తమదశకు చేరుకోవడానికి చేసే నిరంతర ప్రయత్నం'
  - ఖండవల్లి లక్ష్మీరంజనం

మానవుడి ఉదాత్తవ్యక్తిత్వం ఇందులో గురించి ఇందులో చెప్పారు.

- 'ఒక తరం నుంచి మరో తరానికి సాంఘిక వారసత్వంగా విద్య, ఆచారాల వల్ల సంక్రమించే ఆశలు, ఆశయాలు, విలువల సమాహారం సంస్కృతి' - గ్రాహమ్ వల్లాస్

మొదటగా విలువలు సంస్కృతిలో భాగమని చెప్పడం విశేషం.

ఈ విధంగా ఎందరో ఎన్ని విధాలుగా నిర్వచించినా మానవ మనుగడకూ, నాగరికతకూ తోడ్పడేది సంస్కృతి అన్నదే సారాంశం. ఇది పరోపకార పరాయణత, సచ్ఛీలం, మానవీయ విలువల సంగమం. సంస్కృతి లేని సమాజాన్ని ఊహించలేం. భారతీయ సంస్కృతి విశిష్టత ఏమిటంటే 'భిన్నత్వంలో ఏకత్వం' అనే లక్షణం.

## నాగరికత వేరు

చరిత్ర శరీరమైతే- సంస్కృతి ప్రాణం. కొందరు సంస్కృతి, నాగరికత ఒకటిగా భావిస్తారు కానీ అది సమంజసం కాదు. సంస్కృతి ఉదాత్తమైనది, జాతి ఔన్నత్యాన్ని, వైశిష్ట్యాన్ని వెల్లడించేది. నాగరికత అంటే నగర జీవనవిధానం అని అసలైన అర్థం. నగరంలో నివసించేవారు ఉన్నతంగా, ఉదాత్తంగా ఉంటారని అలా అన్నారు కానీ- ఇవాళ పల్లెల్లో ఉన్నవారూ 'నాగరికులు'గా అనిపిస్తారు. అయితే నాగరికత అనేది సంస్కృతిలో ఒక భాగమే. 'సింధునాగరికత'ను మనం మరచిపోగలమా? ఇది అతి ప్రాచీనమైన సంస్కృతికి నిదర్శనం కదా! సంస్కృతి లేదా నాగరికత అనేది భౌగోళిక



పరిస్థితులను బట్టి కూడా ఉంటుంది. కొండ ప్రాంతాల్లో నివసించే వారి సంస్కృతి వేరు. సముద్ర, నదీ ప్రాంతాలవారి సంస్కృతి వేరు. భారతదేశ సంస్కృతి అనేక దేశాల సంస్కృతి కంటే చాలా భిన్నమైనది, ప్రాచీనమైనది. భిన్న జాతులు, భాషలు, మతాలు ఉండడమే దీనికి కారణం.

సంస్కృతి అనేది సామూహిక జనసృష్టి. మన సంస్కృతి సంకీర్ణం కూడా. ఇతర దేశాల, మతాల సంస్కృతిని ఆహ్వానించడం, ఆదరించడం భారతదేశపు ప్రత్యేకత. క్రీ.పూ. నాలుగు వేల సంవత్సరాలకు పూర్వమే భారతీయ సంస్కృతి ఉందని కొందరి సిద్ధాంతం. ఆర్య సంస్కృతి తరువాత ద్రావిడ సంస్కృతి వచ్చిందన్న అభిప్రాయం ఉంది. మొహంజొదారో, హరప్పా నాగరికతలను ద్రావిడ నాగరికతలు అంటారు. ఆర్యులు ద్రావిడుల ప్రభావం వల్లనే భాషా సంస్కృతులకు వ్యాప్తి తీసుకొచ్చారు. ఇచ్చి పుచ్చుకునే సుగుణం వల్ల భారతీయ సంస్కృతి పేరొందింది.

వేద పూర్వ సంస్కృతి, ఆర్య సంస్కృతి, ద్రావిడ సంస్కృతి, మతోద్యమ సంస్కృతి, యూరోపియన్ సంస్కృతి (పాశ్చాత్య సంస్కృతి) మొదలైనవి భారతీయ సంస్కృతికి వన్నెచిన్నెలు తెచ్చినవే.

# అధ్యయనానికి ఆధారాలు



**మన సంస్కృతి అధ్యయనానికీ, పరిశోధనలకూ చాలా ఆధారాలున్నాయి-**

✦ **పురాతత్వశాస్త్రం:** మతాల చరిత్ర, ఒకనాటి జనుల జీవనవిధానాలు తెలుపుతుంది. పురాతన స్థల ఖనన పరిశోధనలు అవసరం..

✦ **శాసనాలు:** శాసనాల్లో పరిపాలన పద్ధతులు, దానధర్మాలు, తూకాలు, ఆచారాలు తెలుపుతాయి.

✦ **కళలు:** శిల్పం, చిత్రలేఖనం, నాట్యం, దేవాలయాలు, ధర్మకార్యాలు, విలాసాలు అవగతమవుతాయి.

✦ **సాహిత్యం:** సంస్కృతీ విశేషాలను తెలిపే ఇతిహాసాలు, పురాణాలు, కావ్యాలు చాలా ఉన్నాయి. సురవరం ప్రతాపరెడ్డి 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర' రచనకు చాలావరకు సాహిత్యమే తోడ్పడింది. సింహాసన ద్వాత్రింశిక, క్రీడాభిరామం, శుకసప్తతి వంటి రచనల్లో తెలుగువారి సంస్కృతీ విశేషాలు చాలా కనబడతాయి.

✦ **జానపద వాఙ్మయం:** వస్తు సంస్కృతి, భాషా సంస్కృతి, పండుగలు, నమ్మకాలు, భోజన సంస్కృతి మొదలైన వాటికి ఆధారం. సామెతలు, జాతీయాలు, పొడుపు కథల్లో కూడా సాంస్కృతిక అంశాలుంటాయి.

## అంతర్భాగం భాష

సంస్కృతిలో భాష కూడా అంతర్భాగమే. సంస్కృతి అభివృద్ధికి భాష ఒక సాధనం. భాషా పరిశీలనవల్ల కొన్ని విశేషాలు తెలుస్తాయి. భాషా నైపుణ్యంతోపాటు సంస్కృతి అభివృద్ధి చెందింది. సాంస్కృతిక భావనలను వెల్లడించడంలో భాష ప్రధానపాత్ర వహించింది. భాష చరిత్రనూ, సంస్కృతినీ బలోపేతం చేసింది, చేస్తోంది. భాషా సాహిత్యాలు సంస్కృతీ వైభవానికి రెండు రథ చక్రాలవంటివి.

చరిత్ర శరీరమైతే సంస్కృతి ప్రాణం. నాగరికత సంస్కృతి ఒకటి కాదు. నాగరికత దేహధర్మం. అంటే బాహ్యానికి సంబంధించినది. సంస్కృతి ఆత్మధర్మం. అంటే అంతరంగానికి సంబంధించినది. సంస్కృతీ విశేషాలు చాలా ఉన్నాయి-

గృహం- కుటుంబం- వివాహం- వేషభాషలు- కట్టుబొట్టు- ఆభరణాలు- ఆటలూ- పాటలూ- ధార్మిక కార్యక్రమాలు- పండుగలూ- గృహపరిశ్రమలూ- వ్యవసాయం- కళలు- శాస్త్రాలు- ఆహారాదులు- సంభాషణలూ- వాస్తుజ్యోతిషాది నమ్మకాలూ.... ఇలా ఎన్నిటినో సంస్కృతిలో భాగాలుగా చెప్పవలసి ఉంటుంది.

చార్వాక, నాస్తిక, హేతువాద భావజాలాల ఆధారంగా సంస్కృతిలో మార్పు వచ్చింది. ఏమైనా సంస్కృతి లేని సమాజం చెరకు పిప్పిలాంటిది అనడం సమంజసమే!

# భాషాంశాల్లో ప్రశ్నల తీరు...

**టీఆర్‌టీలో ఎస్‌జీటీ (సెకండరీ గ్రేడ్ టీచర్) తెలుగులో అత్యంత ప్రధానమైన అంశం భాషాంశాలు. ఇందులో సంధులు, ఛందస్సు, క్రియ తదితర అంశాలుంటాయి. వీటిని క్షుణ్నంగా పరిశీలించడం ద్వారా ఎస్‌జీటీ పరీక్షలో ఎక్కువ మార్కులు సాధించవచ్చు...**



**టార్గెట్ టీఆర్‌టీ**

- **సంధులు:** ఇందులో సవర్ణదీర్ఘ సంధి, గుణ సంధి, యణాదేశ సంధి, వృద్ధి సంధి, విసర్గ సంధి వంటి సంస్కృత సంధులు; అకార, ఇకార, ఉకార, గసడదవాదేశ, యడాగమ వంటి తెలుగు సంధుల గురించి తెలుసుకోవాలి.

**సంధుల నుంచి వచ్చే ప్రశ్నల సరళి:** ఇచ్చిన పదాన్ని విడదీయడం, విడదీసిన పదాన్ని కలపడం, ఇచ్చిన పదంలోని సంధిని గుర్తించడం వంటి ప్రశ్నలు ఉంటాయి. సంధి సూత్రాల గురించి చదవకపోయినా అవగాహన చేసుకోవడం మంచిది.

### మాదిరి ప్రశ్నలు

1. **స్నానమొనరింప విసంధి రూపం?**
   1) స్నాన + మొనరింప 2) స్నానమొన + రింప
   3) స్నానము + ఉనరింప 4) స్నానము + ఒనరింప
2. **ఋణార్ణం అనే పదంలోని సంధి?**
   1) సవర్ణదీర్ఘ సంధి 2) అకార సంధి
   3) వృద్ధి సంధి 4) యణాదేశ సంధి

**సమాధానాలు:** 1) 4 2) 3

- **సమాసాలు:** ఇందులో ముఖ్యంగా తత్పురుష, కర్మధారయ సమాసాలతో పాటు అవ్యయీభావ, ద్విగు, ద్వంద్వ సమాసాల గురించి తెలుసుకోవాలి.

1. **'తేనె పలుకులు' పదంలోని సమాసం?**
   1) విశేషణ పూర్వపద కర్మధారయం
   2) ఉపమాన ఉత్తర పద కర్మధారయం
   3) విశేషణ ఉత్తరపద కర్మధారయం
   4) ఉపమాన ఉత్తరపద కర్మధారయం
2. **అవ్యయీభావ సమాసానికి ఉదాహరణ?**
   1) కపోతవృద్ధం, సంసార సాగరం
   2) ఆబాలము, యథాశక్తి
   3) భూతబలి, వ్యాఘ్రభీతుడు
   4) ఛాయావృక్షం, పూబోడి

**సమాధానాలు:** 1) 2 2) 2

- **అలంకారాలు:** ఇందులో అర్థాలంకారాలు, శబ్దాలంకారాలు అని రెండు రకాలు ఉన్నాయి. అర్థాలంకారాల్లో ముఖ్యంగా ఉపమ, ఉత్ప్రేక్ష, రూపక అలంకారాల గురించి తెలుసు కోవాలి. శబ్దాలంకారాల్లో వృత్యానుప్రాస, ఛేకాను ప్రాస, లాటానుప్రాస, యమకం గురించి చదవాలి.

1. **'మీ ఇంటి వాతావరణం పండగ వాతావరణం అన్నట్లున్నది'. ఇందులోని అలంకారం?**
   1) ఉపమాలంకారం 2) ఉత్ప్రేక్షాలంకారం
   3) రూపకం 4) శ్లేష అలంకారం
2. **'నీటిలో పడిన తేలు తేలుతుందా'. ఇందులోని అలంకారం?**
   1) వృత్యానుప్రాస 2) ఛేకానుప్రాస
   3) లాటానుప్రాసం 4) యమకం
3. **'ఆపదలో ఆదుకున్న మిత్రుడే మిత్రుడు'. ఇందులోని అలంకారం?**
   1) లాటానుప్రాస 2) వృత్యానుప్రాస
   3) ఛేకానుప్రాస 4) యమకం

**సమాధానాలు:** 1) 2 2) 2 3) 1

- **ఛందస్సు:** ఈ విభాగంలో అభ్యర్థి గురు, లఘువులను గుర్తించడం తెలుసుకోవాలి. ముఖ్యంగా వృత్త పద్యాలు అయిన ఉత్పలమాల, చంపకమాల, శార్దూలం, మత్తేభం పద్యాలమీదే ప్రశ్నలు వస్తున్నాయి. వృత్త పద్యాల గణ విభజనను తప్పనిసరిగా చదవాలి. ద్విపద, ఆటవెలది, తేటగీతి పద్యాల లక్షణాలు చదవాలి.

1. **మసజసతతగ అనే గణాలు ఉన్న వృత్త పద్యం?**
   1) ఉత్పలమాల 2) చంపకమాల
   3) శార్దూలం 4) మత్తేభం
2. **ద్విపదకు, మంజరీ ద్విపదకు గల తేడా?**
   1) యతి 2) ప్రాస 3) ప్రాసయతి 4) పైవన్నీ

**సమాధానాలు:** 1) 3 2) 2

- భాషాంశాలు విభాగంలో క్రియలు - వాక్యాలు కూడా చాలా ముఖ్యమైనవే. ఇందులో కూడా రెండు రకాలు ఉన్నాయి. అవి అకర్మక వాక్యాలు, సకర్మక వాక్యాలు.
- **కర్మలేని వాక్యాలు (అకర్మకాలు)**

**ఉదా:** చెట్టు విరిగింది, వర్షం కురిసింది

కర్త, కర్మ, క్రియ ఉండే వాటిని సకర్మకాలు అంటారు.

**ఉదా:** మంజూష అన్నం వండింది
అమ్మ కొట్టింది

- క్రియలు రెండు రకాలు. అవి సమాపక క్రియలు, అసమాపక క్రియలు

**అసమాపక క్రియల్లో ముఖ్యమైనవి..**

**క్త్వార్థకం:** భూతకాలిక అసమాపక క్రియను క్త్వార్థకం అంటారు. **ఉదా:** సీత చదివి నిద్ర పోయింది

**ఛేదర్థకం:** భవిష్యత్ కాలిక అసమాపక క్రియను ఛేదర్థకం అంటారు.

**ఉదా:** వానలు కురిస్తే పంటలు పండుతాయి

**శత్రర్థకం:** వర్తమాన కాల అసమాపక క్రియను శత్రర్థకం అంటారు.

**ఉదా:** వర్షంలో తడుస్తూ రవి నడుస్తున్నాడు.

### ప్రశ్న అడిగే విధానం:

1. **దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా చాలామందికి పారతంత్ర్యం పోలేదు. ఇందులో అసమాపక క్రియ**
   1) శత్రర్థకం 2) అనంతర్యార్థక క్రియ
   3) అప్యర్థక క్రియ 4) క్త్వార్థక క్రియ
2. **'గ్లాసు పగిలింది' వాక్యంలోని క్రియ?**
   1) అసమాపక క్రియ 2) అకర్మక క్రియ
   3) సకర్మక క్రియ 4) ఛేదర్థక క్రియ
3. **'సీత బడి నుంచి వస్తూ పుస్తకాలు కొన్నది' వాక్యంలోని క్రియలు**
   1) క్త్వార్థక, భూతకాలిక క్రియలు
   2) శత్రర్థక, భవిష్యత్కాలిక క్రియలు
   3) ఛేదర్థక, వర్తమానకాలిక క్రియలు
   4) శత్రర్థక, భూతకాలిక క్రియలు

**సమాధానాలు:** 1) 3 2) 2 3) 4

- **అర్థ విపరిణామం:** అర్థంలోని విపరీతమైన మార్పునే అర్థ పరిణామం / అర్థ విపరిణామం అంటారు.
- **అర్థ వ్యాకోచం:** పూర్వం సంకుచితార్థం, నేడు విస్తృతార్థం **ఉదా:** చెంబు, నూనె, తైలం, గ్లాసు
- **అర్థ సంకోచం:** పూర్వ కాలంలో విస్తృతార్థం, నేటి కాలంలో సంకుచితార్థం
  **ఉదా:** చీర, కోక, వస్తాదు, సాహెబు
- **అర్థ గౌరవం:** ప్రాచీన కాలంలో నిందార్థంలో వాడిన పదాలు నేటికాలంలో గౌరవాన్ని పొందడం
  **ఉదా:** సభికులు, ముహూర్తం, మర్యాద, వైతాళికుడు
- **అర్థ గ్రామ్యత:** ప్రాచీన కాలంలో గౌరవం పొందిన పదాలు నేటి కాలంలో నిందార్థంలో వాడడం
  **ఉదా:** కర్మ, ఛాందసుడు, కంపు, సన్యాసి
- **అర్థ విపరిణామం ప్రశ్న అడిగే విధానం...**

1. **సేవ, పూజ అనే అర్థం గల కైంకర్యం అనే పదానికి 'అపహరించు', 'దొంగిలించు' అనే అర్థాలు వ్యవహారంలోకి రావడాన్ని ఏమంటారు?**
   1) అర్థ వ్యాకోచం 2) అర్థ సంకోచం
   3) అర్థాపకర్ష 4) లక్ష్యార్థ సిద్ధి
2. **చీర, కోక, వస్తాదు పదాలు దేనికి ఉదాహరణ?**
   1) అర్థ వ్యాకోచం 2) అర్థ సంకోచం
   3) అర్థాపకర్ష 4) సభ్యోక్తి
3. **దివంగతులు, శివైక్యం చెందు అన్న మాటల్లో జరిగిన అర్థ విపరిణామం?**
   1) లక్ష్యార్థ సిద్ధి 2) సభ్యోక్తి
   3) అర్థ సంకోచం 4) లోక నిరుక్తి

**సమాధానాలు:** 1) 3 2) 2 3) 2

## తెలుగు బోధన పద్ధతులు

- **భాష - మాతృభాష - మాతృభాష బోధనా లక్ష్యాలు:** మెదడాలజీలోని 'హృదయం' వంటి బోధనా లక్ష్యాలను అనువర్తిత అంశాలుగా చదవాల్సి ఉంటుంది.
- **భాష - వివిధ భావనలు - స్వభావం-తరగతి గది అన్వయం:** భాషా రూపాలైన గృహ భాష, పరి పాలనా భాష, వ్యక్తిగత భాష, గ్రాంధిక, వ్యవహారిక భాషా రూపాలను ఇందులో చదవాల్సి ఉంటుంది.
- **భాషా నైపుణ్యాలు:** శ్రవణ, భాషణ, పఠన, లేఖన నైపుణ్యాలతోపాటు ఈ అధ్యాయంలో కనీస అభ్యసన స్థాయిలను చదవాలి
- **బోధనా పద్ధతులు:** ఇందులో పద్య బోధన, గద్య బోధన, వ్యాకరణ బోధనలను చదివితే సరిపోతుంది.
- **ప్రణాళికా రచన:** ఈ అధ్యాయంలో విద్యా ప్రణాళిక, విషయ ప్రణాళిక, వార్షిక ప్రణాళిక, యూనిట్ ప్రణాళిక మొదలైన వాటిని చదవాలి
- **బోధనభ్యసన - ఉపకరణాలు:** ఇందులో శ్రవ్య, దృశ్య & దృశ్య, శ్రవ్య ఉపకరణాలను చదవాల్సి ఉంటుంది.
- **నిరంతర సమగ్ర మూల్యాంకనం:** ఇందులో నిర్మాణాత్మక, సంగ్రహనాత్మక మూల్యాంకనాలను చదవాల్సి ఉంటుంది.


పారిపల్లి గౌరీ శంకర్




# ఒక విజేత ఆత్మకథ రాసింది ఎవరు?

తొమ్మిదో తరగతి పాఠాలు కొంచెం కష్టంగానే ఉంటాయి. పాఠాలను ఏ గ్రంథం/ కావ్యం నుంచి సంగ్రహించారు అన్న వివరాలు సహా రచయిత గురించిన సమాచారాన్ని సమగ్రంగా తెలుసుకోవాలి. రచయితకు పేరు తెచ్చిన ఇతర గ్రంథాలను గుర్తుంచుకోవాలి. రచయిత బిరుదులు, వారు సాధించిన పురస్కారాలు తెలుసుకోవాలి. శతక మకుటాలకు సంబంధించిన ప్రశ్నలు కూడా అడిగే అవకాశం ఉంది. అభ్యర్థుల సౌలభ్యం కోసం కొన్ని ముఖ్య ప్రశ్నలు ఇస్తున్నాం........



డీఎస్సీ ప్రత్యేకం

## తెలుగు




డాక్టర్ ద్వా.నా.శాస్త్రి

సబ్జెక్టు నిపుణులు


## అభ్యాస ప్రశ్నలు

1. తిక్కన తొలి రచన ఏది?
   - నిర్వచనోత్తర రామాయణం
2. తిక్కన, మనుమసిద్ధికి అంకితమిచ్చిన రచన?
   - నిర్వచనోత్తర రామాయణం
3. తిక్కన, భారతాన్ని ఎవరికి అంకితమిచ్చారు?
   - హరి హరనాథుడికి
4. 'తను కావించిన సృష్టి తక్కొరుల చేతంగాదు' అని ఎవరు ఎవరి గురించి అన్నారు? - ఎర్రన, తిక్కనను
5. ధర్మరాజు సంధి కోసం చివరగా ఎవరిని పంపాడు?
   - శ్రీకృష్ణుడిని
6. 'పగయ కలిగెనేని పాముున్న ఇంటిలో నున్నయట్లుగాక' అన్నదెవరు? - ధర్మరాజు
7. 'వలవదధిక దీర్ఘ వైర వృత్తి' అని ఎవరు ఎవరితో అన్నారు? - ధర్మరాజు శ్రీకృష్ణునితో
8. 'మనమున పక్షపాత గతి మాదె సమానము' ఏ పాఠం లోనిది? - తిక్కన రాసిన 'శాంతి కాంక్ష' లోది

10. తిక్కన, ధర్మరాజు ప్రవర్తన గురించి ఏమన్నాడు?
    - మెత్తని పులి
11. 'స్వ భాష' పాఠ్య భాగం ఎందులోది?
    - 'సాక్షి' వ్యాస సంపుటిలోది
12. సాక్షి వ్యాసాలకు మూలమేది?
    - ఆంగ్లంలో ఎడిసన్ రాసిన 'స్పెక్టేటర్'
13. పానుగంటి లక్ష్మీ నరసింహారవు రచనలు ఏవి?
    - సాక్షి, సారంగధర, కంఠాభరణం, విప్రనారాయణ
14. సాక్షి వ్యాసాల్లో ఉపన్యాసమిచ్చే పాత్ర ఏది?
    - జంఘాలశాస్త్రి
15. అధిక్షేప రచనకు ఉదాహరణ? - సాక్షి వ్యాసాలు
16. 'మ్యావుమని కూయలేని పిల్లి యెచటనైన నుండునా? కిచకిచలాడలేని కోతిని మీరెచ్చటనైన జూచితిరా' ఎందులోది?
    - సాక్షి వ్యాసాల్లో తెలుగులో మాట్లాడలేని వాడి గురించి జంఘాల శాస్త్రి పలికినవి
17. వివేకానందుడిని చిన్నప్పుడు ఏమని పిలిచేవారు?
    - నరేన్
18. వివేకానంద గురువు ఎవరు?
    - రామకృష్ణ పరమహంస
19. వివేకానంద పేరును స్వీకరించమన్నది ఎవరు?
    - ఖేత్రీ మహారాజు
20. 1893లో ఏమి జరిగింది?
    - షికాగోలో విశ్వమత మహాసభలు జరిగాయి
21. వివేకానందుడు తన ఉపన్యాసాన్ని ఎలా మొదలు పెట్టాడు?
    - 'నా అమెరికా సోదర సోదరీ మణులారా'
22. 'నా భారతం అమర భారతం' అన్నదెవరు?
    - వివేకానందుడు
23. 'ఉత్తిష్ఠత! జాగ్రత! ప్రాప్యవరాన్ నిబోధత' అంటే ఏమిటి?
    - లేవండి, మేల్కొనండి, శ్రేష్ఠులైన ఆచార్య బోధనలను అనుసరించండి
24. వివేకానందుడు తన చివరి రోజుల్లో ఎక్కడ జీవించాడు? - బేలూరు మఠంలో
25. వివేకానందుడు దేశ ప్రజలకు ఏమని పిలుపునిచ్చారు?
    - నవ భారత నిర్మాణం కోసం కంకణబద్ధులు కావాలి.
26. 'శివతాండవం' కావ్య కర్త ఎవరు?
    - పుట్టపర్తి నారాయణాచార్యులు
27. పుట్టపర్తి వారికి ఎన్ని బాషలు వచ్చు?
    - 14 భాషలు
28. సరస్వతీ పుత్ర ఎవరు? - నారాయణాచార్యులు
29. పుట్టపర్తివారి జన్మస్థలం ఏది?
    - అనంతపురం జిల్లా చియ్యేడు గ్రామం
30. పుట్టపర్తివారి ఆంగ్ల కావ్యమేది? - లీవ్స్ ఇన్ ది విండ్
31. పుట్టపర్తివారికి పేరు తెచ్చిన కావ్యం?
    - శివతాండవం (గేయకావ్యం)
32. చిన్నతనంలో పుట్టపర్తి రచించిన కావ్యం?
    - పెనుకొండ లక్ష్మి
33. పుట్టపర్తివారు రాసిన రామాయణ, భాగవతాలకు ఏమని పేరు?
    - జనప్రియ రామాయణం, పండరి భాగవతం
34. 'కబీరు వచనావళి' ఎవరి రచన? - పుట్టపర్తి
35. విశ్వనాథవారి ఏ రచనను పుట్టపర్తి మలయాళంలోకి అనువదించారు? - ఏకవీర నవలను
36. 'ఆడెనమ్మా శివుడు పాడెనమ్మా భవుడు' అనే గేయ కావ్యాన్ని రాసినవారు? - నారాయణాచార్యులు
37. వాడ్రేవు చిన వీర భద్రుడు అనువదించిన పాఠం?
    - ప్రేరణ
38. 'ఒక విజేత ఆత్మ కథ' ఎవరిది? - అబ్దుల్ కలాం
39. 'ఇతరులను అర్థం చేసుకున్నవాడు విజ్ఞాని, తనను తాను తెలుసుకున్నవాడు వివేకి' అన్నదెవరు?
    - అబ్దుల్ కలాం
40. 'శ్రీకర రాజ శేఖరా!' మకుటంగల శతకాన్ని రాసింది?
    - సత్యవోలు సుందర కవి
41. యథావాక్కుల అన్నమయ్య రాసిన శతకం?
    - సర్వేశ్వర శతకం
42. కూచిమంచి తిమ్మకవి కాలం? - 17వ శతాబ్దం
43. 'సాధు సజ్జనులతో జగడమాడిన కీడు' అన్న కవి?
    - శేషప్ప కవి
44. 'నీలా సుందరి పరిణయం' కావ్య కర్త?
    - కూచిమంచి తిమ్మకవి
45. నారాయణ శతకం ఎవరిది? - పోతన
46. 'రంగ దరాతి భంగ-----' అనే శతక కవి?
    - కంచర్ల గోపన్న
47. 'ఆచార్యున కెదిరింపకు-----' అన్న కవి?
    - పక్కి అప్పలనరసయ్య
48. ముక్తక లక్షణం గల పద్య ప్రక్రియ ఏది? - శతకం
49. 'కడునిల పురుషార్థపరుడుగావలె' అన్న శతక కవి?
    - బద్దెన
50. ఆత్మాశ్రయత్వ లక్షణం గలదేది? -శతకం
51. 'శారద లేఖలు' రచయిత్రి ఎవరు?
    - కనుపర్తి వరలక్ష్మమ్మ
52. వరలక్ష్మమ్మ జన్మ స్థలం? - బాపట్ల
53. శారద ఎవరికి లేఖలు రాసింది? - కల్పలతకు
54. 'కవితా ప్రవీణ' బిరుదుగల రచయిత్రి? - వరలక్ష్మమ్మ
55. వర లక్ష్మమ్మ రాసిన దండకమేది? - గాంధీ దండకం
56. 'స్త్రీ శక్తి స్వరూపం. విద్యావంతులై ఉండాలి' అన్నది?
    - వరలక్ష్మమ్మ
57. వరలక్ష్మమ్మ ఏ పేరుతో రచనలు చేసేది? - లీలావతి
58. 'ఆలోచనలే మానవులను జీవింపజేస్తుంది' ఎందులోది?
    - నేనూ---- సావిత్రీ బాయిని
59. 'ఆడినమాట' పాఠ్య భాగం ఎవరిది?
    - అనంతామాత్యుడు
60. అనంతామాత్యుని కథా కావ్యమేది? - భోజ రాజీయం
61. 'ఆడినమాట' పాఠ్య భాగం దేని గురించి చెబుతుంది?
    - సత్య వాక్పరిపాలన
62. 'ఆడినమాట' కథకు గల మరో పేరు?
    - గో వ్యాఘ్య సంవాదం
63. అనంతామాత్యుడు ఎవరి సమకాలికుడు?
    - శ్రీనాథుడు
64. 'చులకన మరి తల్లిలేని సుతుడు కుమారా' ఎందులోది?
    - ఆడినమాట
65. అనంతామాత్యుని కావ్యేతర రచనలేవి?
    - ఛందో దర్పణం, రసాభరణం
66. 'చూడడమనే కళ' పాఠం రాసింది? - జిడ్డు కృష్ణమూర్తి
67. శ్రద్ధ చూపడం అంటే? - స్పందన ఉండడం - ప్రేమ
68. 'ప్రతిదాన్నీ ఉన్నది ఉన్నట్లు చూడడం ఒక కళ' అన్నదెవరు? - జి.కె
69. 'ప్రపంచంలో శాంతి ఉండాలంటే మీలో మీరు శాంతిగా ఉండాలి' ఏ పాఠ్య భాగం లోది? - చూడడమనే కళ
70. జిడ్డు కృష్ణమూర్తి ఎవరు?
    - ప్రపంచ ప్రఖ్యాత తత్త్వవేత్త
71. గిడుగు రామమూర్తి ఎక్కడ జన్మించాడు?
    - అమలాపురం దగ్గర్లోని ఇందుపల్లి గ్రామం
72. గిడుగు ఎక్కడ స్థిర నివాసం ఏర్పరచుకున్నారు?
    - పర్లాకిమిడి
73. ఆగస్టు 29న జన్మించిన భాషోద్యమశీలి ఎవరు?
    - గిడుగు వేంకట రామమూర్తి
74. గురజాడవారు 'దిద్దుబాటు' కథను ఎప్పుడు రాశాడు?
    - 1910లో
75. గిడుగు ఏ భాషపై పరిశోధన చేసి వ్యాకరణం రాశాడు?
    - గిరిజనుల భాష - సవర భాష
76. 'భూమి పుత్రుడు' ఎవరు? - రైత
77. కర్షక కవి, కవి కోకిల బిరుదులు ఎవరివి?
    - దువ్వూరి రామిరెడ్డి
78. 'భూమి పుత్రుడు' పాఠం ఎందులోది?
    - కృషీవలుడు కావ్యం లోది

## ఆబ్జెక్టివ్ ప్రశ్నలు

**1. తిక్కన భారతాన్ని ఎవరికి అంకితమిచ్చాడు?**
ఎ) మనుమసిద్ధి బి) హరిహర నాథుడు
సి) నన్నయ డి) కేతన

**2. 'వలవధిక వైరవృత్తి' ఎవరు ఎవరితో అన్నారు?**
ఎ) శ్రీ కృష్ణుడు ధర్మరాజుతో
బి) శ్రీ కృష్ణుడు దుర్యోధనుడితో
సి) ధర్మరాజు శ్రీ కృష్ణుడితో
డి) ధర్మరాజు తనలోతాను

**3. 'పగయ కలిగెనేని పాముున్న ఇంటిలో నున్న యట్లు గాక' ఏ పాఠంలోది?**
ఎ) శాంతికాంక్ష బి) కృషీవలుడు
సి) ఆడినమాట డి) ఏదీకాదు

**4. సాక్షి వ్యాసాలకు మూలం?**
ఎ) గ్రేయార్డ్ బి)పారడైజ్ లాస్ట్
సి) కామెడీ ఆఫ్ ఎర్రర్స్ డి) స్పెక్టేటర్

**5. జంఘాల శాస్త్రి ప్రధనా పాత్ర గల పాఠం?**
ఎ) భగ్న హృదయం బి) స్వభాష
సి) బతుకు పుస్తకం డీ) ఏదీకాదు

**6. 'గిడుగు రామమూర్తి నివస స్థలం?**
ఎ) అమలాపురం బి) శ్రీకాకుళం
సి) పర్లాకిమిడి డి) విజయనగరం

**7. 1910లో గురజాడ రాసింది?**
ఎ) కన్యాశుల్కం బి) దిద్దుబాటు
సి) గురజాడ లేఖలు డి) కన్యక

**8. గిడుగు ప్రత్యేకంగా ఏ భాషపై పరిశోధన చేశాడు?**
ఎ) గ్రాంథిక భాష బి) వ్యాకరణ భాష
సి) సవర భాష డి) అన్నీ

**9. 'కవి కోకిల' బిరుదుతో పేరొందినవారు?**
ఎ) దువ్వూరి రామిరెడ్డి బి) విశ్వనాథ
సి) కాళోజీ డి) గురజాడ

**10. 'నీ హలంబుకన్నను ప్రార్థనీయమగునె?' ఎందులోది?**
ఎ) పానశాల బి) భూమి పుత్రుడు
సి) పెనేటి పాట డి) ఆడినమాట

**11. 'బతుకు పుస్తకం' అనేది**
ఎ) వ్యాస సంపుటి బి) కథా సంపుటి
సి) ఆత్మకథ డి) విమర్శ గ్రంథం

**12. 'అతడు - ఆమె' నవలా రచయిత?**
ఎ) తాపీ ధర్మారావు బి) ఉప్పల లక్ష్మణ రావు
సి) దువ్వూరి రామిరెడ్డి డి) ఓల్గా

**13. 'సావిత్రి' అనే కవయిత్రికి పేరు తీసుకొచ్చిన కవిత?**
ఎ) బందిపోట్లు బి) చూపులు
సి) శత్రు స్పర్శ డి) ఏదీకాదు

**14. భద్రిరాజు కృష్ణమూర్తి రచన?**
ఎ) తెలుగు వెర్బల్ బేసిస్ బి) తేలిక వాచకం
సి) ద్రవిడయన్ లాంగ్వేజ్ డి) అన్నీ

**15. పుట్టపర్తి నారాయణాచార్యులు ఆంగ్లంలో రాసిన కావ్యం?**
ఎ) శివ తాండవం బి) లీవ్స్ ఇన్ ది విండ్
సి) డేఫిడల్స్ డి) ఓ విండ్

**16. 'శివ తాండవం' ఒక**
ఎ) పద్య కావ్యం బి) వచన కావ్యం
సి) గేయ కావ్యం డి) గేయ నాటిక

**17. 'ఒక విజేత ఆత్మ కథ' రాసింది ఎవరు?**
ఎ) అబ్దుల్ కలాం బి) గోపీచంద్
సి) నాదెళ్ల సత్యం డి) ఎవరూ కాదు

**18. సత్యవోలు సుందర కవి రాసిన శతక మకుటం?**
ఎ) సుందరా బి) రాజశేఖరా
సి) శ్రీకర రాజశేఖరా డి) అన్నీ

**19. సర్వేశ్వర శతక కర్త?**
ఎ) పాల్కురికి సోమన బి) పండితారాధ్యుడు
సి) శ్రీపతి పండితుడు డి) యథావాక్కు అన్నమయ్య

**20. 'రంగ దరాతి భంగ' అనే శతకం ఎవరిది?**
ఎ) కంచెర్ల గోపన్న బి) భక్త రామదాసు
సి) రెండూ డి) రెండూ కాదు

### సమాధానాలు

| | | | |
|---|---|---|---|
| 1) బి | 6) సి | 11) సి | 16) సి |
| 2) సి | 7) బి | 12) బి | 17) ఎ |
| 3) ఎ | 8) సి | 13) ఎ | 18) సి |
| 4) డి | 9) ఎ | 14) డి | 19) డి |
| 5) బి | 10) బి | 15) బి | 20) సి |

# నన్నయ పాండిత్యాన్ని తెలుపు బిరుదు ఏది?

1. దేశపరంగా ఆంధ్రుల ప్రస్తావన ఉన్న మొదటి గ్రంథం?
   జ. ఋగ్వేదంలోని ఐతరేయ బ్రాహ్మణం
2. ఆంధ్రుల గురించి ప్రస్తావించే ప్రాచీన గ్రంథాలు ఏవి?
   జ. రామాయణ - భారతాలు
3. ఆంధ్రుల ప్రసక్తి గల పురాణాలు ఏవి?
   జ. విష్ణు పురాణం, మత్స్య పురాణం
4. మొట్టమొదటి ఆంధ్రుల ప్రసక్తి గల శిలాశాసనం ఏది?
   జ.క్రీ.శ.3వ శతాబ్దికిచెందిన ఆశోకుని 13వశిలాశాసనం
5. ప్రాచీన కాలంలో ఆంధ్ర దేశానికి గల పేరు ఏది?
   జ. దర్గ రాష్ట్రం
6. ఆంధ్ర భాషను పేర్కొన్న తొలి గ్రంథం ఏది?
   జ. భరతుని నాట్య శాస్త్రం
7. భాషాపరంగా తెనుగు శబ్దాన్ని మొదట వాడినది ఎవరు?
   జ. నన్నయ భారతం
8. తెలుగు శబ్దాన్ని పేర్కొన్న తొలి శాసనం ఏది?
   జ. 1020 నాటి తమిళ శాసనం
9. తెలుగుశబ్దం భాషాపరంగా మొదటగావాడిన గ్రంథం?
   జ. కేతన - ఆంధ్ర భాషాభూషణం
10. మొట్టమొదటి తెలుగు పద్య శాసనం ఏది?
    జ. పండరంగని అద్దంకి శాసనం క్రీ.శ. 848
11. ఆంధ్ర - తెలుగు శబ్దాలలో ప్రాచీనమైనది ఏది?
    జ. ఆంధ్ర శబ్దం
12. గాధా సప్తశతిని కూర్చినది ఎవరు?
    జ. హాలుడు
13. గాధాసప్తశతి యందలి భాష ఏది?
    జ. మహారాష్ట్రీ ప్రాకృతం
14. చిత్ర లిపి మొదట ఏ ప్రాంతంలో పుట్టింది?
    జ. నైలునది ప్రాంతం (ఈజిప్టు)
15. మొదట తెలుగులో శాసనాలను వేయించిన రాజు ఎవరు?
    జ. రేనాటి చోళుడు
16. శాతవాహన చక్రవర్తుల అధికార భాష ఏది?
    జ. ప్రాకృతం
17. బౌద్ధుల మత భాష ఏది?
    జ. పాళీ
18. బౌద్ధుల గ్రంథాలను ఏమంటారు?
    జ. పిటకములు
19. అమరావతీ శాసనం మీద మొదటి తెలుగుపదం నాగబు... ను కనిపెట్టినది ఎవరు?
    జ. వేటూరి ప్రభాకరశాస్త్రి
20. ఆంధ్రజాతి ఉనికి ఏ శతాబ్ది నుండి తెలుస్తోంది?
    జ. క్రీ.పూ. 4వ శతాబ్ది - శాతవాహన పరిపాలనా కాలం నుండి
21. ప్రాచీన కాలం నాటి ఆంధ్రుల జీవన విధానాన్ని తెలుసుకోవటానికి ఉపయోగపడేవి ఏవి?
    జ. శాసనాలు, నాణేలు, శిల్ప చిత్ర రచన, కెయిరసులు
22. ఆంధ్రదేశమును మొదట పాలించిన శాతవాహనులు ఏ భాషలో శాసనాలు వేయించారు?
    జ. ప్రాకృత భాషలో
23. విష్ణుకుండినుల రాజులు శాసనాలు ఏ భాషలో వేయించారు?
    జ. సంస్కృతంలో
24. ఆంధ్రజాతి బహుపురాణమైనదని దేనిని బట్టి తెలుస్తోంది?
    జ. ఐతరేయ బ్రాహ్మణం
25. క్రీ.శ. 575లో ఎఱకత ముత్తురాజు వేయించిన తెలుగు శాసనం ఏ గ్రామంలో లభించింది?
    జ. కడప జిల్లా ఎఱ్ఱి గుడిపాడు గ్రామంలో
26. ఏ రాజుల వల్ల తెలుగు కవిత ప్రారంభమైనదని నన్నెచోడుడు ఏ గ్రంథంలో చెప్పాడు?
    జ. కుమార సంభవంలో - చాళుక్య రాజులు
27. నన్నయకు పూర్వం తెలుగు శాసనాలలో కన్పించిన పద్యాలన్నీ ఎవరి దానాలను గూర్చి వర్ణించినవి?
    జ. వ్యక్తుల యొక్క దానాల గూర్చి
28. తెలుగులో నన్నయకు పూర్వం ఏ కవిత ఉందని పరిశోధకులు భావించారు?
    జ. గేయకవిత
29. మొట్టమొదటి తెలుగు శాసనం?
    జ. ఎరికల్ముత్తు ధనుంజయుని కలమళ్ళ శాసనం - క్రీ.శ. 575
30. పూర్తిగా తెలుగులోనే ప్రకటించిన శాసనం ఏ శతాబ్దంలో కనిపిస్తుంది?
    జ. 6వ శతాబ్ది
31. గాధాసప్తశతి అనే కావ్యాన్ని రచించిందెవరు?
    జ. హాలుడు
32. గాధాసప్తశతి కావ్యంలో గాధలు ఎన్ని?
    జ. 700





33. నన్నయ రచించిన చాముండికా విలాసానికి మరోపేరు?
    జ. చౌడేశ్వరి విలాసం
34. ప్రాఙ్నన్నయ యుగవుభాష తెలుసుకోవడానికి ఆధారాలేవి?
    జ. శాసనాలు
35. తెలుగు పదాలు ప్రవేశించిన ప్రాకృతభాషా కావ్యమేది?
    జ. గాథా సప్తశతి
36. గుణాఢ్యుడు రచించిన కావ్యం పేరు?
    జ. బృహత్కథ
37. బృహత్కథ ఏ శతాబ్దానికి చెందింది?
    జ. క్రీ.శ. ప్రథమ శతాబ్దం
38. ధనుంజయుని తలమళ్ళ శాసనం ఏ రాజులకాలం నాటిది?
    జ. రేనాటి చోళులు
39. ధనంజయుని తలమళ్ళ శాసనం ఏ ప్రక్రియకు చెందింది?
    జ. గద్య శాసనం
40. మొట్టమొదటి పద్య శాసనం ఏ రాజులకాలం నాటిది?
    జ. గుణగ విజయాదిత్యుడు
41. యుద్ధం మల్లుని బెజవాడ శాసనంలో పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
    జ. మధ్యాక్కర
42. గుణగ విజయాదిత్యుని సేనాని పండరంగడు వేయించిన శాసనం ఏది?
    జ. అద్దంకి శాసనం
43. గూడూరు శాసనం ఎవరి పేరున ఉంది?
    జ. విరాయల కామసాని
44. గూడూరు శాసనంలోని పద్యాలు ఏ ఛందస్సులో ఉన్నాయి?
    జ. ఉత్పలమాల, చంపకమాల
45. సీసపద్య రూపం కనిపిస్తున్న శాసనమేది?
    జ. చాళుక్య భీమరాజు ధర్మవరం శాసనం
46. దేశీయ కవితా ఛందస్సుకు ఉదాహరణలు ఏవి?
    జ. తరువోజ
47. శాసనాల్లో కనిపించే పద్యాలు?
    జ. తరువాజ, కందం, మధ్యాక్కర
48. 500 సంవత్సరాలకు పూర్వమే లిపిని గూర్చి శాసనం చెక్కించిన పారశీక రాజు?
    జ. డురాయసు
49. ఏ శాసనాన్ని బట్టి అశోకుని ముందే తెలుగు లిపి ఉన్నట్లు తెలిసింది?
    జ. అమరావతి శాసనం
50. అమరావతి లిపిని ఏమని పిలుస్తారు?
    జ. బ్రహ్మలిపి
51. శాతవాహనుల శాసన భాష ఏది?
    జ. పాకృతం
52. బ్రహ్మీ లిపి చిత్రలిపి నుండి పుట్టినదని పేర్కొన్న వారు ఎవరు?
    జ. సర్ కన్నింగ్ హోమ్

## నన్నయ

53. నన్నయ యుగానికి మరోపేరేమిటి?
    జ. అనువాద యుగం
54. రాజరాజ నరేంద్రుని మొదటి రాజధాని ఏది?
    జ. బెజవాడ
55. రాజరాజ నరేంద్రుని వంశకర్త లెవరు?
    జ. చంద్రవంశ రాజులు
56. రాజరాజ నరేంద్రుని తండ్రి ఎవరు?
    జ. విమలాదిత్యుడు
57. రాజరాజ నరేంద్రుని తల్లి పేరు?
    జ. కుందమాంబ
58. రాజరాజ నరేంద్రుని కుల బ్రాహ్మణుడు ఎవరు?
    జ. నన్నయ
59. ఆంధ్ర మహాభారతాన్ని ప్రారంభిస్తూ నన్నయ చెప్పిన శ్లోకం?
    జ. శ్రీవాణీ గిరిజాశ్చిరాయ
60. ఆంధ్ర మహాభారతంలో ఎన్ని పర్వాలున్నాయి?
    జ. 18
61. భారత అరణ్య పర్వంలో ఎన్నవ పద్యం వరకూ నన్నయ రచించాడు?
    జ. 142
62. నన్నయ రచించిన వ్యాకరణ గ్రంథం ఏది?
    జ. ఆంధ్రశబ్ద చింతామణి
63. నన్నయ భారత రచనోద్దేశం ఏమిటి?
    జ. జగద్ధితం
64. నన్నయ కవితా గుణాలలో మొదటిది ఏది?
    జ. ప్రసన్న కథా కవితార్థ యుక్తి
65. నన్నయకు భారత రచనలో సహకరించిన పండితుడు ఎవరు?
    జ. నారాయణభట్టు
66. నన్నయ తన సహాధ్యాయిమైన నారాయణభట్టును ఏవరితో పొల్చాడు?
    జ. అర్జునునికి సాయం చేసిన నారాయణునితో
67. నన్నయ యుగ కాలం ఏది?
    జ. క్రీ.శ. 1000-1100
68. నన్నయ మత లక్ష్యం?
    జ. వైదిక మత
69. రాజరాజ నరేంద్రుని ఆస్తానకవి ఎవరు?
    జ. నన్నయ
70. తెలుగు సాహిత్య సృష్టికి ప్రోత్సాహమిచ్చిన రాజు?
    జ. రాజరాజ నరేంద్రుడు
71. నన్నయకు గల బిరుదులు ఏవి?
    జ. ఆదికవి, వాగమ శాసనుడు, శంభుదాసుడు
72. నన్నయ తెలుగు సాహిత్యానికి అంకురార్పణగా రచించిన గ్రంథం?
    జ. ఆంధ్రమహా భారతం
73. అక్షర రమ్యత అను కవితా గుణం ఎవరిలో ఉంది?
    జ. నన్నయ
74. నన్నయ అవతారికలో ఎవరి వివరాలు తెలుస్తాయి?
    జ. రాజరాజ నరేంద్రుని
75. రాజరాజ నరేంద్రుని ఆంధ్ర దేశాన్ని దేనిని రాజధానిగా చేసుకొని పాలించాడు?
    జ. రాజమహేంద్రవరం
76. నన్నయ పాండిత్యాన్ని తెల్పు బిరుదేది?
    జ. బ్రహ్మాండాది నానాపురాణ విజ్ఞాన నిరతుడు
77. నన్నయకు సమకాలికులైన కవులు ఎవరు?
    జ. వేములవాడ భీమకవి, మల్లియరేచన, పావులూరి మల్లన
78. నన్నయ భారతానికి ప్రధాన శ్రోత ఎవరు?
    జ. రాజరాజ నరేంద్రుడు
79. నన్నయ అనువాద పద్దతి ఎట్టిది?
    జ. స్వతంత్రానువాద పద్ధతి
80. భారతంలోని భాగాలను ఏమంటారు? అవి ఎన్ని?
    జ. పర్వాలు (18)
81. నన్నయ భారత రచనలో అన్నింటి కంటే ఎక్కువ వాడబడిన ఛందం ఏది?
    జ. కందం
82. తెలుగులో మొదటిసారిగా దండనాన్ని ఉపయోగించిన కవి ఎవరు?
    జ. నన్నయ - భారతం - అరణ్య పర్వం
83. నన్నయకు ముందు తెలుగు కవులెవరు?
    జ. సర్వ దేవుడు, పద్మకవి
84. నన్నయ భారతానికి మూలం ఏది? రచించినదెవరు?
    జ. సంస్కృత మహాభారతం - వ్యాసమహర్షి
85. నన్నయ రచించిన ఉపాఖ్యానం ఏది?
    జ. శకుంతలోపాఖ్యానం
86. చండికా విలాసం, ఇంద్రవిజయం ఎవరి రచనలు?
    జ. నన్నయ
87. నన్నయ కవితా గుణాలు ఏవి?
    జ. ప్రసన్న కవితార్థ యుక్తి, అక్షర మత్యత, నానారుచిరార్థ సూక్తి నిధిత్వం
88. వార్తయందు జగము వర్థిల్లుచున్నది - అని చెప్పిన కవి ఎవరు?
    జ. నన్నయ
89. నన్నయకాలంలో గణితశాస్త్ర గ్రంథం రచించిన కవి?
    జ. పావులూరి మల్లన
90. నన్నయ భారత రచన ఉద్దేశం?
    జ. సనాతన ధర్మ పునరుద్ధరణ, భారతీయ సంస్కృతీ పునరుద్ధరణకూ
91. నన్నయ భారతాన్ని ఎంతవరకు రచించాడు?
    జ. భారతంలోని ఆది, సభా పర్వములను అరణ్యపర్వంలో కొంతభాగం
92. భారత రచనను పూర్తి చేసిన ముగ్గురు కవులను ఏమంటారు?
    జ. కవిత్రయం
93. లక్షణసారం... ఛందోగ్రంథ రచయిత ఎవరు?
    జ. నన్నయ
94. నన్నయ పద్యరచనలో ఏ పదాలు ఎక్కువగా ఉంటాయి?
    జ. సంస్కృత పదాలు
95. నన్నయ కవిత్వం ఏవిధంగా ఉంటుంది?
    జ. అత్యంత ప్రసన్నంగా
96. నన్నయ శైలి ఎటువంటిది?
    జ. అభ్యాయిక శైలి, కథానాత్మక శైలి
97. నన్నయకు పూర్వ కన్నడ భాషలో ఉన్న కావ్యాలు?
    జ. విక్రమార్జున విజయం, గదాయుద్ధం
98. భారతంలో ఏ పద్యంలో నన్నయ తన కవితా గుణాలను వెల్లడించాడు?
    జ. సారమతీం గవీంద్రులు....
99. నన్నయ ఆంధ్రశబ్ద చింతామణి వ్యాకరణం రచించుటవల్ల లభించిన బిరుదు?
    జ. విపులశబ్ద శాసనుడు


**నల్లా నరసింహా మూర్తి**
తెలుగు లెక్చరర్
సెల్: 9247577501




డీఎస్సీ పరీక్షలలో తెలుగు కంటెంట్‌కు ఎంతో ప్రాధాన్యం ఉంది. ముఖ్యంగా ప్రాచీన సాహిత్యం, ఆధునిక సాహిత్యం పూర్తి అవగాహన చేసుకోవాలి. కవులు, కవయిత్రులు వివరాలు, బిరుదులు, రచనల గూర్చి తెలుసుకోవాలి. తెలుగు సాహిత్య ప్రక్రియల్లో విశిష్టమైన నవల, కథ, కథానిక, నాటిక, నాటకం, వచన కవిత్వంపై వివిధ కోణాలలోని ప్రశ్నలు అడుగుతారు. ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకూ తెలుగు పాఠ్యాంశాలపై అవగాహన తప్పనిసరి. ఆధునిక కవిత్వంలో గురజాడ వంటి కవుల గురించి తెలుసుకుందాం...!!

### గురజాడ అప్పారావు : -

1. గురజాడ అపూర్వ నాటక సృష్టి?
   జ. కన్యాశుల్కం
2. నీలగిరి పాటలు రచించినది ఎవరు?
   జ. గురజాడ అప్పారావు
3. తెలుగులో తొలి కథానిక ఏది? రచయిత?
   జ. దిద్దుబాటు గురజాడ అప్పారావు
4. గురజాడ స్వయంగా కూర్చిన ఛందస్సు ఏది?
   జ. ముత్యాల సరము
5. దేశమంటే మట్టికాదోయ్ దేశమంటే మనుషులోయ్.. అన్న కవి ఎవరు?
   జ. గురజాడ
6. ఆధునిక కథా సాహిత్యానికి శ్రీకారం చుట్టిన కవి ఎవరు?
   జ. గురజాడ
7. గురజాడ కవిత్వంలోని పాత్ర ఏది?
   జ. పూర్ణమ్మ
8. వ్యవహారిక భాషలో వెలువడిన తొలి సాంఘిక నాటకం ఏది? కవి ఎవరు?
   జ. కన్యాశులక్కం, గురజాడ
9. అడుగుజాడ గురజాడది... అన్నకవి ఎవరు?
   జ. శ్రీశ్రీ
10. దేశభక్తి గేయంలో గురజాడ ప్రతిపాదించిన ప్రేమ తత్త్వం ఏది?
   జ. విశ్వమానవ ప్రేమ
11. మతం కంటే మానవ ప్రేమ గొప్పదని చాటిన కవి ఎవరు?
   జ. గురజాడ అప్పారావు
12. గ్రీకు కథావస్తువు ఆధారంగా గురజాడ రచించిన కథాకావ్యం ఏది?
   జ. డామన్ సిథియస్
13. గురజాడ మొదటి రచన ఏది?
   జ. సారంగధర ఇంగ్లీషు పద్యాలు
14. సారంగధర పద్యాలు ఏ పత్రికలో ప్రచురితమయ్యాయి?
   జ. ఇండియన్ రిజర్‌అవర్
15. గురజాడను ప్రభావితం చేసిన వ్యక్తి ఎవరు?
   జ. శంభు చంద్ర ముఖర్జీ
16. ప్రాచీన కవితా రీతిలో గురజాడ రచించిన కావ్యం ఏది?
   జ. సుభద్ర
17. ముత్యాల సరాలు గురజాడ ఎప్పుడు రచించాడు?
   జ. 1910 లో
18. సంస్కృత చాటు శ్లోకాలకు అనువాదంగా గురజాడ రచించిన ఖండకావ్యమేది?
   జ. మెరుపులు
19. గురజాడ అసంపూర్ణ పద్యకావ్యం ఏది?
   జ. సుభద్ర
20. కన్యాశుల్కం నాటక రచన ఏ సంవత్సరంలో జరిగింది?
   జ. 1893 లో
21. కన్యాశుల్కం ద్వితీయ ముద్రణ ఏ సంవత్సరంలో జరిగింది?
   జ. 1909 లో
22. బాల్యవివాహాలను ఖండిస్తూ గురజాడ రాసిన గేయమేది?
   జ. పూర్ణమ్మ
23. కన్యకలో గురజాడ నిరసించిన వ్యవస్థ ఏది?

   జ. ముత్యాల సరాల ఛందస్సు

25. ముత్యాల సరాల ఛందస్సు ఏ ఛందో భేదానికి చెందినది?
   జ. మాత్రా ఛందస్సు
26. గురజాడ రచన నీలగిరి పాటలు ఏ పత్రికలో ప్రచురితమయ్యాయి?
   జ. భారతి
27. గురజాడ ప్రభావితం చేసిన ఆంగ్ల కవి ఎవరు?
   జ. వర్డ్స్ వర్త్

## నవయుగ కవి చకవ్రర్తి బిరుదు గల కవి ఎవరు?

28. గురజాడ రచించిన బాలగేయాలు ఏవి?
   జ. మిణుగురులు
29. గురజాడ సృష్టించిన ముత్యాల సరం ఛందస్సు చేపట్టిన వారు ఎవరు?
   జ. శ్రీశ్రీ, రాయప్రోలు, కృష్ణశాస్త్రి

### దేవులపల్లి కృష్ణశాస్త్రి

30. భావకవితా ప్రవక్త ఎవరు?
   జ. దేవులపల్లి కృష్ణశాస్త్రి
31. కృష్ణపక్షాన్ని కృష్ణశాస్త్రి ఎవరికి అంకితం చేశారు?
   జ. పిఠాపురం మహారాజుకి
32. దేవులపల్లి కృష్ణ పక్షానికి సింహావ లోకనం రాసిందెవరు?
   జ. తల్లావఝుల శివశంకర శాస్త్రి
33. ఆకులో ఆకునై.... అనే గేయం ఏ ఛందస్సులో సాగింది?
   జ. మాత్రా ఛందస్సు
34. నవ్విపోవుదురుగాక నాకేటిసిగ్గు... అనేది కృష్ణశాస్త్రి గేయాల్లో ఏ గేయం లోనిది?
   జ. స్వేచ్ఛాగానం
35. వ్యంగ్య విమర్శతో కూడిన కృష్ణశాస్త్రి గేయం ఏది?




   జ. నేను
36. గురజాడపై కృష్ణశాస్త్రి రచించిన స్మృతి కవిత పేరు?
   జ. మహాకవి
37. కృష్ణవక్షంలో కరుణ రసాత్మక గీతం ఏది?
   జ. నావిరుల తోట
38. కృష్ణశాస్త్రి మరణించినప్పుడు షెల్లీమళ్ళీ మరణించాడు, వసంతం వాడిపోయింది, అన్నది ఎవరు?
   జ. శ్రీశ్రీ
39. కృష్ణశాస్త్రి బాధ ప్రపంచానికి బాధ. ప్ర  వు బాధ శ్రీశ్రీ బాధ, అని ఎవరన్నారు?
   జ. చలం
40. దేవులపల్లి వారి ఖండ కావ్యాలు ఏవి?
   జ. కృష్ణపక్షం, ఊర్వశి

### గుర్రం జాషువా

41. గబ్బిలం కావ్యాన్ని ఎవరు రచించారు?
   జ. గుర్రం జాషువా
42. జాషువా పద్యంలో వ్రాసుకొన్న స్వీయ చరిత్ర ఏది?
   జ. నాకథ
43. జాషువా కాలం ఏది?
   జ. 1895 నుంచి 1971 వరకు
44. గుర్రం జాషువా జన్మించింది ఎక్కడ?
   జ. గుంటూరు జిల్లాలోని వినుకొండ
45. జాషువాకు భారత ప్రభుత్వం ఇచ్చిన బిరుదు ఏది?
   జ. పద్మభూషణ
46. జాషువాకు ఆంధ్రవిశ్వవిద్యాలయం ఇచ్చిన బిరుదు ఏది?
   జ. కళాప్రపూర్ణ
47. జాషువా బిరుదులు ఏవి?
   జ. కవికోకిల, నవయుగ కవిచక్రవర్తి
48. జాషువా రచనలు ఏవి?
   జ. గబ్బిలం, పిరదౌసి, ముంతాజ్‌మహల్ క్రీస్తు చరిత్ర
49. క్రీస్తు రచనకు లభించిన బహుమతి ఏది?
   జ. కేంద్ర సాహిత్య అకాడమి బహుమతి
50. నవయుగకవి చక్రవర్తి బిరుదుగల కవి ఎవరు?
   జ. జాషువా
51. గబ్బిలం.. అనే ఖండ కావ్యాన్ని రచించిన కవి ఎవరు?
   జ. జాషువా

### శ్రీరంగం శ్రీనివాసరావు

52. సిరిసిరిమువ్వ.. శతక రచయిత ఎవరు?
   జ. శ్రీశ్రీ
53. శ్రీశ్రీ పూర్తి పేరు ఏమిటి?
   జ. శ్రీరంగం శ్రీనివాసరావు
54. ప్రపంచమొక పద్మవ్యూహం, కవిత్వమొక తీరని దాహం... అన్నకవి ఎవరు?
   జ. శ్రీశ్రీ
55. అగ్గిపుల్లా సబ్బుబిల్లా, కుక్కపిల్లా కాదేదీ కవిత కనర్హం... అన్నకవి ఎవరు?
   జ. శ్రీశ్రీ
56. ఖడ్గసృష్టి.. రచన ఎవరిది?
   జ. శ్రీశ్రీ
57. సిప్రాలి.. ఏ మహాకవి రచన?
   జ. శ్రీశ్రీ
58. శ్రీశ్రీ కవిత్వాన్ని తూచే రాళ్ళు తనదగ్గర లేవన్నది ఎవరు?
   జ. చలం
59. ఆంధ్ర సాహిత్య చరిత్రలో అభ్యుదయ కవితా మహాప్ర స్థాన యుగకర్త శ్రీశ్రీ అని ఎవరన్నారు?
   జ. ఆచార్య జి.వి. సుబ్రహ్మణ్యం
60. శ్రీశ్రీ మహాప్రస్థానం ఎవరికి అంకితమిచ్చాడు?
   జ. కొంపెల్ల జనార్ధనరావుకి
61. అభ్యుదయ కవిత్వానికే మానిఫెస్టోలా అనిపించే శ్రీశ్రీ కవిత ఏది?
   జ. ప్రతిజ్ఞ
62. శ్రీశ్రీ వ్యవహారిక భాషలో రచించిన మొదటి గేయం ఏది?
   జ. జయభేరి
63. శ్రీశ్రీ రచనా పద్ధతి ఎటువంటిది?
   జ. శబ్దాశ్రయం
64. శ్రీశ్రీ కథల సంపుటి ఏది?
   జ. చరమరాత్రి
65. శ్రీశ్రీ బిరుదులు ఏవి?
   జ. అభ్యుదయ సాహిత్య యుగకర్త, మహాకవి
66. ప్రభవ... అనే శ్రీశ్రీ కావ్యానికి పీఠిక రాసిందెవరు?
   జ. పురిపండ అప్పలస్వామి
67. శ్రీశ్రీ చిన్న వయస్సులో రచించిన పద్యనాటకం?
   జ. సావిత్రీ సత్యవంతుడు
68. అడుగు జాడ గురజాడది.... అన్నకవి ఎవరు?
   జ. శ్రీశ్రీ
69. శ్రీశ్రీ కవిత్వానికి పునాది ఏది?
   జ. వ్యధార్త జీవుల యదార్థ దృశ్యం
70. శ్రీశ్రీ రచించిన భావ కవిత్వ గేయం ఏ పేరుతో ప్రచురించబడింది?
   జ. ప్రభవ

### దాశరథి కృష్ణమాచార్య

71. అగ్నిధార.. కవితా సంపుటి రచయిత ఎవరు?
   జ. దాశరథి
72. నిజాం నిరంకుశ పాలనకి వ్యతిరేకంగా ఉద్యమంలో పాల్గొని జైలుకు వెళ్ళిన కవి ఎవరు?
   జ. దాశరథి
73. తెలంగాణ కోటి రతనాల వీణ.. అన్నకవి ఎవరు?
   జ. దాశరథి
74. దాశరథి తిమిరంతో సమరం... కవితా సంపుటికి ఏ పురస్కారం లభించింది?
   జ. కేంద్రసాహిత్య అకాడమీ పురస్కారం
75. దాశరథి పూర్తి పేరు ఏమిటి?
   జ. దాశరథి కృష్ణమాచార్యులు
76. ఎవరి గీతాలను దాశరథి తెలుగులోకి అనువదించారు?
   జ. గాలిబ్ గీతాలను
77. గాలిబ్ గీతాలు ఏ భాషలో వ్రాయబడినది?
   జ. ఉర్దూ
78. దాశరథి గారికి కళాప్రపూర్ణ బిరుదు ఇచ్చినదెవరు?
   జ. ఆంధ్రవిశ్వవిద్యాలయం
79. అమృతాభిషేకం... గ్రంథ రచయిత ఎవరు?
   జ. దాశరథి

నల్లా నరసింహా మూర్తి
తెలుగు లెక్చరర్
సెల్ : 9247577501



COLLECTED BY CHEYUTHA FOUNDATION


ఆధునిక సాహిత్యం 19వ శతాబ్దం నుంచి ప్రారంభమైంది. ఆధునికత అనేది వస్తువులో, రూపంలో, భాషాప్రయోగంలో కనిపిస్తుంది. ఆధునిక సాహిత్యంలోనే విభిన్న ప్రక్రియలు విలసిల్లాయి. ఆధునిక సాహిత్య ఆవిర్భవానికి డా.సి.నారాయణరెడ్డి నాలుగు ముఖ్యమైన కారణాలు తెలిపారు. 1. ఆంగ్లవిద్య 2. సంఘ సంస్కరణ ఉద్యమాలు 3. వాడుక భాషోద్యమం 4. పత్రికల పుట్టుక.

# 'అంపశయ్య' నవల దేనికి చెందుతుంది?




రచయిత
ద్వానా శాస్త్రి
విషయ నిపుణులు


ఆంగ్ల విద్య వల్ల అప్పటి యువకులందరూ ఆంగ్ల సాహిత్యానికి ప్రభావితులయ్యారు. దానితో కొత్త చూపు ఏర్పడింది. దేశమంతటా సంఘ సంస్కరణ ఉద్యమాలు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఇది వస్తు వైవిధ్యానికి, వస్తు వైశిష్ట్యానికి దారి తీసింది. గురజాడ, గిడుగు రామమూర్తి వ్యవహారిక భాషోద్యమం వ్యాప్తి చెందుతోంది. అందువల్ల గ్రాంథిక భాషలో కాకుండా వాడుక భాషలోనే రచనలు చేయాలని నిర్ణయించారు. అచ్చు యంత్రాలు రావడం వల్ల పత్రికలు వెలువడ్డాయి. వీటిలో సాహిత్యానికి రచనలు చేసే అవకాశం లభించింది. పత్రికలు అందరి కోసం కాబట్టి జనం భాషకి ప్రాధాన్యం వచ్చింది. దిన పత్రికల్లో మొట్టమొదట వాడుక భాషను తాపీ ధర్మారావు ప్రవేశపెట్టారు.

ఆధునిక కవిత్వంలో పాశ్చాత్య సాహిత్య ప్రభావంతో వాదాలూ, ధోరణులూ, ఉద్యమాలు వెలువడ్డాయి. పద్య రచన తగ్గి ఆధునిక కవితా రూపాలు ఎక్కువయ్యాయి.

## సామ్యవాదం

దీన్నే మార్క్సిజం, సోషలిజం అంటారు. హెగెల్, కారల్ మార్క్స్‌లు ప్రతిపాదించిన వాదం. మార్క్సిజం అమల్లోకి వస్తే సోషలిజం వస్తుందని చెబుతారు. కమ్యూనిజం కూడా ఇదే చెబుతుంది. మార్క్సిజానికి 'గతి తార్కిక భౌతికవాదం' (డయాలెక్టిక్ మెటీరియలీజ్) ప్రాణం, భౌతిక శక్తులే ముఖ్యం తప్ప, దేవుడు అతీంద్రీయత్వం సమ సమాజానికి పనికి రావంటుంది. మార్క్సిజమ్ ఆత్మ అనేది లేదనీ, మానవుడి మెదడు అన్నింటికీ మూలమని చెబుతుంది. ఆర్థిక శక్తులే చరిత్ర గతిని నిర్ణయిస్తాయి. వర్గ సంఘర్షణ అంతరించాలి. పెట్టుబడిదారీ సమాజం వల్లనే దోపిడీ జరుగుతోంది. 'మార్క్సిస్టు అయిన వాడే అభ్యుదయవాది' అని ప్రవచించేది మార్క్సిజమ్. శ్రీశ్రీ రాసిన మహాప్రస్థానంలో ఈ లక్షణాలు ఎక్కువ. ముఖ్యంగా 'ప్రతిజ్ఞ' అనే కవిత నిండా మార్క్సిజమే కనిపిస్తుంది. దాశరథి, కాళోజీ, అనిసెట్టి లాంటి వారు మార్క్సిస్టు కవులు.



## కాల్పనిక వాదం

ఈ వాదం ముందుగా ఫ్రాన్స్, జర్మనీ దేశాల్లో వ్యాప్తిచెంది ఇంగ్లండ్‌లో విస్తరించింది. కాల్పనికవాదం సంప్రదాయానికి వ్యతిరేకమని కొందరన్నారు. కాల్పనికవాదాన్ని ఆంగ్లంలో 'రొమాంటిసిజమ్' అంటారు. కాల్పనిక కవి తన అనుభూతుల్ని, ఆత్మీయతను వాంఛల్ని వ్యక్తంచేస్తాడు. అంటే కాల్పనిక కవిత్వంలో 'అంతశ్చేతన' ముఖ్యం. ముకురాల రామారెడ్డి కాల్పనికవాద లక్షణాలను ఇలా క్రోడికరించి చెప్పారు.

- ✤ సాహస పాత్రల సంఘటనల వర్ణనలు
- ✤ ప్రేమతత్వం
- ✤ అలౌకికానుభూతి
- ✤ సంప్రదాయ ఉల్లంఘన
- ✤ గత పునరుజ్జీవనం
- ✤ కొత్త అభివ్యక్తి, కల్పనలు
- ✤ మార్మికత
- ✤ ఆత్మాశ్రయత్వానికి ప్రాధాన్యం

కాల్పనికవాద కవులైన వర్డ్స్‌వర్త్, షెల్లీ, కోలరిడ్జ్, బైరన్, కీట్స్ లాంటి వారి ప్రభావంతో రాయప్రోలు, దేవులపల్లి కృష్ణశాస్త్రి, నాయని సుబ్బారావు మొదలైన వారు కవిత్వం రాశారు.

## ప్రతీక వాదం

దీన్ని ఆంగ్లంలో 'సింబాలిజమ్' అన్నారు. ప్రతీకను 'సంకేతర' 'చిహ్నం' అంటారు. ఫ్రాన్స్‌లో ప్రారంభమైన ప్రతీకవాదం తెలుగు కవిత్వాన్ని ఒక మలుపు తిప్పిందన వచ్చు. ప్రతీకవాదం అంటే ఫ్రెంచి కవి బోద్లేర్ గుర్తుకు వస్తాడు.

రాజకీయాలతో సంబంధం లేని వాదమిది. విలక్షణమైన శైలి, కవితా సామగ్రి సమకూర్చుకోవాలి. వెలుతురు జ్ఞానానికి, చీకటి అవిజ్ఞతకి వసంతాన్ని జన్మకి, శిశిర రుతువును మరణానికి ప్రతీకలుగా భావిస్తారు. ప్రతీకలు సమర్థమంతంగా వాడకపోతే 'అస్పష్టత'కి దారితీస్తుంది. వేదాలలో, ఉపనిషత్తులలో కూడా ప్రతీకలు ఉన్నాయంటారు. ఆంగ్ల కవుల్లో ఎజ్రాపౌండ్, టి.ఎస్.ఇలియట్‌లు ప్రతీకవాద కవులుగా గుర్తింపు పొందారు. తెలుగు కవిత్వంలో ప్రతీక కవిత్వం అనగానే ముందుగా ఆరుద్ర రాసిన 'త్వమేవాహం' గుర్తుకువస్తుంది. అయితే ప్రతీకవాదం ఒక ఉద్యమం కాలేకపోయింది.

## భావచిత్ర వాదం

దీన్ని పదచిత్రం అని కూడా అంటారు. ఆంగ్లంలో 'ఇమేజిజమ్'గా ప్రసిద్ధికెక్కింది. ఇది కాల్పనిక వాదాన్ని అంగీకరించదు. భావ చిత్రం కూడా ఊహాత్మకమైందే. శబ్దాల ద్వారా బొమ్మ కట్టించడం భావచిత్ర వాదం. కొందరు అమూర్త స్థితి నుంచి మూర్త స్థితికి ఉన్న మార్పు భావ చిత్రంగా పేర్కొన్నారు. భావ చిత్రాలను కూడా అస్తవ్యస్తంగా ప్రయోగిస్తే ఆ కవిత్వం వికృతమై అనాదరణకు గురవుతుంది. గుంటూరు శేషేంద్ర శర్మ, ఇస్మాయిల్, సినారె, అజంతా లాంటి మొదటి తరం కవులపై భావచిత్ర ప్రభావం ఎక్కువ.

## అధివాస్తవిక వాదం

ఆంద్రి బ్రిటన్ ఈ వాద ప్రారంభకుడని చెబుతారు. సిగ్మండ్ ఫ్రాయిడ్ 'మనోవిశ్లేషణ శాస్త్రం' ప్రభావం అధివాస్తవికతా వాదం (సర్రియలిజమ్) పై ఎక్కువ. అధివాస్తవికతావాదం ప్రతీకవాదానికి దగ్గరగా ఉంటుంది. యథేచ్ఛగా రాయడం, అవ్యక్తప్రేలాపన, లైంగికప్రవృత్తి ప్రస్తావనలు ఇందులో కనిపిస్తాయి. తెలుగు కవిత్వలో శ్రీశ్రీ, శ్రీరంగం నారాయణబాబు, పఠాభి కవులపై తప్ప అధివాస్తవికత ప్రభావం పెద్దగా కనిపించదు. 'ఇది కేవలం ప్రయోగవాదంగానే మిగిలింది' అన్న నగ్నముని మాటల్లో నిజం ఉంది. శ్రీశ్రీ అధివాస్తవిక కవిత ఇది...

'కాకికేమి తెలుసు సైకోఎనాలిసిస్
ఆటవెలది ద్విపద కత్తగారు
5, 3, 2 ఆముక్త మాల్యద
విశ్వదాభిరామ వినురవేమ!'

చాలామంది దీన్ని వ్యతిరేకిస్తూ అర్థంపర్థం లేని వాదంగా నిరసించారు.

## చైతన్య స్రవంతి ధోరణి

'స్ట్రీమ్ ఆఫ్ కాన్షస్‌నెస్' అన్న ఫ్రాయిడ్ మాటకి తెలుగులో 'చైతన్య స్రవంతి'గా స్థిరపడింది. జేమ్స్ జాయిస్ ఈ రచనా శిల్పాన్ని పెంచి పోషించాడు. ఆయా పాత్రల అంతరంగానికి ఇందులో ప్రాధాన్యం ఎక్కువ, సభ్య ప్రపంచం అంగీకరించని కోరికలు, ఆలోచనలు, లైంగిక వాంఛలు 'సుప్త చేతన'లో ఉంటాయి. వీటిని నిస్సంకోచంగా బయట పెట్టే రచనా పద్ధతి చైతన్య స్రవంతి. ఇది పాఠకుడిని కొంత అసహనానికి దారితీసి ఇబ్బంది పెడుతుంది. చైతన్య స్రవంతిని అర్థం చేసుకోవాలంటే పాఠకుడు మెదడుకి పనిపెట్టాలి. శ్రీశ్రీ రాసిన 'ఒసే, తువ్వాలందుకో' కథలో నవీన్ రాసిన 'అంపశయ్య' నవలలో, రావిశాస్త్రి రాసిన 'అల్పజీవి'లో ఈ చైతన్య స్రవంతి ధోరణి భాగాలు ఎక్కువ. ఇదొక పిచ్చి అనుకుని పాఠకులు ఈ ధోరణిని అంతగా ఆమోదించలేకపోయారు. చైతన్య స్రవంతి ధోరణితో రాసిన రచనలో రచయిత కనిపించడు. వడ్డెర చండీదాస్ నవలలు కూడా ఈ కోవకే చెందుతాయి.

## మానవతా వాదం (హ్యూమనిజం)

'మానవుడే అన్నిటికీ ప్రమాణం' అంటుంది మానవతావాదం. ఈ వాదంలోని ముఖ్యాంశాలు.



- ✤ మానవ జీవితం పవిత్రమైంది.
- ✤ వ్యక్తి స్వాతంత్ర్యమే ముఖ్యం.
- ✤ భౌతిక సుఖాలు కోరే, అనుభవించే హక్కు అందరికీ ఉంది.
- ✤ మానవ ప్రవృత్తి ఉత్కృష్టమైంది.
- ✤ మానవులంతా ఒక్కటే.

విగ్రహారాధన, కులమత భేదాల కంటే మానవత్వం ముఖ్యమనీ, వ్యక్తి, సమాజానికి బలికాకుడదనీ మానవతావాదం లక్ష్యం. మానవ సంక్షేమమే రచనా దృక్పథం అవ్వాలి. కందుకూరి వీరేశలింగం, రవీంద్రనాథ్ ఠాగూర్, గురజాడ మానవతా కవులే. గురజాడ రాసిన 'మనిషి' కవిత మానవతా వాదానికి చెందిందే. మధురాంతకం రాజారాం, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి, బలివాడ కాంతారావు, రావూరి భరద్వాజ మొదలైన వారి రచనల్లో మానవతావాద స్పృహ ఎక్కువ.

అభ్యుదయ, హేతువాద, విప్లవ వాదాలు మానవతా వాదానికి చెందినవే కావడం వల్ల ఇది ప్రత్యేక ఉద్యమ రూపం కాలేకపోయింది.

## అనుభూతి వాదం

అనుభూతికి ప్రాధాన్యం ఉండేది అనుభూతివాదం. అనుభూతి స్పర్శ మానవుడికి ముఖ్యం అంటుంది ఈ వాదం. రాజకీయ ధోరణులకి ఇందులో అవకాశం ఉండదు. దీన్ని కొందరు వ్యక్తి వాదమనీ, శ్రద్ధ కళావాదమనీ అన్నారు. బాలగంగాధరతిలక్ రాసిన 'అమృతం కురిసిన రాత్రి', ఇస్మాయిల్ 'చిలుకలు వాలిన చెట్టు', వేగుంట మోహన ప్రసాద్ (మో) రాసిన 'చితి - చింత', శ్రీకాంతశర్మ రచన 'అనుభూతి గీతాలు' శేషేంద్రశర్మ 'శేషజ్యోత్స్న'లను అనుభూతి కావ్యాలుగా చెబుతారు. అనుభూతి వాదంలో 'అంతర్ముఖత్వం' ఉంటుందని నందిని సిధారెడ్డి అన్నారు.

## హేతువాదం



ఇది సంఘ సంస్కరణ కోసం కొంత ఉపయోగపడింది. కానీ కవిత్వంపై అంతగా ప్రభావం చూపించలేదు. దేకార్త్, వీబ్రిజ్ లాంటి పాశ్చాత్యులు దీన్ని ఒక వాదంగా స్థిరపరచాలని ప్రయత్నించి విఫలమయ్యారు. హేతువాదాన్ని 'రేషనలిజమ్' అంటారు. హేతువాదం యథార్థమైన జ్ఞాన సంపాదనకు దారితీస్తుందని మానవుడే తన జీవితానికి కేంద్ర బిందువని అతీంద్రియ శక్తులు లేవనీ హేతువాదం చెబుతుంది. అంటే మూఢనమ్మకాలను ప్రశ్నిస్తుంది. బ్రహ్మ సమాజం కూడా చాలా వరకు హేతువాదం అవసరమంటుంది. ఎం.ఎన్.రాయ్ 'రాడికల్ హ్యూమనిజం' అంటూ మానవతా హేతువాదాన్ని ప్రచారంలోకి తీసుకువచ్చాడు. తెలుగులో హేతువాదానికి మూలపురుషుడిగా, హేతువాద కవిగా త్రిపురనేని రామస్వామి సుప్రసిద్ధులు. వీరి 'శంబుకవధ' హేతువాద రచనే. నార్ల వెంకటేశ్వరరావు రాసిన 'జాబాలి' చలం 'సావిత్రి', ముద్దుకృష్ణ రాసిన 'అశోకవనం' హేతువాదానికి సంబంధించినవే. నేటి కవిత్వంలో హేతువాద ఛాయలు కనిపించినా ప్రభావిత ఉద్యమం కాలేకపోయింది.

## అభ్యాస ప్రశ్నలు

**1.** వాడుక భాషను పత్రికలో మొదట ప్రవేశపెట్టింది ఎవరు?
1) గిడుగు రామమూర్తి  2) తాపీ ధర్మారావు
3) నార్ల వెంకటేశ్వరరావు  4) గురజాడ

**2.** కాల్పనిక కవి అంటే ఎవరు?
1) తన అనుభూతుల్ని వ్యక్తం చేస్తాడు
2) సమాజంపై దుమ్మెత్తి పోస్తాడు
3) పద్యాన్ని నిరసిస్తాడు
4) అన్నీ

**3.** తెలుగులో కాల్పనిక కవి ఎవరు?
1) రాయప్రోలు  2) దేవులపల్లి
3) నాయని సుబ్బారావు  4) అందరూ

**4.** అస్పష్టత ఎందులో ఎక్కువ కనిపిస్తుంది?
1) సామ్యవాదం  2) మానవతావాదం
3) అధివాస్తవికతా వాదం  4) భక్తివాదం

**5.** 'త్వమేవాహం' కావ్యం దేనికి చెందింది?
1) ప్రతీకవాదం  2) కాల్పనికవాదం
3) మార్క్సిజం  4) అనుభూతివాదం

**6.** శిశిర రుతువు దేనికి ప్రతీక?
1) జననం  2) మరణం
3) ఆశ  4) అజ్ఞానం

**7.** 'సర్రియలిజమ్' అంటే ఏమిటి?
1) భావవాదం  2) ప్రతీకవాదం
3) అధివాస్తవికతా వాదం  4) ఏదీకాదు

**8.** 'కేవలం ప్రయోగవాదంగానే మిగిలింది' అని నగ్నముని దేని గురించి అన్నారు?
1) హేతువాదం  2) ప్రతీకవాదం
3) మార్క్సిజం  4) అధివాస్తవికతా వాదం

**9.** కిందివాటిలో హేతువాద రచన ఏది?
1) జాబాలి  2) శంబుకవధ
3) అశోకవనం  4) అన్నీ

**10.** 'అంపశయ్య' నవల దేనికి చెందుతుంది?
1) చైతన్య స్రవంతి
2) హేతువాదం
3) మానవతావాదం
4) ప్రతీకవాదం

**11.** శ్రీశ్రీ ఏ రచన చైతన్య స్రవంతికి చెందుతుంది?
1) మహాప్రస్థానం  2) మరో ప్రస్థానం
3) ఒసే తువ్వాలందుకో  4) ఏదీకాదు

**12.** 'మో' అని ఏ కవికి పేరు?
1) వేగుంట మోహన ప్రసాద్  2) మోజెస్
3) గద్దర్  4) ఆరుద్ర

**13.** గతి తార్కిక భౌతికవాదం ఏ వాదం లోది?
1) మానవతావాదం  2) మార్క్సిజమ్
3) సర్రియలిజం  4) ఏదీకాదు

**14.** 'మహాప్రస్థానం'లో ఏ కవిత మార్క్సిజానికి దర్పణం?
1) జయభేరి  2) బుక్కులు
3) ప్రతిజ్ఞ  4) ఉన్మాది

**15.** మానవతావాద లక్ష్యం ఏమిటి?
1) వ్యక్తి స్వాతంత్ర్యం ముఖ్యం
2) మానవ జీవితం ఉత్కృష్టమైంది
3) విగ్రహారాధన నిరసన
4) అన్నీ

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1–2 | 4–3 | 7–3 | 10–1 | 13–2 |
| 2–1 | 5–1 | 8–4 | 11–3 | 14–3 |
| 3–4 | 6–2 | 9–4 | 12–1 | 15–4 |

# తెలుగులో గజల్ ప్రక్రియకు ఆద్యుడు

**టీఆర్టీ ఎస్జీటీ ప్రిపరేషన్‌లో భాగంగా తెలుగులో దృష్టిసారించాల్సిన ప్రధాన అంశాల్లో ఒకటి కవులు - రచనలు - అవార్డులు. ఇందులోంచి కొన్ని ప్రశ్నలు అడిగే అవకాశం ఉంది. కాబట్టి పాఠ్యపుస్తకాలతో పాటు ఆయా కవుల గురించి సమగ్ర సమాచారాన్ని అందించే ఇతర గ్రంథాలను చదవడం కూడా ప్రయోజనం. ప్రస్తుతం వాచకాల ఆధారంగా ముఖ్యమైన ఆధునిక కవుల గురించి తెలుసుకుందాం..**

## దాశరథి కృష్ణమాచార్యులు



'నా తెలంగాణ, కోటి రతనాల వీణ' అని గర్జించిన 'అభ్యుదయ కవి' దాశరథి కృష్ణమాచార్యులు. ఆనాటి పాలకులకు వ్యతిరేకంగా జరిగిన ప్రజా పోరాటాల్లో ప్రజలను చైతన్యవంతం చేసిన ఉద్యమ కవి. ఈయన వరంగల్ జిల్లా చిన గూడూరు (ప్రస్తుత మహబూబాబాద్)కు చెందిన వారు. 1925 జూలై 22న జన్మించారు. 1987 నవంబరు 5న మరణించారు. దాశరథికి 'అభ్యుదయ కవి చక్రవర్తి', 'కవి సింహ' అనే బిరుదులు ఉన్నాయి. ఈయన తెలుగులో గజల్ ప్రక్రియకు ఆద్యుడు. దాశరథి కృష్ణమాచార్యులు 1952లో తెలంగాణ రచయితల సంఘాన్ని స్థాపించారు. ఇందులో వట్టికోట ఆళ్వారు స్వామి, బిరుదురాజ రామరాజు, సింగిరెడ్డి నారాయణ రెడ్డి సభ్యులుగా ఉన్నారు. తన అగ్నిధార రచనను తనతోపాటు జైలు జీవితం అనుభవించిన వట్టికోట ఆళ్వార్ స్వామికి అంకితమిచ్చారు. 1977 నుంచి కొంతకాలం పాటు ఆంధ్రప్రదేశ్ ఆస్థానకవిగా పని చేశారు.

టార్గెట్ టీఆర్టీ

### రచనలు

- అగ్నిధార
- రుద్రవీణ
- పునర్నవం
- కవితా పుష్పకం
- తిమిరంతో సమరం
- గాలిబ్ గీతాలు
- అమృతాభిషేకం
- మహాంధ్రోదయం
- ఆలోచనాలోచనలు
- యాత్రాస్మృతి (స్వీయ చరిత్ర)

### అవార్డులు

- కవితా పుష్పకానికి 1967లో రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.
- తిమిరంతో సమరానికి 1974లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.
- ఈయనను ఆంధ్ర విశ్వవిద్యాలయం కళా ప్రపూర్ణ బిరుదుతో సత్కరించింది.

## దాశరథి రంగాచార్యులు



దాశరథి కృష్ణమాచార్యుల సోదరుడే దాశరథి రంగాచార్యులు. ఈయన రామాయణ, భారత, భాగవతాలను సరళ వచనంలోకి అనువదించి అభినవ వ్యాసుడనే బిరుదు పొందారు. దాశరథి రంగాచార్యులు 1928 ఆగస్టు 24న జన్మించారు. 2015 జూన్ 8న మరణించారు.

### రచనలు

- చిల్లర దేవుళ్లు
- మోదుగుపూలు
- జనపదం
- మాయా జలతారు
- రానున్నది ఏది నిజం?
- అమృతంగమయ
- శరతల్పం
- జీవనయానం (ఆత్మకథ)

### ఇతర విశేషాలు

- దాశరథి రచనలన్నీ తెలంగాణ జన జీవనం, రైతాంగ పోరాటం వంటి అంశాల నేపథ్యంలో ఉంటాయి.
- ఈయన రాసిన చిల్లర దేవుళ్లు నవల తొలి తెలంగాణ మాండలిక నవలగా ప్రసిద్ధి పొందింది. ఈ నవలకు రాష్ట్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

## సింగిరెడ్డి నారాయణ రెడ్డి



సినారెగా ఈయన ప్రసిద్ధి. నారాయణ రెడ్డి రచించిన విశ్వంభరకు 1988లో జ్ఞానపీఠ్ అవార్డును లభించింది. ఈయన 1931 జూలై 29న జన్మించారు. 2017 జూన్ 12న మరణించారు. తెలుగులో గజల్ ప్రక్రియకు ఆద్యుడు దాశరథి అయితే ఈ ప్రక్రియకు ప్రతినిధి సి. నారాయణ రెడ్డి. ఈ ప్రక్రియలో పల్లవిని మత్లా, అని చివరి చరణాన్ని మక్తా అని, కవి నామ ముద్రను తఖల్లస్ అని అంటారు.

### రచనలు

- నాగార్జున సాగరం
- కర్పూర వసంతరాయలు
- మధ్య తరగతి మందహాసం
- ప్రపంచ పదులు
- మట్టి - మనిషి - ఆకాశం

**నాటికలు:** నవ్వని పువ్వు, అజంతా సుందరి

**ఖండ కావ్యాలు:** జలపాతం, దివ్వెల మువ్వలు

**సమగ్ర వచన కావ్యం:** విశ్వంభర

**పరిశోధనా గ్రంథం:**

- ఆధునికాంధ్ర కవిత్వం
- సంప్రదాయాలు
- ప్రయోగాలు

## కాళోజీ నారాయణరావు



ప్రజాకవిగా పేరు పొందిన కాళోజీ అసలు పేరు రఘువీర్. ఈయన వరంగల్ జిల్లా మడికొండలో 1914 సెప్టెంబరు 9న జన్మించారు. 2002 నవంబరు 13న మరణించారు. 'అక్షర రూపం దాల్చిన ఒక్క సిరా చుక్క లక్ష మెదళ్లకు కదలిక, 'అన్ని భాషలు నేర్చి ఆంధ్రంబు రాదంటు సకలించు ఆంధ్రుడా చావవెందుకురా' అంటూ ప్రజల అభిమానాన్ని పొందారు. కాళోజీ జయంతి రోజైన సెప్టెంబరు 9ని తెలంగాణ మాండలిక భాషా దినోత్సవంగా ప్రభుత్వం ప్రకటించింది.

### రచనలు

- నా గొడవ (కవితా సంపుటి)
- ఇది నా గొడవ (ఆత్మ కథ)
- అణా కథలు
- కాళోజీ కథలు
- తెలంగాణ ఉద్యమ కవితలు

## సామల సదాశివ

బహుభాషా పండితుడైన సామల సదాశివ ఉర్దూ, పార్శీ, హిందీ, మరాఠీ భాషల నుంచి అనేక రచనలను తెలుగులోకి అనువదించారు. సామల సదాశివ రచించిన స్వరలయలు అనే రచనకు 2011లో కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.

### రచనలు

- ఉర్దూ సాహిత్య చరిత్ర
- అమ్జద్ రుబాయీలు
- మలయ మారుతాలు
- సంగీత శిఖరాలు
- స్వర లయలు
- యాది (ఆత్మకథ)


సారిపల్లి గౌరీ శంకర్



# మెరుగైన మార్కులకు

# తెలుగు తోడ్పాటు




టార్గెట్ టీఆర్‌టీ

టీచర్స్ రిక్రూట్‌మెంట్ టెస్ట్ (టిఆర్‌టి)లో భాగంగా నిర్వహించే ఎస్‌జిటి (సెకండరీ గ్రేడ్ టీచర్స్) పరీక్షలో తెలుగు విభాగం ముఖ్యమైంది. ఇందులో కవులు - కావ్యాలు - రచయితలు - రచనలు (వాచకాల ఆధారంగా) అనే అంశం నుంచి ఎక్కువ ప్రశ్నలు వచ్చే అవకాశ ఉంది.

## పాల్కురికి సోమనాథుడు

పన్నెండో శతాబ్దానికి ఛెందిన పాల్కురికి సోమనాథుడు దేశికవితోద్యమకారుడిగా, ప్రథమాంధ్ర విప్లవ కవిగా ప్రసిద్ధి పొందారు. ఇతన్ని తెలంగాణ ఆదికవిగా పరిగణిస్తారు. సంస్కృతాంధ్ర కన్నడ భాషల్లో పండితుడైన పాల్కురికి సోమనాథుడు సుమారు 30 రచనలు చేశారు.

### సోమనాథుని రచనలు

**పద్య కృతులు**

- అనుభవ సారం
- చతుర్వేద సారం
- చెన్నమల్లు సీసాలు
- వృషాధిప శతకం

**ద్విపద రచనలు**

- బసవ పురాణం
- పండితారాధ్య చరిత్ర

**సంస్కృత రచనలు**

- త్రివిధ లింగాష్టకం
- బసవోదహరణం

**కన్నడ రచనలు**

- బసవ రగడ
- చెన్న బసవ రగడ
- శరణు బసవ రగడ

**ఇతర విశేషాలు**

- పాల్కురికి సోమనాథుడు ఓరుగల్లు సమీపాన పాలకుర్తి అనే గ్రామంలో జన్మించారు.

**తల్లి దండ్రులు:** శ్రియాదేవి, విష్ణురామి దేవుడు.

**తొలి రచన:** అనుభవ సారం

- ఇతడు రచించిన వృషాధిప శతకం పూర్తిగా శతక లక్షణాలతో వచ్చిన తొలి తెలుగు శతకం. సంస్కృత, తెలుగు పదాల కలయికతో కూడిన 'మణి ప్రవాళ శైలి'ని ఈ రచనలో ఉపయోగించారు.
- సోమన రచనల్లో 'బసవ పురాణాన్ని' గొప్పదిగా చెబుతారు. ఇందులో దేశి కవిత అయిన ద్విపదకు పట్టాభిషేకం చేసిన కవిగా ప్రసిద్ధి పొందారు. ద్విపద అంటే రెండు పాదాలతో ఉందని అర్థం. పాడుకోవడానికి వీలుగా ప్రాస నియమంతో ఉంటుంది. ప్రాస నియమం లేని ద్విపదను మంజరీ ద్విపద అంటారు.
- బసవ పురాణంలో 75 మంది శైవ భక్తుల కథలు ఏడు అశ్వాసాలుగా విభజితమై ఉన్నాయి.
- బండారి బసవన్న అనే పాఠ్యభాగాన్ని బసవ పురాణంలోని తృతీయాశ్వాసం నుంచి గ్రహించారు.

## మారన

మారన ఓరుగల్లు ప్రాంతానికి చెందినవాడని ఎక్కువమంది భావిస్తుంటారు. ఇతడు జన్మించిన ప్రాంతానికి సంబంధించి సరైన ఆధారాలు లేనప్పటికీ ప్రముఖ కవి ఆరుద్ర మాత్రం మారన తెలంగాణ ప్రాంతంలోని గోదావరి తీరానికి చెందినవాడనే అభిప్రాయాన్ని వెలిబుచ్చారు.

- మారన, తిక్కనకు శిష్యుడు
- ఇతడి గొప్ప రచన 'మార్కండేయ పురాణం'. అష్టాదశ పురాణాల్లో తెలుగులోకి అనువదించిన తొలి పురాణంగా ఇది గుర్తింపు పొందింది.
- మారన మార్కండేయ పురాణాన్ని కాకతీయ ప్రభువైన ప్రతాపరుద్రుని సేనాని నాగయ గన్నడికి అంకితమిచ్చారు.
- ఎనిమిది అశ్వాసాలతో కూడిన ఈ చంపూ కావ్యంలో సుమారు 2547 పద్య గద్యాలు ఉన్నాయి.

| బసవ పురాణం | మార్కండేయ పురాణం |
|---|---|
| కవి పాల్కురికి సోమనాథుడు (12వ శతాబ్ది) | మారన (13వ శతాబ్ది) |
| తొలి తెలుగు దేశి పురాణం | తొలి తెలుగు మార్గ పురాణం |
| 7 అశ్వాసాల ద్విపద రచన | 8 అశ్వాసాల చంపూ కావ్యం |
| కన్నడ పురాణం లక్షణం | సంస్కృత పురాణం లక్షణం |

## బమ్మెర పోతన

పదిహేనో శతాబ్దానికి చెందిన బమ్మెర పోతన ఓరుగల్లు సమీపంలోని బమ్మెర గ్రామంలో జన్మించారు.

- పోతన తల్లి దండ్రులు లక్కమాంబ, కేశన
- పోతన సహజకవి, సహజ పండితుడిగా పేరు పొందారు

**రచనలు**

- వీరభద్ర విజయం
- భోగినీ దండకం
- భాగవతం
- నారాయణ శతకం

- పోతన తొలి రచన వీరభద్ర విజయం. కాగా గొప్ప రచనగా 'భాగవతం' పేరు తెచ్చింది.
- వేదవ్యాసుడు రచించిన అష్టాదశ పురాణాల వరుసలో అయిదవదిగా పేరుగాంచిన భాగవతాన్ని పోతన తెలుగులోకి అనువదించారు. భాగవతంలోని భాగాలను స్కంధాలు అంటారు. భాగవతంలో మొత్తం పన్నెండు స్కంధాలు ఉన్నాయి. వీటిని మన పండితులు రుచికరమైన చెరకు గడతో పోల్చారు.
- పోతన రాసిన భాగవత స్కంధాల్లో కొన్ని నష్టమవడంతో పంచమ స్కంధాన్ని గంగన, షష్ఠీ స్కంధాన్ని సింగన, ఏకాదశ ద్వాదశ స్కంధాలను వెలగందల నారయ తిరిగి రాశారు.
- పోతన రచించిన దశమ స్కంధంలో శ్రీకృష్ణుని బాల్య క్రీడలను వర్ణించారు. ఈ పాఠ్యభాగాన్ని పోతన రాసిన భాగవత అష్టమ స్కంధంలోని వామనావతార ఘట్టం నుంచి గ్రహించారు.




గౌరీ శంకర్


---

# చిన్నవాటికే కుంగిపోతున్నారా?



రమ్య సాఫ్ట్‌వేర్ ఉద్యోగిని. ప్రాజెక్టు ఏదైనా తన దైన ముద్ర వేసేది. రెండు నెలల్లో మేనేజర్ అయ్యే అవకాశమూ ఉంది. కానీ ఈ మధ్య ఒక ప్రాజెక్టు టెస్టింగ్‌లో ఫెయిలైంది. దాని ప్రభావం తన పదోన్నతిపై పడింది. అప్పటి నుంచి ఏం చేయాలన్నా తడబడుతోంది. ఒకే విషయాన్ని పదేపదే చెక్ చేస్తోంది. చిన్న విషయాలకే తోటి ఉద్యోగుల్ని కసురుకుంటోంది.

మనలో చాలామందికి వృత్తి, వ్యక్తిగత జీవితాల్లో ఇలాంటి పరిస్థితులు ఎదురయ్యే ఉంటాయి. ఎందుకు ఇలా అవుతుందో ఎప్పుడైనా ఆలోచించారా? దీన్నే 'లో సెల్ఫ్ ఎస్టీమ్' అంటున్నారు నిపుణులు. 85శాతం మంది మహిళలు దీంతో బాధపడుతున్నారట. ఇదే ఎక్కువైతే డిప్రెషన్‌కూ దారితీస్తుందట. ప్రారంభదశలోనే దీన్ని గుర్తించి జాగ్రత్తలు తీసుకోవచ్చంటున్నారు. ఎలాగంటే...

- లో సెల్ఫ్ ఎస్టీమ్ ఉన్నవారు తమని తాము నమ్మరు. ఏ పని చేసినా వారి వల్ల తప్పు జరుగుతుంది.. అనే ఆపరాధ భావంతో ఉంటారు. దీన్ని అధిగమించడానికి మనం ఉన్న పరిస్థితిని పక్కవారితో పంచుకోవాలి. వాళ్లిచ్చే సలహాలు, సూచనలు పాటించాలి.
- ఇతరులతో పోల్చుకుంటూ చులకన చేసుకోవడం దీనికి ఉండే మరో లక్షణం. దానివల్ల చిన్న వాటికే కుంగిపోయి, ఆత్మన్యూనతతో సతమతమవుతుంటారు. అలాంటప్పుడు మనం సాధించిన చిన్నా, పెద్ద విజయాలన్నింటినీ ఒకచోట రాసుకుని చదువుకుంటే విశ్వాసం పెరుగుతుంది.
- అప్పటి వరకూ ధైర్యంగా, స్వతంత్రంగా వ్యవహరించిన వారు కూడా.. మనవల్లేం కాదు, ఎవర్నైనా చెప్పి చేయించుకోవాలన్న నిస్సహాయ స్థితిలోకి చేరుకుంటారు. అప్పుడు... చేయాల్సిన పని కష్టమైనా, రాకపోయినా ఎవరిపైనా ఆధారపడకుండా మనమే పూర్తిచేసి, ఎలా అయిందో. తెలుసుకోవడానికి మాత్రం సలహాలు తీసుకోవాలి.

ఇలాచేస్తే ఉన్న పరిస్థితి నుంచి బయటపడటమే కాదు... రాబోయే సమస్యల్ని ఎదుర్కొనే ఆత్మవిశ్వాసమూ వస్తుందని చెబుతున్నారు నిపుణులు. అయితే ఇవేవీ సాధ్యం కావడం లేదు అనుకున్నప్పుడు మాత్రం సంబంధిత వైద్యుల్ని తప్పక కలవాలి.

# ప్రమాణాల సాధనకు ప్రామాణిక మార్గం!

మనం చేసే ప్రతి పనికీ ఒక ప్రయోజనాన్ని ఆశిస్తాం. అలాగే పాఠ్యపుస్తకాన్ని బోధించడంలో కూడా ఒక ప్రయోజనాన్ని ఆశించాలి. అదే విద్యా ప్రమాణాల సాధన. టెట్ కమ్ టీఆర్‌టీ అభ్యర్థులు పాఠ్యపుస్తకాలు ఏడు రకాల విద్యా ప్రమాణాల సాధనకు ఏ విధంగా తోడ్పడతాయో తెలుసుకోవాలి. అలాగే అభ్యాస ప్రశ్నలను అధ్యయనం చేయాలి. ఇవి మార్కుల సాధనలో వారికి చాలా ఉపయోగపడతాయి.



**టెట్ కమ్ టీఆర్‌టీ ప్రత్యేకం**

**తెలుగు మెథడ్స్**

### భాషా సామర్థ్యాలు - విద్యా ప్రమాణాలు

- పాఠ్య పుస్తకాలు 7 రకాల విద్యా ప్రమాణాల సాధనకు తయారు కావాలి.

పాఠ్య పుస్తకాల్లోని వివిధ అభ్యాసాలు నిర్వహణ విధానం:

**1. వినడం – ఆలోచించడం, ప్రతిస్పందించడం**

- ఉన్ముఖీకరణ చిత్రాలను చూసి, ఆలోచింపజేసి మాట్లాడింపజేసేలా ఉండాలి.
- పిల్లల ఊహలు, ఆలోచనలు, సృజనాత్మకతకు పదును పెట్టే ప్రశ్నలుండాలి.
- సొంత అభిప్రాయాలు ప్రకటించే అవకాశం ఉండాలి.
- పరిశీలనకు, విశ్లేషణకు తావు కల్పించాలి.




రచయిత

సూరె శ్రీనివాసులు

విషయ నిపుణులు


**2. చదవడం – రాయడం**

- ఈ సామర్థ్యం కోసం ఇచ్చే అభ్యాసాల స్వభావం కింది విధంగా ఉండాలి.
- చదివి అర్థం చేసుకున్న విషయాన్ని వాగ్రూపంగా, లిఖితరూపంగా వ్యక్తీకరించగలిగే ప్రశ్నలు.
- చదివిన అంశంపై స్పందించగలగాలి
- చదివిన విషయాన్ని విశ్లేషించగలగాలి

ఈ అభ్యాసంలో 3 రకాల ప్రశ్నలు అడుగుతారు.

**మొదటి రకం:** పాఠ్యాంశం చదివి, జవాబులు రాసే విధంగా ఉండేవి.

ఉదా: పద్యంలో ప్రాస పదాలను గుర్తించండి.

**రెండో రకం:** విద్యార్థులకు పాఠ్యాంశంపై స్థూలంగా అవగాహన కలిగిందా లేదా అనే విషయం తెలుసుకోవడానికి వీలున్న ప్రశ్నలు.

ఉదా: కింది వాక్యాలు ఎవరు ఎవరి అనుమతితో అన్నారో తెలపండి.

**మూడో రకం:** విద్యార్థులకు పాఠ్యాంశాలపై పూర్తి అవగాహన కలిగిందో లేదో తెలుసుకోవడానికి తోడ్పడేవి.

ఉదా: ఇంద్రియ జ్ఞానానికి పరిమితం కాకపోవడం వల్ల ఏం జరిగింది?

**3. స్వీయ రచన**

ఈ సామర్థ్యంలో ఇచ్చే అభ్యాసాల స్వభావం:

- పాఠ్య భాగ రచయిత ఉద్దేశం ఏమిటో రాయగలగాలి.
- కవి హృదయాన్ని అర్థం చేసుకున్న విధానాన్ని రాయగలగాలి.
- పాఠానికి, శీర్షికకు ఉన్న సంబంధాన్ని రాయగలగాలి.
- పాఠం సారాంశాన్ని సొంత మాటల్లో చెప్పగలగాలి.

**4. పదజాలం**

- పాఠంలోని ప్రకృతి - వికృతి పదాలను గుర్తించడం.
- పాఠంలోని జాతీయాలను గుర్తించడం.
- అపరిచిత పదాలకు నిఘంటువు ద్వారా అర్థాలను తెలుసుకోవడం.
- స్వయం అధ్యయనం ద్వారా పదాలకు అర్థాలను గ్రహించడం.
- జంట పదాలను వెతికి రాయడం
- ప్రాస పదాలను కనిపెట్టి రాయడం.
- సమానార్థక పదాలను తెలుసుకోవడం
- నానార్థాలను రాయడం
- వ్యతిరేకార్థక పదాలను రాయడం
- శబ్ద పల్లవాలను గుర్తించడం
- ఇతర భాషా పదాలను ...

**5. సృజనాత్మకత**

- పిల్లలు తమంత తాముగా కథలు అల్లడం, కథలను పొడిగించడం.
- గేయాలు కూర్చడం, పొడిగించడం.
- స్వీయ అనుభవాలను సృజనాత్మకంగా వ్యక్తపరచడం.
- తెలిసిన, చూసిన, విన్న, చదివిన అంశాన్ని వర్ణించి చెప్పడం.
- పాత్ర పోషణ, ఏకపాత్రాభినయం చేయడం.
- లేఖలు, ప్రతి లేఖలు రాయడం
- సంభాషణలు రాయడం, నాటకీకరణం చేయడం.
- తనను గురించి తాను (ఆత్మకథలు) రాయడం.
- దరఖాస్తులు, నివేదికలు, నినాదాలు రాయడం.
- సూచిత అంశానికి అనుగుణంగా భావాత్మక చిత్రాలు గీయడం.

**6. ప్రశంస**

- ఇతర భాషల్లోని దేశభక్తి గేయాలను పాడటం.
- మంచి లక్షణాలను గురించి చెప్పమనడం - అభినందించడం.
- పాఠంలో నచ్చిన అంశాన్ని వివరించమని, ఎందుకు నచ్చిందో వివరించమనడం.
- ఇతర భాషల్లోని గొప్పదనాన్ని, ఇతర భాషా కవుల గొప్పదనాన్ని చెప్పమనడం.
- ఆడపిల్లల్లోని మంచి లక్షణాలను గురించి జాబితా రాయించడం.
- పిల్లలకు తల్లిదండ్రులు చెప్పే మంచి బుద్ధులను చెప్పమనడం.

**7. ప్రాజెక్టు పనులు**

- దేశ నాయకుల చిత్రాలను, దేశభక్తి గేయాలను సేకరించడం, ప్రదర్శించడం.
- వృద్ధులతో మాట్లాడటం, వారి గురించి సమాచారాన్ని సేకరించడం. సామెతలు, జాతీయాల సేకరణ, ప్రదర్శన.
- కథలు, చిత్రాల సేకరణ, ఆల్బం చేయడం. ప్రముఖుల లేఖల సేకరణ.
- సూచించిన అంశాన్ని తెలిపే కథలు, చిత్రాల సేకరణ.
- పత్రికల నుంచి సూచించిన సమాచారం, వార్తలు ఉన్న చిత్రాల సేకరణ.
- స్ఫూర్తిప్రదాతల చిత్రాలు, వివరాల సేకరణ.
- కవుల గురించి వివరాల సేకరణ.
- కరపత్రాలు, పోస్టర్ల సేకరణ.
- ప్రసిద్ధ పద్యాల సేకరణ.
- శతక పద్యాల సేకరణ.

**8. భాషాంశాలు**

- సంధులను ...

## నిద్రపోండి... భాషలు నేర్చుకోండి!



ఎక్కువ భాషల్లో మాట్లాడితే వచ్చే ఆత్మవిశ్వాసమే వేరు కదా! మీకూ దాన్ని సొంతం చేసుకోవాలనుందా? అయితే, ఎనిమిది గంటలు నిద్రపోండి. దానికీ, దీనికీ సంబంధం ఏంటంటారా? రోజుకి ఎనిమిది గంటలపాటు నిద్రపోతే కొత్త భాషలు తొందరగా నేర్చుకుంటామని యూనివర్సిటీ ఆఫ్ సౌత్ ఆస్ట్రేలియా తాజా పరిశోధనల్లో తేలింది. ఇందుకోసం 35మందిని ఎంచుకుని వాళ్లను 'మినీ పిన్‌యిన్' అనే మినియేచర్ భాషను నేర్చుకోమన్నారు. అయితే, అందులో సగం మందిని ఉదయాన్నే చదవమని, సాయంత్రం జ్ఞాపకశక్తిని పరీక్షించారు. మిగతా సగం మందిని సాయంత్రం చదవమని, ఆ రాత్రంతా ల్యాబ్‌లోనే నిద్రపొమ్మని చెప్పారు. ఆ సమయంలో బ్రెయిన్ పనితీరుని రికార్డు చేశారు. మరుసటి రోజు ఉదయాన్నే పరీక్షించారు. ఆ తరవాత రెండు గ్రూపులనూ పోల్చిచూస్తే నిద్రపోయినవాళ్లు నిద్రలేనివాళ్లకంటే బాగా గుర్తుంచుకున్నారట. నిద్రపోయే సమయంలోనే సమాచారం మన మెదడులో హిప్పోక్యాంపస్ నుంచి కార్టెక్స్ భాగానికి వెళ్లి ఎక్కువకాలం గుర్తుంటుందట. అంతేకాదు, భాషలో సమస్యలు, ఆటిజం, అఫేజీయా వంటివి ఉన్నవాళ్లకు స్పీచ్ థెరపీ ఇవ్వడానికి ఈ పరిశోధనలు ఉపయోగపడతాయంటున్నారు శాస్త్రవేత్తలు.



**చక్కగా వేళకు ఆరోగ్యకరమైన ఆహారం తీసుకుని... సౌకర్యవంతమైన దుస్తులు వేసుకుని... గంట ముందే ఫోన్ పక్కన పెట్టి పక్కమీదకి చేరినా... ఎంతకీ నిద్ర రాదు. మనలో చాలామందికి ఈ పరిస్థితి పరిచయమే కదూ! దీనికి సోషల్ మీడియాలో ఓ పరిష్కారం ట్రెండ్ అవుతోంది. అదే '3- 2- 1 స్లీప్ రూల్' ఇంతకీ ఇదేమిటంటే...**

## 3.. 2.. 1.. నిద్రపోదాం!

**3** నిద్రకు మూడు గంటల ముందు సోడా, కూల్‌డ్రింక్‌లకు దూరంగా ఉండాలి. వీటిల్లో కొన్నింటిల్లో కొద్ది పరిమాణంలో ఉండే ఆల్కహాల్, రసాయనాలు నిద్రకు భంగం కలిగిస్తాయి. నిజానికి కెఫీన్ ఉండే టీ, కాఫీలకూ ఈ సూత్రం వర్తిస్తుంది. వీటిని పడుకోవడానికి ముందు దూరంగా ఉంచితే నిద్ర పట్టకపోవడం, పదే పదే మెలకువ రావడం వంటివి తగ్గి, గాఢనిద్ర అలవాటు అవుతుంది.

**2** తినగానే పడుకుంటే జీర్ణవ్యవస్థపై దుష్ప్రభావం పడుతుంది. యాసిడ్లు, పెరిగే చక్కెర స్థాయులు మెలకువగా ఉండేలా చేస్తాయి. కాబట్టి, ఆహారం జీర్ణమయ్యే సమయం ఇవ్వాలి. 2గం. ముందే భోజనం ముగించాలి. అప్పుడే శరీరం విశ్రాంతి పొందినట్లుగా భావించి... నిద్రపోయేలా చేస్తుంది.

**1** మధ్యలో దాహమేస్తుందేమో అని చాలామంది పడుకోబోయే ముందు మంచి నీళ్లు తాగుతుంటారు. కానీ నిద్రా సమయానికి గంట ముందే తాగేయాలి. లేదంటే మధ్యలో మూత్రానికి లేవాల్సి వస్తుంది. ఒకసారి లేచాక నిద్ర పట్టమన్నా చాలాసార్లు పట్టదు. దీంతో ఉదయాన్నే అలసట. కాబట్టి, దీన్నీ చూసుకోవాల్సిందే.

# విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించేది?

## పద్య బోధన

**ఉద్దేశాలు:** రసానుభూతి, ఆనందానుభూతి

★ 'కవయతీతి కవిః తస్య కర్మ కావ్యం' - విద్యాధరుడు.

★ 'రమణీయార్థ ప్రతిపాదక శబ్దః కావ్యం' - జగన్నాథుడు.

★ 'వాక్యం రసాత్మకం కావ్యం' - విశ్వనాథుడు.

★ Best words in their Best order is poetry - కాల్‌రిడ్జ్.

★ Poetry is the spontaneous overflow of powerful feelings - వర్డ్స్‌వర్త్

**పూర్ణ పద్ధతి:**

Proceed from whole to parts అనే సూత్రానికి సంబంధించింది. పద్యాన్ని మొత్తంగా తీసుకుని బోధించే పద్ధతి. ప్రతి పదానికీ అర్థంకాకుండా, భావానికి, సౌందర్యానికి ప్రాధాన్యం ఇచ్చి బోధించే విధానం. పద్య పాఠ్యాంశాన్ని ఏకాంశంగా తీసుకుని బోధించే పద్ధతి, పద్య బోధనకు ఉత్తమమైన పద్ధతి.



రచయిత
సూరె శ్రీనివాసులు
విషయ నిపుణులు

**ఖండ పద్ధతి:**

పూర్ణపద్ధతికి ఇది భిన్నమైంది. పద్యాన్ని మొత్తంగా తీసుకుని చెప్పకుండా పద్యంలో పదాలు విడదీసి ప్రతి పదానికి అర్థం చెబుతూ, వివరణ ఇస్తూ పదస్వరూప స్వభావాలను విడమరచి చెప్పే విధానం. పద విభజన, ప్రతి విద్యార్థికీ అధిక ప్రాధాన్యం ఇస్తూ బోధించేది.

★ ఒక్కో పాదంలోని ప్రతి పదానికీ లేదా క్లిష్ట పదాలకు అర్థాలు చెబుతూ అన్ని పాదాలు పూర్తిచేసి చివర భావం చెప్పే పద్ధతి.

★ ఇది సంప్రదాయ పద్ధతి.

★ ఇది రసానుభూతికి ఆటంకం కలిగించే పద్ధతి. ఇది అనుసరణీయం కాని పద్ధతి.

★ మనస్తత్వశాస్త్ర విరుద్ధమైన పద్ధతి.

★ ఈ పద్ధతిలో విద్యార్థులు కేవలం శ్రోతల్లా ఉంటారు.

**పఠన పద్ధతి:**

'కవిత్వం చదవాలి కానీ బోధించకూడదు' అనే భావనను అనుసరించే పద్ధతి.

★ పద్యాన్ని కేవలం చదవడం ద్వారానే పద్య భావాన్ని తెలుసుకునేటట్లు చేసే పద్ధతి.

★ పద్యాన్ని అర్థవంతంగా, భావయుక్తంగా, రాగయుక్తంగా చదివి విద్యార్థుల భావావగాహనకు తోడ్పడేటట్లు చేసే పద్ధతి.

★ పురాణాలు, ఇతిహాసాలను పఠించడానికి అనుసరించే పద్ధతి.

**ప్రతిపదార్థ పద్ధతి:**

ప్రతి పద్యాన్నీ చదివి దానికి పద విభాగం, అన్వయ క్రమం చెప్పి ప్రతి పదం అర్థం వివరించి చివరిగా తాత్పర్యాన్ని తెలిపే పద్ధతి. ఈ విధానంలో విద్యార్థుల పాత్ర శూన్యం. ఈ పద్ధతిలో బోధన అంత ఉచితమైంది కాదు.

**తాత్పర్య పద్ధతి:**

ఇది ఉపాధ్యాయుడు పద్యాలను చదివి వినిపించడం, తర్వాత తాత్పర్యాన్ని తెలిపి తిరిగి విద్యార్థులతో చెప్పించే పద్ధతి. కఠిన పదాలు, తక్కువగా ఉన్న పద్యాలు ఈ పద్ధతిలో బోధించడానికి అనువుగా ఉంటాయి. ఈ విధానంలో ప్రతి పాదంలోని భావాన్ని తెలియజేస్తారు.

**సారాంశ పద్ధతి:**

శబ్ద కాఠిన్యతలేని సులభమైన పద్యాలు ఈ పద్ధతిలో బోధించడానికి అనువుగా ఉంటాయి. పద్యాన్ని పూర్తిగా చదివి పద్యంలోని ప్రధానమైన భావాన్ని చెప్పే పద్ధతి ఇది.



**ప్రశంసా పద్ధతి:**

పద్యంలోని కవితాశిల్పం, రసం, పాకం, అలంకారం, ధ్వని, విశేషాంశాలు రచనా చమత్కృతి, సమయోచిత పద ప్రయోగ ఔచిత్యం మొదలైన వాటిని ప్రశంసిస్తూ బోధించే పద్ధతి. ఇది పద్యంలోని గొప్పదనాన్ని తెలుసుకుని ఆనందించి, ప్రశంసించేటట్లు విద్యార్థులను ప్రోత్సహించే పద్ధతి.

**టెట్ కమ్ టీఆర్‌టీ ప్రత్యేకం**

**తెలుగు మెథడాలజీ**

## గద్య బోధన

★ కవుల ప్రతిభకు గీటురాయి లాంటిది గద్యం.

★ తెలుగులో మొదటి గద్య రచన 'సింహగిరి వచనములు' (కృష్ణమాచార్యులు).

★ రాయవాచకంలోని భాష వ్యవహారిక భాష.

★ శ్రీకృష్ణదేవరాయల కాలం నాటి విశేషాలను తెలిపే గ్రంథం 'రాయవాచకం.'

★ గద్య భేదాలు 14.

★ భాషాజ్ఞానాన్ని పెంపొందించడం, విషయ పరిజ్ఞానానికి తోడ్పడటం, కల్పనాశక్తి, ఆలోచనాశక్తి, కళాభిరుచిని కలిగించడం గద్య బోధన ఉద్దేశాలు.

**కృత్యాధార పద్ధతి:**

కృత్యాల ఆధారంగా బోధన చేసే పద్ధతి. ఇది ప్రాథమిక దశ విద్యార్థులకు ఎక్కువగా ఉపయోగకారిగా ఉంటుంది. స్వయం అభ్యసన శక్తి అలవడటానికి, విద్యార్థుల్లో పరస్పర సహకారం పెంపొందించడానికి తోడ్పడుతుంది.

**కథాకథన పద్ధతి:**

కథలోని విభిన్న పాత్రల్లో ఉపాధ్యాయుడు పరకాయ ప్రవేశం చేసి పాత్రోచితంగా మాట్లాడుతూ కథనం చేసే పద్ధతి. ఇది కథా పాఠాలను బోధిస్తున్నప్పుడు ఉపయోగించాల్సిన విధానం. దీంట్లో కొంతవరకు కథను చెప్పి మిగతా భాగాన్ని విద్యార్థులతో పూరించమని చెప్పవచ్చు. ఈ పద్ధతి విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించటానికి, ఏకాగ్రత, అవధానం, ఆసక్తిని కలిగించి, వారిలో వినే నైపుణ్యాన్ని పెంపొందించడానికి దోహదపడుతుంది. అంతేకాకుండా విద్యార్థులతో కథలు తిరిగి చెప్పించడానికి వారి భావ వ్యక్తీకరణలో స్పష్టతను మెరుగుపరచడానికి ఉపయోగపడుతుంది.

**సంభాషణ పద్ధతి:**

సంభాషణ పాఠాలను బోధించేటప్పుడు పాఠంలో ఎన్ని పాత్రలు ఉన్నాయో అందరు విద్యార్థులను ఎన్నుకుని ఒక్కో పాత్ర ఒక్కో విద్యార్థికి ఇచ్చి, ఆయా పాత్రల సంభాషణలను చదివించే పద్ధతి. పాఠ్యాంశాన్ని విద్యార్థులు చదువుతుండగానే ఉపాధ్యాయుడు వివరించాలి. విద్యార్థుల పఠన దోషాలను ఎప్పటికప్పుడు సవరించాలి. ఈ పద్ధతి ప్రాథమికోన్నత, ఉన్నత దశల విద్యార్థులకు ఉపయోగకరం.

**ప్రవచన పద్ధతి:**

ఇది ప్రాచీనమైంది. ఇది మనస్తత్వశాస్త్ర సూత్రాలకు విరుద్ధమైంది. ఉపాధ్యాయుడు పాఠ్యపుస్తకం చదువుతూ వివరించే పద్ధతి. ఈ విధానంలో బోధించడం వల్ల పాఠ్యాంశం సమగ్రంగా విద్యార్థులకు బోధపడదు. ఈ రకమైన బోధన విద్యార్థులకు ఉపయోగకారి కాదు.

**ఉపన్యాస పద్ధతి:**

ఈ పద్ధతిలో ఉపాధ్యాయుడు తనకు తానే నేరుగా పాఠ్యాంశ విషయాన్ని వివరిస్తారు.

★ బోధనలో కవి గురించి చెప్పాల్సి వచ్చినప్పుడు అనుసరించవలసిన పద్ధతి.

★ భాషా సౌందర్యం వివరించాల్సి వచ్చినప్పుడు కొంత మేర ఈ పద్ధతిని ఆశ్రయించవచ్చు.

★ ఈ పద్ధతిలో విద్యార్థులు శ్రోతలుగా ఉంటారే తప్ప బోధనలో పాలుపంచుకోరు.

★ ఇది పాఠశాల స్థాయిలో అంతగా ఉపయోగకారి కాదు.

**చర్చా పద్ధతి:**

పాఠ్యాంశ విషయంపై ఉపాధ్యాయుడు చర్చను ప్రారంభించి దాని సారాంశాన్ని చివరిగా సాధారణీకరణం చేసే పద్ధతి. ఈ విధానం విద్యార్థి ఆలోచనలకు, ప్రతిస్పందనలకు అవకాశం కల్పించి వాటిని క్రోడీకరించి, క్రమీకరించే అవకాశం కల్పిస్తుంది. ఇందులో విద్యార్థుల భావవ్యక్తీకరణ నైపుణ్యం మెరుగుపడుతుంది. ఈ పద్ధతి ప్రాథమికోన్నత, ఉన్నత దశలకు అనుకూలం.

**ప్రశ్నోత్తర పద్ధతి:**

ఈ పద్ధతిని మొదటగా సోక్రటీస్ ఉపయోగించారు. ప్రశ్న, సమాధానం, ఆ సమాధానంపై తిరిగి ప్రశ్న ఇలా కొనసాగుతుంది. ఈ విధానం నూతన విషయానికి విద్యార్థులను ఉన్ముఖులుగా చేస్తుంది. ఎవరు? ఎప్పుడు?, ఎక్కడ?, ఎందుకు? ఎలా? మొదలైన ప్రశ్న పదాలతో కూడిన ఆలోచనలను విద్యార్థుల్లో రేకెత్తిస్తుంది. పాఠశాల స్థాయిలో ఈ పద్ధతి అత్యంత ప్రయోజనకారి.

**నాటకీకరణ పద్ధతి:**

పాఠాన్ని సంభాషణ రూపంలోకి మార్చి పాత్రలను విద్యార్థులతో అభినయింపజేస్తూ నేర్పే పద్ధతి. నాటకీకరణ పద్ధతిలో ఆంగికాభినయం, వాచికాభినయం ముఖ్యమైనవి. శ్రవణ, భాషణ, పఠన నైపుణ్యాల అభివృద్ధికి తోడ్పడుతుంది.

**సాంకేతిక వినియోగ పద్ధతి:**

ఐప్యాడ్లు, సెల్‌ఫోన్లు, కంప్యూటర్లు బోధనలో ఉపయోగించి విద్యార్థులకు అనేక విషయాలను అవగతం చేసే పద్ధతి.

**వివరణ పద్ధతి:**

రచయిత పేరు, రచనా విశేషాలు, పూర్వకథ, పాఠ్యాంశ విశేషాలను బోధించే పద్ధతి.

## అభ్యాస ప్రశ్నలు

1. పద్య బోధనకు ఉత్తమమైన పద్ధతి?
   1) ఖండ పద్ధతి 2) సారాంశ పద్ధతి
   3) తాత్పర్య పద్ధతి 4) పూర్ణ పద్ధతి
2. గద్య భేదాలు ఎన్ని
   1) 7 2) 14 3) 16 4) 18
3. విద్యార్థుల్లో సృజనాత్మక శక్తిని పెంపొందించే పద్ధతి?
   1) కథాకథన పద్ధతి 2) సంభాషణ పద్ధతి
   3) ప్రవచన పద్ధతి 4) ఉపన్యాస పద్ధతి
4. 'వాక్యం రసాత్మకం కావ్యం' - అన్నది ఎవరు?
   1) విద్యాధరుడు 2) జగన్నాథుడు
   3) విశ్వనాథుడు 4) మమ్మటుడు
5. ఖండాన్వయ పద్ధతి అని దేన్ని అంటారు?
   1) పఠన పద్ధతి 2) ఖండ పద్ధతి
   3) ప్రశంసా పద్ధతి 4) ఉపన్యాస పద్ధతి
6. శబ్ద కాఠిన్యతలేని సులువైన పద్యాలు ఏ పద్ధతిలో బోధించడానికి అనువుగా ఉంటుంది?
   1) సారాంశ పద్ధతి 2) పూర్ణ పద్ధతి
   3) ఖండ పద్ధతి 4) ప్రశంసా పద్ధతి
7. గద్య బోధన సందర్భంలో రచయిత పరిచయం ఏ పద్ధతిలో చేయాలి?
   1) ప్రవచన పద్ధతి 2) సంభాషణ పద్ధతి
   3) వివరణ పద్ధతి 4) కృత్యాధార పద్ధతి
8. స్థూలార్థ సంగ్రహణ ఏ బోధనలో చేయాలి?
   1) పద్య బోధన 2) గద్య బోధన
   3) వ్యాస బోధన 4) వ్యాకరణ బోధన
9. విద్యార్థుల విరామకాల సద్వినియోగానికి, లేఖన సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు దోహదపడే సోపానం?
   1) ప్రవేశం 2) ప్రదర్శన 3) పునర్విమర్శ 4) గైహికం
10. Proceed from whole to parts అనే సూత్రానికి సంబంధించింది?
    1) ఖండ పద్ధతి 2) పఠన పద్ధతి
    3) సారాంశ పద్ధతి 4) పూర్ణ పద్ధతి
11. పద విభజన, ప్రతి విద్యార్థికీ అధిక ప్రాధాన్యం ఇస్తూ బోధించే పద్ధతి?
    1) సంభాషణ పద్ధతి 2) ఖండ పద్ధతి
    3) పఠన పద్ధతి 4) ప్రశంసా పద్ధతి
12. ఆంగికాభినయం, వాచికాభినయం ఏ పద్ధతిలో ముఖ్యమైనవి?
    1) చర్చా పద్ధతి 2) వివరణ పద్ధతి
    3) ప్రశ్నోత్తర పద్ధతి 4) నాటకీకరణ పద్ధతి
13. కవీశ్వరులకు గీటురాయి లాంటిది ఏది?
    1) పద్యం 2) గద్యం 3) వ్యాకరణం 4) నాటకం
14. కథా పాఠాలు బోధిస్తున్నప్పుడు ఏ పద్ధతిని ఉపయోగించాలి?
    1) కథాకథన పద్ధతి 2) సంభాషణ పద్ధతి
    3) నాటకీకరణ పద్ధతి 4) వివరణ పద్ధతి
15. తెలుగులో మొదటి గద్య రచన ఏది?
    1) రాయవాచకం 2) వేంకటేశ్వర వచనం
    3) సింహగిరి వచనాలు 4) నీతిచంద్రిక

**సమాధానాలు**

1-4, 2-2, 3-1, 4-3, 5-2, 6-1, 7-3, 8-1, 9-4, 10-4, 11-2, 12-4, 13-2, 14-1, 15-3.

# ఢమరుక శబ్దం నుంచి పుట్టిన భాష?

మానవ పరిణామ క్రమంలో గుంపులుగా సంచరించడం ఆరంభమైంది. ఒకరికొకరు సమాచారం తెలుపుకొనేందుకు సైగలు చేయడం, క్రమంగా శబ్దాలు చేయడం దాని నుంచి మాట్లాడడం అలవాటు చేసుకొన్నారు. ఇలా ప్రపంచ వ్యాప్తంగా అనేక రకాల భాషలు ఏర్పడ్డాయి. ఈ భాషలను గుర్తించే క్రమంలో వాటిని కుటుంబాలుగా వర్గీకరించారు. భాషను పలువురు పండితులు రకరకాలుగా నిర్వచించారు. భాష ఆవిర్భావానికి సంబంధించి కూడా అనేక వాదాలు ఉద్భవించాయి. ఈ అంశాల గురించి డీఎస్సీ కోణంలో సమగ్రంగా తెలుసుకుందాం......

## భాష - భావనలు

### భాష పుట్టుక

- ✦ భాష అనే పదం 'భాష్' అనే సంస్కృత ధాతువు నుంచి పుట్టింది. భాష అంటే 'భాషించడం' అని అర్థం.
- ✦ భాషను ఆంగ్లంలో లాంగ్వేజ్ లేదా టంగ్ అని పేర్కొంటారు.
- ✦ 'లాంగ్వేజ్' అనే పదం 'లింగ్వా' అనే లాటిన్ పదం నుంచి పుట్టింది.
- ✦ ప్రపంచంలో మొత్తం 7000కు పైగా భాషలు ఉన్నాయి. మానవులు గుంపులు గుంపులుగా నివసించడం వలన ఈ భాషలన్నీ ఏర్పడ్డాయి.
- ✦ లిపి ఉన్న భాషలు 2796 వరకు ఉన్నాయి.
- ✦ ప్రపంచం మొత్తమ్మీద 141 భాషా కుటుంబాలు ఉన్నాయి. వీటిలో పది భాషలు ముఖ్యమైనవి కాగా 6 అతి ముఖ్యమైన భాషలు ఉన్నాయి.
- ✦ ఈ ఆరింటిలో 67 శాతం భాషలను 80 శాతం జనాభా మాట్లాడుతున్నారు. వీటిలో అత్యధికులు మాట్లాడేది 'ఇండో - యూరోపియన్ భాషా కుటుంబం'.
- ✦ దీని తరవాత అత్యధికులు మాట్లాడేది 'సినో టిబెటన్ భాషా కుటుంబం'

### భారతదేశంలోని ప్రధాన భాషా కుటుంబాలు

- * భారతదేశంలో నాలుగు ప్రధాన భాషా కుటుంబాలు ఉన్నాయి. అవి
  - ✦ ఇండో - ఆర్యన్
  - ✦ ద్రావిడ భాషా కుటుంబం
  - ✦ ఆస్ట్రిచ్ భాషా కుటుంబం (నిషాద భాషా కుటుంబం)
  - ✦ సినో టిబెటన్ భాషా కుటుంబం
- * ఇండియాలో 73 శాతం మంది ప్రజలు ఇండో ఆర్యన్ భాషలను 20 శాతం మంది ద్రావిడ భాషలను మాట్లాడుతున్నారు.
- * ఇండియాలో మొత్తం 1652 భాషలు ఉన్నాయి. వీటిలో లిపి ఉన్న భాషలు వందకు పైగా ఉన్నాయి.

### ఇండో ఆర్యన్ భాషా కుటుంబం

- ✦ ఈ కుటుంబంలో సంస్కృతం, హిందీ, బెంగాలీ, గుజరాతీ, రాజస్థానీ, సింధి, కచ్, మరాఠి, ఒరియా, అస్సామి, ఉర్దూ, కాశ్మీరీ భాషలు ఉన్నాయి.
- ✦ వీటికి ఇండో యూరోపియన్ భాషలతో సంబంధం ఉంది.

### ద్రావిడ భాషా కుటుంబం

- ★ దీనిని భద్రిరాజు కృష్ణమూర్తి (ఆంధ్ర భాషా చరిత్ర) నాలుగు రకాలుగా విభజించారు.
- ★ ద్రావిడ భాషలను పి.యస్ సుబ్రమణ్యం (ఆధునిక భాషాశాస్త్ర సిద్ధాంతాలు) మూడు రకాలుగా విభజించారు. అవి ఉత్తర, దక్షిణ, మధ్య ద్రావిడ భాషలు

**ఉత్తర ద్రావిడ భాషలు**

- ✦ వీటి సంఖ్య 3. అవి
  - కుడుఖ్
  - మాల్తో
  - బ్రాహూయి

**దక్షిణ ద్రావిడ భాషలు**

- ★ వీటి సంఖ్య 8. అవి
  - తమిళం
  - కన్నడం
  - మళయాళం
  - కోత
  - తొద
  - తుళు
  - కొడగు
  - బడగ

**మధ్య ద్రావిడ భాషలు**

- * మిగిలిన అన్ని భాషలు ఈ వర్గంలోకి వస్తాయి.
- * ద్రావిడ భాషల్లో అత్యధికులు మాట్లాడే భాష తెలుగు
- * దక్షిణ ద్రావిడ భాషల్లో అత్యధికులు మాట్లాడే భాష తమిళం
- * తమిళం, కన్నడ భాషలను ప్రాచీన ద్రావిడ భాషలుగా పరిగణిస్తారు. కన్నడాన్ని హాస కన్నడం అని కూడా పిలుస్తారు.



## డీఎస్సీ ప్రత్యేకం

## తెలుగు మెథడాలజీ

- * మళయాళం ప్రాచీన తమిళ భాష నుంచి విడిపోయింది.

### ఆస్ట్రిచ్ (నిషాద భాషా కుటుంబం)

- ✦ తూర్పు భారతదేశ రాష్ట్రాల్లోని గిరిజన భాషలన్నీ ఈ కుటుంబంలోకే వస్తాయి.
  ఉదా: మేఘాలయ - కాశీ భాష
  అండమాన్ నికోబార్ - కోబారి భాష

### సినో టిబెటన్ భాషా కుటుంబం

- * హిమాలయ పర్వత రాష్ట్రాల్లో కనిపించే భాషలన్నీ ఈ కుటుంబంలోకి వస్తాయి.
  ఉదా: ఉత్తర అస్సాం - కన్నోడి, భూటియా
  అరుణాచల్ ప్రదేశ్ - ఆకా, డాప్లియా
- * భారత రాజ్యాంగంలోని ఎనిమిదో షెడ్యూల్‌లో మొదట 14 భాషలను గుర్తించారు. ప్రస్తుతం వీటి సంఖ్య 22
- * ఇండియా సహా ప్రపంచ భాషలను మూడు విషయాల ప్రాతిపదికగా విభజించారు. అవి
  - ✦ వారసత్వం
  - ✦ భౌగోళికం
  - ✦ భాషా నిర్మాణం

**వారసత్వం**

- ★ ఆదిమ భాష నుంచి అనేక భాషలు జనించాయి.

**భాషా నిర్మాణం**

- * పదాలు, వాక్యాలు ఏర్పడే విధానాన్ని అనుసరించి భాషలను వర్గీకరించారు

**భౌగోళికం**

- ✦ వేర్వేరు ప్రాంతాల్లో మాట్లాడే వేర్వేరు భాషలను గుర్తించారు.
- ✦ ప్రపంచంలో అత్యధికులు మాట్లాడే భాష మాండరిన్ (చైనీస్). తెలుగు భాష 13వ స్థానంలో ఉంది.
- ✦ ప్రపంచంలో 90 శాతం భాషలను లక్ష జనాభా మాత్రమే మాట్లాడుతున్నారు.
- ✦ ఒక మిలియన్ మంది మాట్లాడే భాషలు 150 నుంచి 200 వరకు ఉన్నాయి
- ✦ ఒక్కొక్కరు మాట్లాడే భాషలు 46 వరకు ఉన్నాయి
- ✦ 200 వరకు కృత్రిమంగా సృష్టించిన భాషలు ఉన్నాయి.
- ✦ గ్రియర్‌సన్ రాసిన గ్రంథం 'Linguestic Servey Of India' ప్రకారం 179 ప్రధాన భాషలు, 544 మాండలిక భాషలు ఉన్నాయి.
- ✦ 2001 జనాభా ప్రకారం ఇండియాలో ప్రధానంగా 122 భాషలు ఉన్నాయి. 1599 ఉప భాషలు ఉన్నాయి. మొత్తం 1365 మాతృభాషలు ఉన్నాయి.
- ✦ భారత రాజ్యాంగం 234 మాతృభాషలను గుర్తించింది. అలాగే 22 అధికార భాషలను గుర్తించింది.
- ✦ భాషకు మూలం ధ్వని. ధ్వనుల నుంచి అర్థాలు, అర్థాల నుంచి భావాలు పుడతాయి. అందుకే భావయుక్తమైనదే భాష అని అంటారు. భాషకు ప్రాణం భావం.


వెంకట రావు

సబ్జెక్టు నిపుణులు




### భాషోత్పత్తి వాదాలు

- ★ ప్రపంచ స్థాయిలో భాష పుట్టుకకు సహజ ధ్వనులను మాక్స్ ముల్లర్ 1861లో ప్రతిపాదించాడు.
- ★ భాషా వాదాలమీద ప్యారిస్ భాషా సంఘం 1866లో నిషేధం విధించింది.

### భగవదత్త వాదం

- ✦ దీనికే దైవదత్త వాదం అనే పేరు ఉంది.
- ✦ మనిషిని సృష్టించిన భగవంతుడే అతనికి అవసరమైన భాషను సృష్టించాడని ఈ వాదం తెలుపుతుంది
- ✦ నారు పోసినవాడే నీరు పోయడా అని ఈ వాదం ప్రశ్నిస్తుంది.
  దీని గురించి రెండు రకాలుగా వాదించేవారున్నారు.
  - * స్వభావ వాదులు
  - * సాంకేతిక వాదులు

  **స్వభావ వాదులు:** వీరు మనిషికి అవసరమైన భాషను భగవంతుడే ఇచ్చాడని చెబుతారు
  ఉదా: ప్లేటో, పైథాగరస్

  **సాంకేతిక వాదులు:** కొన్ని సంకేతాలను భగవంతుడు ఇస్తే వాటితో మానవుడు తన అవసరాల కోసం భాషను ఏర్పాటు చేసుకొన్నాడని చెబుతారు.
  ఉదా: డిమిత్రియస్, అరిస్టాటిల్
- ✦ దైవదత్త వాదం ప్రకారం హిందువులకు సంస్కృతాన్ని, ముస్లింలకు అరబ్బీ, క్రైస్తవులకు హిబ్రూ భాషలను దేవుడే సృష్టించి ఇచ్చాడు.
- ✦ శివుని ఢమరుక శబ్దం నుంచి పుట్టిన 14 మహేశ్వర సూత్రాల ఆధారంగా తెలుగు భాష పుట్టింది.

### భగవదత్త వాదంపై విమర్శ

- * భగవంతుడు ఒక్కడే అయినప్పుడు ఇన్ని భాషలు ఎలా పుట్టాయి? అనే ప్రశ్న తలెత్తింది.

### ధ్వన్యనుకరణ వాదం

- ★ దీనిని గాట్ ఫ్రైడ్ ప్రతిపాదించాడు.
- ★ మానవుడు పశుపక్షాదులు చేసే శబ్దాలను అనుకరిస్తూ భాష నేర్చుకొన్నాడు.
  ఉదా:
  - ✦ కుక్కలు చేసే భౌభౌ శబ్దం
  - ✦ కోయిల చేసే కుహూ కుహూ శబ్దం
  - ✦ పక్షుల కిల కిల రాగాల నుంచి భాష పుట్టింది.
- ★ ఇది భౌభౌ వాదమని మాక్స్‌ముల్లర్ విమర్శించాడు.

### డింగ్ డాంగ్ వాదం

- ✦ ఈ వాదాన్ని మాక్స్ ముల్లర్ ప్రతిపాదించాడు. దీనికి ప్రకంపనావాదం అనే పేరు కూడా ఉంది.
- ✦ ప్రకృతి లయాత్మకమైంది. కాబట్టి ప్రకృతి నుంచి పుట్టే శబ్దాలకు మానవుడు ప్రతిస్పందిస్తాడు. ఈ ప్రతి స్పందనల నుంచి భాష పుట్టింది అని తెలిపే వాదమే డింగ్ డాంగ్ వాదం.
  ఉదా: లకలక, జరజర, టకటక అనే శబ్దాల నుంచి భాష పుట్టిందని ఈ వాదం చెబుతోంది.
- ✦ ధ్వనికి, భావానికి; ధ్వనికి, శబ్దానికి అవినాభావ సంబంధం ఉందని ఈ వాదం తెలిపింది
- ✦ ఎక్కువమంది భాషా శాస్త్రవేత్తలు ఈ వాదం అశాస్త్రీయమైందని చెప్పారు.

### సాంకేతిక వాదం

- ★ దీనినే మౌఖిక అభినయ వాదం/ టక్‌టక్ వాదం అని కూడా అంటారు.
- ★ ఈ వాదాన్ని 1930లో సర్ రిచర్డ్ పాజెట్ ప్రతిపాదించాడు.
- ★ మానవుడు కర చరణ అవయవాలను కదిలిస్తూ హావభావాలను వ్యక్తీకరిస్తూ చేసే ఏ, ఓ అనే సాంకేతిక శబ్దాల నుంచి భాష పుట్టిందని ఈ వాదం చెబుతుంది.
- ★ పెదాలను, నాలుకను కదిలిస్తూ చేసే ధ్వని వలన భాష పుట్టిందని ఈ వాదం పేర్కొంది.

### భాష నిర్వచనాలు

- * 'భాష్యతే ఇతి భాష' అని సంస్కృత ఆర్యోక్తి. అంటే భాషించేది భాష అని అర్థం
- * మనిషిని మానవునిగా చేసేది భాష
- * 'Man is Man Because Of His Speech' - షేక్స్‌పియర్
- * బుద్ధ జీవుల అభివ్యక్తియే భాష - ఇజ్లర్
- * మానవునిలోని ఆలోచనలకు, ఉద్వేగానికి ఒక రూపాన్ని కలిగించేది భాష - వార్స్
- * ధ్వన్యుత్పత్తి అవయవాల నుంచి పుట్టిన ధ్వనుల సముదాయం భాష - సైమన్ పాటర్.
  ఈయన రచించిన గ్రంథం - Modern Linguestics
- * పలు భాషల అలవాట్లు ఉన్న సంక్లిష్ట వ్యవస్థే భాష - హాకెట్.
  ఈయన A Course In Modern Linguestics గ్రంథం రాశారు.
- * మానవ సంబంధాలు చాలా క్లిష్టమైనవి. వాటిని సులభతరం చేసేది భాష - యస్.కె.వర్మ & యన్ కృష్ణ స్వామి.
  వీరు Modern Linguestics అనే గ్రంథం రాశారు.
- * మానవుడు తనలోని ఆలోచనలను, ఉద్వేగాలను. జ్ఞానాన్ని, విలువలను తెలిపే వాహకం భాష - సఫేర్
- * సంస్కృతిని ఆచార వ్యవహారాలను వ్యాప్తి చేసేది భాష - స్టర్ట్ వర్ట్.
  ఇతడు The Linguestic change గ్రంథాన్ని రాశాడు.
- * మానవుడు తనలోని అభిప్రాయాలను వ్యక్తీకరించడానికి ఉపయోగించే యాధృచ్ఛిక సాంకేతిక వ్యవస్థే భాష - జాన్.పి. హర్యాగ్స్
  ఈయన The Science of Language అనే గ్రంథాన్ని రాశారు.
- * అనంతమైన వాక్య సముదాయమే భాష - ఎమ్మాన్ బాచ్
  ఇతడు Introduction to Transfermational Grammar అనే గ్రంథాన్ని రాశాడు.
- * మానవుడు తన అభిప్రాయాలను ఎదుటివారికి ఏ పదాలు, ఏ వాక్యాల ద్వారా అందిస్తామో ఆ పదాలు, ఆ వాక్యాల సముదాయమే భాష - రామచంద్రవర్మ
  ఇతడు ఏకైక హిందీ భాషావేత్త
- * ప్రత్యేక నియమాల ఆధారంగా రూపొందించిన ప్రత్యేక వాక్యాల సముదాయమే భాష - నోమ్‌ఛామ్‌స్కీ
- * మానవుడిలో భాషా పరమైన ప్రవర్తనను పెంపొందించే మేధాశక్తే భాష - క్రాంత్ & డెస్‌క్రాట్స్
- * మేధస్సును ప్రసరింపచేసే కాంతి - స్టువర్ట్‌మిల్
- * సహజ అవసరాల కోసం రూపొందించిన అలిఖిత చట్ట వ్యవస్థయే భాష - విట్నీ
- * పదాలు వాటి అర్థాల సముదాయమే భాష - నిఘంటుకారులు
- * ప్రకృతి, ప్రత్యయాల సమూహమే భాష - వ్యాకరణవేత్త

# భాష పుట్టుకకు మూలం ఏమిటి..?

డీఎస్సీ ప్రత్యేకం

## తెలుగు మెథడాలజీ






వెంకట రావు

సబ్జెక్టు నిపుణులు


**భాష పుట్టుక గురించి అనేక వాదాలు పరిగణనలో ఉన్నాయి. మనసులో కలిగే భావాలకు అనుగుణంగా చేసే శబ్దాల నుంచి భాష పుట్టిందనేది ఒక వాదం. మానవ పరిణామ క్రమంతోనే భాష వృద్ధి పొందిందనేది మరో వాదం. నిర్మాణం, స్వభావం, వ్యావహారికం తదితరాలను అనుసరించి భాషకు కొన్ని లక్షణాలను నిర్దేశించారు. మానవుల్లో భాష అనేది పుట్టుకతోనే అబ్బదని భాషా వేత్తలు పేర్కొన్నారు. ఈ అంశాలన్నింటినీ విశ్లేషణాత్మకంగా తెలుసుకుందాం....**

## భాషోత్పత్తి వాదాలు

### ఆశ్చర్య వాదం / పూహూ వాదం

- ఈ వాదాన్ని కొండికల్ ప్రతిపాదించారు.
- మానవుడు తనలో ఉండే కోపం, భయం, ఆనందాలను వ్యక్తీకరించేందుకు 'ఆహా', 'ఓహో', 'ఓ', 'ఫ్చ' వంటి శబ్దాలు చేస్తుంటాడు. వీటి నుంచే భాష పుట్టిందని ఈ వాదం తెలియజేస్తుంది.

### యెహిహో వాదం

- దీనిని నోయిర్ ప్రతిపాదించాడు.
- మానవుడు శారీరక శ్రమను మరచిపోవడం కోసం 'హే', 'హీ' వంటి అశాస్త్రీయమైన శబ్దాలు చేస్తుంటాడు. వీటినుంచే భాష పుట్టిందని ఈ వాదం పేర్కొంటోంది.
  ఉదాహరణకు...
  - పడవ నడిపే వ్యక్తి చేసే హైలెస్సో హైలెస్సో శబ్దాలు
  - బట్టలు ఉతికే రజకుడు చేసే 'స్సో' శబ్దం

### ధాతుజన్య వాదం

- యాస్కాచార్యుడు 'నిరుక్తం' అనే గ్రంథాన్ని రచించాడు. ఇందులో భాష పుట్టుకకు మూలం ధాతువులు అని పేర్కొన్నాడు.
- ఈ ధాతువుల నుంచి పుట్టిన క్రియా పదాలే తెలుగు భాషకు మూలం. అందుకే దీనిని క్రియంత భాష అంటారు.
- ధాతుజన్య వాదంలో రెండు రకాల వాదాలు ఉన్నాయి.
  - నైయాకరణ వాదం
  - వైయాకరణ వాదం

  **నైయాకరణ వాదం:** ధాతువులన్నింటినీ ఈశ్వరుడే సృష్టించాడు.

  **వైయాకరణ వాదం:** ధాతువులను వ్యాకరణ వేత్తలు సృష్టించారు.
- ధాతుజన్య వాదాన్ని ప్రసిద్ధి పొందిన వాదంగా శాస్త్రీయ వాదంగా అందరూ అంగీకరించారు.

### సంపాదనా వాదం

- ఈ వాదాన్ని బి.ఎఫ్.స్కిన్నర్ ప్రతిపాదించాడు.
- ఇతడు 'The Technics of Teaching' అనే గ్రంథాన్ని రాశాడు.
- ఈ వాదానికి ప్రవృత్తి వాదం / అనుభవ వాదం అనే పేర్లు ఉన్నాయి.
- ఇది తత్త్వశాస్త్రం, మానసిక శాస్త్రాలతో సంబంధమున్న వాదం. పిల్లలు పరిసరాలను అనుసరిస్తూ భాష నేర్చుకుంటారు. అందుకే 'ఏ గూటి చిలుక ఆ గూటి పలుకే పలుకుతుంది' అంటారు.
- ధాతుజన్య వాదం తరవాత సంపాదనా వాదమే శాస్త్రీయమైన వాదంగా పేరు పొందింది.

### స్వతఃసిద్ధ వాదం

- సంపాదనా వాదాన్ని ఖండిస్తూ నోమ్ చామ్‌స్కీ ఈ వాదాన్ని ప్రతిపాదించాడు.
- స్వతఃసిద్ధ వాదం ఆధునిక భాషావేత్తల మనసులు దోచుకుంది.
- భాష జన్మతః అలవడుతుంది. అనుభవాలు కేవలం భావ ఉద్దీపనను కలిగిస్తాయి. అని నోమ్ చామ్‌స్కీ తెలిపారు.
- శిశువులు అయిదు / ఆరేళ్లవరకు సొంతంగా మాట్లాడలేదు. వీరు పెద్దయిన తరవాత అనుభవాల కారణంగా భాషా దక్షతలో తారతమ్యాలు ఏర్పడతాయి.

### సహజ పరిణామ వాదం

- చార్లెస్ డార్విన్ ప్రతిపాదించిన జీవ పరిణామ సిద్ధాంతం ఆధారంగా సహజ పరిణామ వాదం ఆవిర్భవించింది.
- మానవుడు ఎలా పరిణామం చెందుతూ వచ్చాడో అదే క్రమంలో భాష కూడా పరిణామం చెందిందని ఈ వాదం తెలియజేస్తోంది.

### వివక్ష ప్రేరణానువాదం

- భావావేశాల వ్యక్తీకరణ నుంచి భాష పుట్టిందని తెలిపేదే 'వివక్ష ప్రేరణానువాదం'
  ఉదాహరణ: కోపం, ఆనందం, ఉల్లాసం, ఉద్రేకం

## భాష లక్షణాలు

- భాషకు అనేక లక్షణాలు ఉంటాయి. అందుకే ఫిర్త్ అనే భాషా వేత్త, 'బహుముఖ వ్యవస్థే భాష' అని నిర్వచించాడు.

### మౌఖికం

- భాష మొదటి స్వరూపం మౌఖికం.
- ఇది మొదటగా పుట్టిన భాషా స్వరూపం
- ఇది అస్థిరమైంది. అశాశ్వతమైంది.

### లిఖితం

- భాష రెండో స్వరూపం లిఖితం
- వాగ్రూపమైన ధ్వని సంకేతాలకు లిపి సంకేతాలను ఏర్పాటు చేయడమే లిఖితం.
- అస్థిరమైన, అసమగ్రమైన, అశాశ్వతమైన భాషకు స్థిరత్వాన్ని సమగ్రతను శాశ్వత తత్వాన్ని కలిగిస్తుంది.
- భావి తరాలవారికి వారసత్వ సంపదగా భాషను అందిస్తుంది.
- మౌఖిక భాషకు శాశ్వత ప్రయోజనాన్ని కలిగిస్తుంది.
- ప్రస్తుతం ప్రసార మాధ్యమాలు, ఆధునిక సాంకేతిక పరికరాలు లిఖితంతోపాటు మౌఖిక భాషకు స్థిరత్వాన్ని, స్థాయిత్వాన్ని అందిస్తున్నాయి.
- భాష మొదట అసమగ్రంగా ఉండి తరవాత సమగ్రతను పొందిందని చెప్పవచ్చు.

### ద్వివిధ నిర్మాణం

- ధ్వనుల నుంచి వర్ణాలు, వర్ణాల నుంచి అక్షరాలు, అక్షరాల నుంచి పదాలు, పదాల నుంచి వాక్యాలు ఏర్పడటమే ద్వివిధ నిర్మాణం.

### సృజనాత్మకత

- భాషలో ఉండే కొన్ని పదాలను, వాక్యాలను ఆధారంగా చేసుకొని అటువంటి అనేక పదాలు, వాక్యాలు నిర్మించడమే సృజనాత్మకత.
- పిల్లలు ఈ లక్షణాన్ని అనుసరించే సొంతంగా భాషను నిర్మించుకోగల్గుతారు.

### ప్రత్యేకత

- ప్రేరణ, ప్రతిస్పందనలకు సహజ సంబంధం లేకపోవడమే ప్రత్యేకత.
- సాధారణంగా ప్రేరణ ఉంటే ప్రతిస్పందన జరగాలి. అలా జరగకపోవడమే ప్రత్యేకత
- ఉదా: అనేక భాషలకు సంబంధించిన వ్యక్తులు ఒక గుంపుగా కూర్చొని ఉన్నపుడు భోజనం అయింది రండి తిందురుగాని అని పిలిచినపుడు తెలుగువాళ్లు మాత్రమే లేచి రావడం.

### వక్తృశ్రోతృ విపరిణామం

- భాషలో తప్పకుండా ఒక వ్యక్తి, ఒక శ్రోత ఉండి భావావగాహన, భావ వ్యక్తీకరణకు అవకాశం ఏర్పడితే అదే వక్తృశ్రోతృ విపరిణామం.
  ఉదా: కోతుల అరుపుల్లో, తేనెటీగల నృత్యంలో కనిపించే మానవ భాషా లక్షణం.

### ప్రేరణ దూరత

- మానవుడు తమ భాషలో వర్తమానాన్ని గురించి మాత్రమే కాక భూత, భవిష్యత్ కాలాలను గురించి కూడా మాట్లాడుతాడు. దీనినే ప్రేరణ దూరత అంటారు. ఇది మానవ భాషలో మాత్రమే కనిపిస్తుంది. జంతువులు, పశు పక్షాదుల భాషల్లో కనిపించదు.

### సాంకేతిక ప్రసరణ

- భాష ఒక తరం నుంచి మరో తరానికి సంస్కృతిని ప్రసరింపజేస్తుంది.
- డార్సన్ అనే భాషా శాస్త్రవేత్త, సంస్కృతి నాలుగు రకాలుగా ఉంటుంది అని చెప్పాడు.
  - మౌఖిక సంస్కృతి
  - వస్తు సంస్కృతి
  - జానపద కళారూపాలు
  - జానపదుల ఆచార వ్యవహారాలు

### భాష వ్యవస్థీకృతం

- ఏ భాషకైనా తప్పకుండా ఒక నిర్మాణం ఉంటుంది.
- తెలుగు భాషలో వాక్యమంటే కర్త, కర్మ, క్రియ.
- ఆంగ్ల భాషలో వాక్యమంటే కర్త + క్రియ + కర్మ
- ఇలా ఒక్కో భాష ఒక్కో నిర్మాణంలో ఉండడాన్నే భాష వ్యవస్థీకృతం అని పేర్కొంటారు.

### నిరంతర పరిణామ శీలి

- నదీ ప్రవాహంలా భాష కూడా ఎల్లప్పుడూ మారుతూ ఉంటుంది.
- అందుకే గ్రాంథికం స్థానంలో వ్యవహారిక, మాండలిక భాషలు వస్తుంటాయి.

### సామాజికం

- భాష సమాజంలో ఉండే వ్యక్తుల మధ్య సత్సంబంధాలను పెంచుతుంది.
- సమాజంలో జీవించేందుకు తోడ్పడుతుంది.

### అర్థవంతం

- భాషకు మూలం ధ్వనులు. ధ్వనుల సమాహారమే భాష. ధ్వనులు రెండు రకాలు. అవి
  - అర్థవంతమైనవి
  - అర్థరహితమైనవి
- అర్థవంతమైన ధ్వనులను మాత్రమే భాషగా చెప్పాలి. అర్థ రహితమైన ధ్వనులను భాషగా పరిగణించ కూడదు.

### శబ్దార్థ సాంకేతికత

- భాషలో శబ్దానికి, అర్థానికి మధ్య ఉండే సంబంధం సాంకేతికమైనది
- ప్రతి పదానికి అర్థం నిఘంటువులో దొరకదు.
- పెద్దలు ఏర్పాటు చేసిన సంకేతాలు, వాటి అర్థాల ఆధారంగా భాష అభివృద్ధి చెందుతుంది.
- భాషలో శబ్దానికి, అర్థానికి మధ్య ఉండే సంబంధాన్ని సాంకేతిక సంబంధంగా మాత్రమే భావించాలి తప్ప నైఘంటిక, వైయాకరణ సంబంధాలుగా పరిగణించ కూడదు.
  ఉదా: ఒక పదానికి అనేక పర్యాయ పదాలు, నానార్థాలు ఉండడానికి శబ్దార్థ సాంకేతికతే కారణం.

### సన్నివేశ కల్పన

- వివిధ సన్నివేశాల నుంచి మాత్రమే భాష జనిస్తుందని క్రషర్ & ట్రైలర్ తెలిపాడు.

### నియమానుసార నిర్వహణ కృత్యం

- భాష నియమానుసార నిర్వహణ కృత్యమని చెప్పింది బ్లూమ్ ఫీల్డ్. దీనిని వ్యాప్తి చేసింది నోమ్ ఛామ్‌స్కీ
- మొదట పిల్లలందరూ ఒకే రకమైన ధ్వనులను ఉచ్చరించి క్రమంగా పదాలను, వాక్యాలను నిర్మించుకొని మాట్లాడడమే నియమానుసార నిర్వహణ కృత్యం.

### అసహజాతం

- భాష అనేది శిశువుకు పుట్టుకతో రాదు.
- పిల్లలు తమ చుట్టూ ఉన్న వ్యక్తులు మాట్లాడేటపుడు విని అనుకరించడం వలన అదే భాష అబ్బుతుంది.

## అభ్యాస ప్రశ్నలు

1. **మనిషిని మానవుడిగా తయారు చేసేది?**
   ఎ) భాష　బి) ధ్వని　సి) భావం　డి) అర్థం
2. **భారతదేశంలో అత్యధికులు మాట్లాడే భాషలు?**
   ఎ) ద్రావిడ　బి) ఇండో - ఆర్యన్　సి) సినో - టిబెటన్　డి) ఆస్ట్రిచ్
3. **ద్రావిడ భాషలను మూడు రకాలుగా వర్గీకరించింది?**
   ఎ) భద్రిరాజు కృష్ణమూర్తి　బి) పి.యస్. సుబ్రహ్మణ్యం　సి) నేతి అనంత రామయ్య　డి) వెలమల సిమ్మన్న
4. **తెలుగు ఏ ద్రావిడ భాష?**
   ఎ) దక్షిణ　బి) మధ్య　సి) ఉత్తర　డి) ఏవీ కావు
5. **మొదట అసమగ్రంగా ఉండి తరవాత సమగ్రతను పొందింది?**
   ఎ) భాష　బి) భావం　సి) ధ్వని　డి) అక్షరం
6. **భాష సన్నివేశాల కల్పన అన్నది?**
   ఎ) సఫేర్　బి) క్రషర్ & ట్రైలర్　సి) వార్ఫ్　డి) సైమన్
7. **భాషలో శబ్దానికి అర్థానికి గల సంబంధం?**
   ఎ) సాంకేతికత　బి) నైఘంటిక　సి) వైయాకరణ　డి) సాధారణ
8. **ధ్వనికి భావానికి అవినాభావ సంబంధం ఉందని చెప్పే వాదం?**
   ఎ) ధ్వన్యనుకరణ　బి) ధాతుజన్య　సి) డింగ్ - డాంగ్　డి) సాంకేతిక
9. **'ది సైన్స్ ఆఫ్ లాంగ్వేజ్' గ్రంథ కర్త?**
   ఎ) స్టర్ట్‌వర్ట్　బి) జాన్.పి.హర్యాగ్స్　సి) సఫేర్　డి) హాకెట్
10. **మౌఖిక అభినయవాదమని దేనికి పేరు?**
   ఎ) డింగ్-డాంగ్　బి) సాంకేతిక　సి) ఆశ్చర్య　డి) భగవదత్త

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) ఎ | 3) బి | 5) ఎ | 7) ఎ | 9) బి |
| 2) బి | 4) బి | 6) బి | 8) సి | 10) బి |

# త్రిభాషా సూత్రాన్ని ఎవరు, ఎప్పుడు ప్రతిపాదించారు?




డాక్టర్ ఎన్.కె. మద్దిలేటి

డైరెక్టర్,

విశ్వవాణి కోచింగ్ సెంటర్.


**ఏపీ డీఎస్సీ**

**తెలుగు**

**ప్రత్యేకం**

## తెలుగు బోధన పద్ధతులు

ఎ.పి. విద్యాశాఖ ప్రకటించిన AP DSC - 2018 సిలబస్‌లో అన్ని రకాల ఉపాధ్యాయ పోటీ పరీక్షలకు తెలుగు బోధనా పద్ధతులు తప్పనిసరి అంశం. కాబట్టి అభ్యర్థులు తెలుగు మెథడాలజీపై ప్రత్యేక దృష్టి సారించాలి. ఎందుకంటే డీఎస్సీలో ఏ విభాగాన్ని అశ్రద్ధ చేయరాదు. ఎస్.జి.టి., లాంగ్వేజ్ పండిట్ తెలుగు అభ్యర్థులు డీఎడ్ తెలుగు అకాడమీ పుస్తకాన్ని సేకరించుకొని చదవాలి. తెలుగు స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు ప్రిపేరయ్యే అభ్యర్థులు విధిగా బి.ఎడ్. తెలుగు అకాడమీ పుస్తకాన్ని చదవాలి. గత టెట్, డీఎస్సీ పరీక్షల్లో ఈ తెలుగు అకాడమీ పుస్తకాల నుంచే ప్రశ్నలు ఎక్కువగా రావడాన్ని అభ్యర్థులు గమనించాలి. ఇక్కడ డి.ఎడ్. తెలుగు అకాడమీలోని "మాతృ భాష- లక్ష్యాలు, స్పష్టీకరణలు" అనే అధ్యాయంలో వచ్చే ప్రశ్నలను సమగ్రంగా తెలుసుకుందాం.

### గత డీఎస్సీ ప్రశ్నలు

1. 'విద్యార్థులు సన్నిహిత సంబంధం ఉన్న అంశాల మధ్య ఉన్న సామ్య భేదాలను కనుగొంటారు' అనే స్పష్టీకరణం?
   1) సృజనాత్మక శక్తి అనే లక్ష్యానికి చెందింది
   2) అవగాహన అనే లక్ష్యానికి చెందింది
   3) భాషాభిరుచి అనే లక్ష్యానికి చెందింది
   4) భాషాజ్ఞానం అనే లక్ష్యానికి చెందింది
2. విద్యార్థుల్లో సముచిత మనోవైఖరులు పెంపొందించడానికి ఉపాధ్యాయుడు దృష్టిలో పెట్టుకోవలసిన స్పష్టీకరణల్లో ఒకటి?
   1) విమర్శనాత్మక దృష్టి ఉండడం
   2) శైలీ భేదాలను పరీక్షించడం
   3) నుడికారపు సొంపును ప్రదర్శిచడం
   4) ధ్వన్యర్థాలను గ్రహించడం
3. 'సంస్కృతీ సంప్రదాయాలను తెలుసుకోవడం' అనే భాషా బోధన లక్ష్యానికి స్పష్టీకరణ?
   1) ధ్వన్యర్థమును గ్రహించడం
   2) కవి సమ్మేళనాల్లో పాల్గొనడం
   3) పురాణ,ఇతిహాసాల్లోని విశేషాలను వివరించడం
   4) శైలిలో ప్రత్యేకతను చూపడం
4. విద్యార్థికి భాషాభివృద్ధి అలవడుతుంది. ఇది ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ?
   1) స్వతంత్ర రచనలు చేస్తాడు
   2) విమర్శనాత్మకంగా మాట్లాడతాడు
   3) కవి సమ్మేళనాల్లో పాల్గొంటాడు
   4) రచనల్లోని రస భేదాలను తెలుసుకుంటాడు
5. 'నిగూఢార్థం కనుగొనడం, సూచనలను అనుసరించడం' అనే స్పష్టీకరణలు ఉన్న బోధన లక్ష్యం?
   1) సంస్కృతి సంప్రదాయాలు
   2) అవగాహన
   3) రసానుభూతి
   4) భాషాభిరుచి

#### సమాధానాలు

1) 2; 2) 1; 3) 3; 4) 3; 5) 2

### మాదిరి ప్రశ్నలు

1. పుట్టిన ప్రతి మనిషికి సహజంగా, అప్రయత్నంగా అలవడే భాష?
   1) వ్యవహారిక భాష 2) మాండలిక భాష
   3) మాతృభాష 4) ప్రామాణిక భాష
2. జాతీయాలు, సామెతలు, నుడికారాల సొగసుతో సునాయాసంగా భావ వినిమయానికి తోడ్పడేది?
   1) మాండలిక భాష 2) వ్యవహారిక భాష
   3) ప్రామాణిక భాష
   4) మాతృభాష
3. 'శిశువు సౌందర్య దృష్టిని, ఆనందానుభూతిని వ్యక్తం చేయడానికి ఉపయోగపడేది మాతృభాష' అని వ్యాఖ్యానించిన వారు?
   1) మహాత్మగాంధీ
   2) రవీంద్రనాథ్ ఠాగూర్
   3) ఆర్.వి. శేషయ్య
   4) బల్లార్డ్
4. శిశువు తన జాగ్రదవస్థలో ఏ భాషలో ఆలోచిస్తాడో, నిద్రావస్థలో ఏ భాషలో కలగంటాడో అదే అతడి మాతృభాషగా భావించడం సమంజసం' అని ఎవరన్నారు?
   1) ఠాగూర్, గాంధీజీ
   2) ఆర్.వి. శేషయ్య 3) రైబర్న్, బల్లార్డ్
   4) కొమర్రాజు లక్ష్మణరావు
5. 'పరభాష ద్వారా నేర్చే విద్య సోపానాలు లేని సౌధం' లాంటిదని ఎవరన్నారు?
   1) మహాత్మా గాంధీ
   2) విశ్వకవి రవీంద్రుడు
   3) కొమర్రాజు లక్ష్మణరావు
   4) కె.ఎం. మున్షీ
6. 'భారతీయులకు జాతీయ భాషగా నిజమైన ప్రయోజనకారిగా ఉండవలసి వస్తే, ఆ గౌరవం పొందడానికి తెలుగు భాషకు గల అర్హత మరి ఏ ఇతర భారతీయ భాషలకు లేదు' అని వక్కాణించినవారు?
   1) జె.బి.ఎస్. హల్డెన్
   2) సి.పి. బ్రౌన్ 3) ఆర్.బి. కాల్వెల్
   4) ఎ.డి. క్యాంప్‌బెల్
7. 'తెలుగు భాష విజ్ఞాన సాంకేతిక పదజాలానికి పుట్టినిల్లు కాగలదు' అని ఎవరు వ్యాఖ్యానించారు?
   1) సి.పి. బ్రౌన్ 2) మాక్స్ ముల్లర్
   3) జె.బి.ఎస్. హల్డెన్
   4) బిషప్ కాల్వెల్
8. త్రిభాషాసూత్రాన్ని ఎవరు, ఎప్పుడు ప్రతిపాదించారు?
   1) కొఠారి కమిషన్ - 1964-66
   2) మాధ్యమిక విద్యా కమిషన్- 1951-52
   3) రాష్ట్రీయ విద్యా పరిశోధన శిక్షణా సంస్థ - 1968
   4) కేంద్ర ప్రభుత్వ విద్యా సలహా సంఘం - 1956
9. త్రిభాషా సూత్రం ప్రకారం హిందీని మాతృభాషగా అభ్యసించేవారు విధిగా ఏ భాషను అభ్యసించాలని నిర్దేశించారు?
   1) ఆంగ్లం 2) తెలుగు
   3) ఒక దక్షిణాది భాష 4) తమిళం
10. త్రిభాషాసూత్రాన్ని చిత్తశుద్ధిగా అమలు పరుస్తున్న రాష్ట్రాలు?
    1) ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు
    2) పంజాబ్, కేరళ 3) ఆంధ్రప్రదేశ్, కేరళ
    4) ఆంధ్ర ప్రదేశ్, హరియాణా, తెలంగాణ
11. మన విద్యాలయాల్లో ఆంగ్లాన్ని బోధనా భాషగా ఏ కమిటీ సిఫారసుల మేరకు ప్రవేశపెట్టారు?
    1) హర్టాగ్ కమిటీ - 1929
    2) లార్డ్ మెకాలే కమిటీ - 1935
    3) ఉట్ ఎబ్బట్ కమిటీ - 1936
    4) చార్లెస్ ఉడ్ తారీఖ్ కమిటీ - 1935
12. 'మానవుడు శైశవావస్థ నుంచి తన హావభావాలను, హాస క్రోధానురాగాలను, ఆలోచనలు, ఆచరణలను ఏ భాషా ముఖంగా వ్యక్తం చేస్తున్నాడో, ఆ భాషే అతని మాతృభాష' అని ఎవరన్నారు?
    1) గొడవర్తి సూర్యనారాయణ
    2) కె.ఎం. మున్షీ 3) మహాత్మాగాంధీ
    4) విశ్వకవి రవీంద్రుడు
13. పరిపాలనకు సంబంధించిన తెలుగు పారిభాషిక పదకోశం ఎవరి ఆధ్వర్యంలో ఎప్పుడు వెలువడింది?
    1) అయ్యదేవర కాళేశ్వరరావు - 1961
    2) వావిలాల గోపాలకృష్ణయ్య - 1958
    3) దాశరథి కృష్ణమాచార్యులు - 1964
    4) సి. నారాయణరెడ్డి - 1965
14. పరిపాలన భాషగా తెలుగుభాషా స్వరూపం నిర్ణయించడానికి ఎవరి అధ్యక్షతన ఒక సంఘం ఏర్పాటు చేశారు?
    1) పి.వి. నరసింహారావు
    2) సి. నారాయణరెడ్డి
    3) వావిలాల గోపాలకృష్ణయ్య
    4) పింగళి లక్ష్మీకాంతం
15. వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షతన 'అధికార భాషా సంఘం' ఎప్పుడు ఏర్పడింది?
    1) 1966 మార్చి- 5
    2) 1974 మార్చి- 19
    3) 1971 మార్చి- 19
    4) 1974 ఏప్రిల్- 5
16. అధికార భాషావ్యాప్తికి గొప్ప ఉద్యమ స్ఫూర్తిని ఇచ్చిన ఘనుడు?
    1) గిడుగు రామమూర్తి
    2) నండూరి రామకృష్ణమాచార్యులు
    3) సి. నారాయణరెడ్డి
    4) వావిలాల గోపాలకృష్ణయ్య
17. అధికార భాషా సంఘం అధ్యక్షులుగా జిల్లాల్లో విస్తృత పర్యటనలు చేసి కార్యాలయాల్లో తెలుగు భాషా అమలుకు విశేష కృషి చేసినవారు?
    1) సి. నారాయణరెడ్డి
    2) గజ్జెల మల్లారెడ్డి
    3) నండూరి రామకృష్ణమాచార్యులు
    4) వావిలాల గోపాలకృష్ణయ్య
18. పెద్దపెద్ద పట్టణాల్లో సభలు నిర్వహించి, మూడు నిమిషాలు 'ఆంగ్లపదాలు ఉపయోగించకుండా ఏదేని ఒక అంశంపై తెలుగులో మాట్లాడటం' అనే పోటీల ద్వారా తెలుగు భాషాభివృద్ధిని ప్రోత్సహించిన వారు?
    1) పరుచూరి గోపాలకృష్ణ
    2) సి. నారాయణరెడ్డి
    3) నండూరి రామకృష్ణమాచార్యులు
    4) మాడుగుల నాగఫణిశర్మ
19. 'ఆంధ్ర భాషా సంస్కృతుల ప్రచారమే ఈ సంస్థ ప్రధాన లక్ష్యం?
    1) ఆంధ్ర సారస్వత పరిషత్తు
    2) తెలుగు అకాడమీ
    3) అధికార భాషాసంఘం
    4) తెలుగు విశ్వవిద్యాలయం
20. 'ఆంధ్ర సారస్వత పరిషత్తు వారు ప్రచురించిన 'సారస్వత వ్యాస ముక్తావళి' కర్త?
    1) రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ
    2) డాక్టర్ బూర్గుల రామకృష్ణారావు
    3) డాక్టర్ దివాకర్ల వెంకటావధాని
    4) దేవులపల్లి రామానుజరావు
21. 'శ్రీ సిద్ధేంద్ర కళాక్షేత్రం - కూచిపూడి నృత్య పీఠం' ఎక్కడ ఉంది?
    1) వరంగల్ 2) శ్రీశైలం
    3) రాజమండ్రి 4) కృష్ణా జిల్లా
22. వివిధ రంగాల్లో అత్యున్నత శిఖరాలందుకున్న 33 మంది మహానుభావుల ఆదర్శ జీవిత చరిత్రలను 'తెలుగు వైతాళికులు' అనే పేరుతో ప్రచురించిన సంస్థ?
    1) ఆంధ్ర సాహిత్య అకాడమీ
    2) తెలుగు విశ్వవిద్యాలయం
    3) ఆంధ్ర సారస్వత పరిషత్తు
    4) ఆంధ్ర విశ్వవిద్యాలయం
23. 'లక్ష్యాలను సాధించడానికి విద్యార్థులకు ఉపయోగపడే మానసిక చర్యలను, అవయవిక చర్యలను' ఏమంటారు?
    1) ఉపగమాలు 2) ఉద్దేశాలు
    3) స్పష్టీకరణాలు 4) లక్షణాంశాలు
24. 'బోధనా లక్ష్యాలను' మొట్టమొదటిసారిగా ఏ విద్యావేత్త విశ్లేషించే, వర్గీకరించే ప్రయత్నం చేశారు?
    1) బ్లూమ్‌ఫీల్డ్ 2) బెంజిమన్ బ్లూమ్
    3) హెర్బర్ట్ స్పెన్సర్ 4) విలియం జేమ్స్
25. 'నిర్ణీత అంశం లేదా విషయాన్ని బోధించిన తరువాత విద్యార్థుల్లో ఆశిస్తున్న ప్రవర్తనా మార్పు'ను ఏమంటారు?
    1) బోధనా లక్ష్యం 2) బోధన ఉద్దేశం
    3) స్పష్టీకరణం 4) మూల్యాంకనం
26. 'నియమిత కాలంలో ఒక బోధనాంశాన్ని విద్యార్థి అభ్యసించినపుడు ఆ విద్యార్థిలో వచ్చిన ప్రవర్తనా మార్పుల మొత్తాన్ని' ఎలా వ్యవహరిస్తారు?
    1) ఉద్దేశం 2) లక్ష్యం
    3) స్పష్టీకరణం 4) పైవన్నీ
27. మన రాష్ట్రంలో మాతృభాషా బోధనా లక్ష్యాలను ఎవరు రూపొందించారు?
    1) ఆంధ్ర సారస్వత పరిషత్తు
    2) రాష్ట్ర పరిశోధనా సంస్థ
    3) తెలుగు అకాడమీ
    4) తెలుగు విశ్వవిద్యాలయం
28. పాఠ్యాంశ పూర్వ పర కథలు, పాఠ్య రచయిత వివరాలు, పాఠ్య నేపథ్యం మొదలైనవి ఏ బోధనా లక్ష్యానికి సంబంధించింది?
    1) విషయ జ్ఞానం 2) భాషా జ్ఞానం
    3) సాహిత్య జ్ఞానం 4) భాషాభిరుచి
29. పదాలు, సంధులు, సమాసాలు, నానార్థ, పర్యాయ పదాలు, లింగ, వచన, కాల భేదాలు మొదలైనవి ఏ లక్ష్యానికి సంబంధించినవి?
    1) విషయ జ్ఞానం 2) భాషా జ్ఞానం
    3) సాహిత్య జ్ఞానం 4) అవగాహన
30. పాకం, ఛందస్సు, రసం, అలంకారం, రీతి, శైలి పాఠ స్వరూపం మొదలైనవి ఏ లక్ష్యానికి చెందినవి?
    1) విషయ జ్ఞానం 2) భాషా జ్ఞానం
    3) సాహిత్య జ్ఞానం 4) సాహిత్యాభిరుచి
31. జ్ఞప్తికి తెచ్చుకోవడం, గుర్తించడం అనేవి ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణలు?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) భాషాభిరుచి 4) పైవన్నీ
32. పోలికలు, భేదాలు చెప్పడం అనేవి ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణలు?
    1) జ్ఞానం 2) అవగాహన
    3) అభిరుచి 4) రసానుభూతి
33. నేర్చిన విషయానికి సొంత ఉదాహరణల్ని ఇవ్వడం ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ?
    1) అభివ్యంజనం 2) అభిరుచి
    3) జ్ఞానం 4) అవగాహన
34. వివరించడం; విశ్లేషించడం, వివేచించడం అనే ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణలు?
    1) అవగాహన 2) జ్ఞానం
    3) అభివ్యంజనం 4) భాషాభిరుచి
35. విద్యార్థులు బహుగ్రంథ పఠనం చేయడం, సారస్వత సమావేశాలు నిర్వహించడం, పాల్గొనడం - అనేవి ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణలు?
    1) రసానుభూతి 2) భాషాభిరుచి
    3) సృజనాత్మక శక్తి 4) సాహిత్యాభిలాష
36. విద్యార్థులు మూఢాచారాలు పాటించకుండా హేతుబద్ధంగా జీవించడం అనేది ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ?
    1) అవగాహన
    2) సముచిత మనోవైఖరులు
    3) భాషాప్రయుక్తం
    4) సంస్కృతి సంప్రదాయాలు
37. విద్యార్థులు వేమన, పోతనలు రాసిన పద్యాలను విరివిగా సేకరించి చదువుతారు. ఇది ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణం?
    1) భాషాభిరుచి 2) రసానుభూతి
    3) సృజనాత్మకశక్తి
    4) సముచిత మనోవైఖరి
38. తరగతి వారీగా కనీస అభ్యసన సామర్థ్యాలను నిర్ధారించడానికి ఎవరి అధ్యక్షతన ఒక సంఘాన్ని నియమించారు?
    1) J.P.L. గ్విన్ 2) K.M. మున్షీ
    3) R.H. దవే 4) H.R. థామస్
39. కనీస అభ్యసన సామర్థ్యాలను ఏ దశలో ప్రవేశపెట్టారు?
    1) ప్రాథమిక 2) ప్రాథమికోన్నత
    3) ఉన్నత 4) కళాశాల
40. కనీస అభ్యసన సామర్థ్యాల్లో చేరనిది ఏది?
    1) స్వయం అధ్యయనం
    2) పరిసరాల వినియోగం
    3) ప్రాయోగిక వ్యాకరణం
    4) భావావగాహనం

#### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 4 | 3) 1 | 4) 3 | 5) 2 |
| 6) 1 | 7) 1 | 8) 4 | 9) 3 | 10) 4 |
| 11) 2 | 12) 1 | 13) 1 | 14) 4 | 15) 2 |
| 16) 4 | 17) 3 | 18) 1 | 19) 1 | 20) 2 |
| 21) 4 | 22) 2 | 23) 3 | 24) 2 | 25) 1 |
| 26) 2 | 27) 2 | 28) 1 | 29) 2 | 30) 3 |
| 31) 1 | 32) 1 | 33) 4 | 34) 1 | 35) 2 |
| 36) 2 | 37) 1 | 38) 3 | 39) 1 | 40) 2 |

# జ్ఞాన సముపార్జనకు ఉపయోగపడే భాషా నైపుణ్యం?



డాక్టర్ పి.వి.సుబ్బారావు
సబ్జెక్టు నిపుణులు

ఏపీ డీఎస్సీ
తెలుగు మెథడాలజీ
ప్రత్యేకం



## మాదిరి ప్రశ్నలు

1. భాషా నైపుణ్యాలకు మరోపేరు?
   1) వ్యవస్థీకరణ
   2) బోధానా నైపుణ్యాలు
   3) ప్రాతిపదిక లక్ష్యాలు
   4) బోధనాభ్యసన సూత్రాలు
2. భాషా నైపుణ్యాలన్నింటికీ ప్రథమ సోపానం?
   1) భాషణం 2) శ్రవణం
   3) పఠనం 4) లేఖనం
3. భాషా నైపుణ్యాల్లో కఠినతరమైంది ఏది?
   1) పఠనం 2) భాషణం
   3) శ్రవణం 4) లేఖనం
4. పఠనం కంటే లేఖనం సులువైన నైపుణ్యంగా పేర్కొన్న విద్యావేత్త?
   1) బ్రూనర్ 2) రైబర్న్
   3) మాంటిస్సోరి 4) ఫ్రోబెల్
5. 'నయనమితి' ఏ పఠనానికి ఉపయోగపడుతుంది?
   1) మౌన పఠనం 2) క్షుణ్ణ పఠనం
   3) విస్తార పఠనం
   4) ప్రకాశ పఠనం
6. అద్భుత కథలు, నీతి కథలు, హాస్య కథలు మొదలైనవి వినిపించి ఏ దశలో ఉన్న విద్యార్థుల శ్రవణ నైపుణ్యాన్ని పెంపొందించవచ్చు?
   1) మాధ్యమిక దశ
   2) ప్రాథమిక దశ 3) ఉన్నత దశ
   4) అత్యున్నత దశ
7. ఒక్క గుక్కలో ఒకేసారి ఉచ్చరించగలిగే పద సముదాయాన్ని ఏమంటారు?
   1) నయనమితి
   2) పురోగమన వాఙ్మియమితి
   3) పురోగమన నయనమితి
   4) వాఙ్మితి
8. మంచి శ్రవణ నైపుణ్య లక్షణాలు?
   1) మానవ సంబంధాలను నెలకొల్పుతుంది
   2) వక్తవ్యాంశంపై మనస్సు కేంద్రీకరణ
   3) నిష్పక్షపాతం - వక్త హావభావాలు గమనించడం
   4) పైవన్నీ
9. శ్రోత ప్రయోజనాన్ని అనుసరించి శ్రవణంలో రకాలు?
   1) సమాచారం కోసం శ్రవణం
   2) ఆనందం కోసం శ్రవణం
   3) సమస్యల పరిష్కార శ్రవణం - మూల్యాంకన శ్రవణం
   4) పైవన్నీ
10. వాగింద్రియ లోపం, పరిసరాల ప్రభావం వల్ల ఏర్పడే దోషాలు?
    1) లిపి దోషాలు 2) రాత దోషాలు
    3) ఉచ్చారణ దోషాలు
    4) భావ దోషాలు
11. మాట్లాడేటప్పుడు భావానుగుణమైన స్వర భేదం పాటిస్తూ వ్యక్తీకరిస్తే అది ఏ భాషణంలోకి వస్తుంది?
    1) వాచిక చర్య 2) వాచికాభినయనం
    3) ఉక్త లేఖనం 4) అంగికాభినయనం
12. విద్యార్థుల్లో వాచిక చర్యను పెంపొందించడానికి ఉపకరించేవి?
    1) బాలగేయాలు (శిశు గేయాలు)
    2) అభినయ గేయాలు
    3) కథాకథనం - నాటకీకరణ
    4) పైవన్నీ
13. కింది వాటిలో ప్రాథమిక దశలో భాషాభివృద్ధికి చేపట్టదగిన చర్యల్లో ఒకటి ఏది?
    1) ఆటలాడించడం
    2) పద్యాలను వినిపించడం
    3) విరివిగా మాట్లాడించడం
    4) జట్లు చేయడం
14. ఒక విద్యార్థి దాశరథి బిరుదును కవిబ్రహ్మ అని చెప్పాడు. అతడు చేసిన దోషం?
    1) భాషా దోషం 2) భావ దోషం
    3) సాహిత్య దోషం
    4) ఉచ్చారణ దోషం
15. విద్యార్థి మూర్తిమత్వ వికాసానికి దోహదపడే నైపుణ్యం?
    1) శ్రవణం 2) భాషణం
    3) పఠనం 4) లేఖనం
16. "ఇమ్ముగ జదువని నోరును ............. కుమ్మరిమనుద్రవ్వినట్టి గుంటర సుమతీ!" అనే పద్యంలో కవి ఏ భాషా నైపుణ్యాన్ని వివరించారు ?
    1) భాషణం 2) శ్రవణం
    3) లేఖనం 4) పఠనం
17. విద్యార్థుల పఠన దోషాలను సవివరంగా క్రోడీకరించి తెలిపినవారు?
    1) రస్సెల్ 2) బ్రూనర్
    3) మెంజిల్ 4) రైబర్న్
18. 'వాక్కుకున్న శక్తి వాడి కత్తికి లేదు/ మార్చగలదు మాట మనిషి మనసు' అని భాషణ శక్తి గొప్పతనాన్ని చెప్పిన ఆధునిక కవి?
    1) కరుణశ్రీ 2) జాషువా
    3) నండూరి రామకృష్ణమాచార్య
    4) నార్ల వెంటేశ్వరరావు
19. వాచిక చర్యకు పర్యాయ పదాలు?
    1) వచనం 2) వాక్కు
    3) వాచికం 4) పైవన్నీ
20. విద్యార్థులకు పఠన నైపుణ్యం ఏ విధంగా అలవడుతుంది?
    1) జన్మతః అలవడుతుంది
    2) ప్రేరణ ద్వారా అలవడుతుంది
    3) భాషణం వల్ల అలవడుతుంది
    4) ప్రయత్న పూర్వకంగా అలవడుతుంది
21. జ్ఞాన సముపార్జనకు ఉపయోగపడే భాషా నైపుణ్యం?
    1) శ్రవణం 2) భాషణం
    3) పఠనం 4) లేఖనం
22. ఉత్తమ పఠనం ప్రయోజనం?
    1) జ్ఞాన విస్తరణ
    2) లోకజ్ఞాన సముపార్జన
    3) మూర్తిమత్వ వికాసం
    4) పైవన్నీ
23. అక్షర చిత్రాలను చదివించడం వల్ల విద్యార్థుల్లో ప్రధానంగా పెంపొందే సామర్థ్యం ఏది?
    1) శ్రవణం 2) పఠనం
    3) భాషణం 4) లేఖనం
24. ప్రకాశ పఠనం ప్రయోజనం?
    1) స్పష్టమైన ఉచ్చారణ సామర్థ్యం
    2) చక్కని పఠన శైలి
    3) భావస్ఫోరక పఠనం
    4) పైవన్నీ
25. కింది వాటిలో మౌన పఠన ప్రయోజనం ఏది?
    1) విస్తృత జ్ఞాన ప్రాప్తి
    2) పాఠకుడికి మానసిక విశ్రాంతి
    3) గ్రంథాలయాల్లో ఉపయోగించడానికి అనువైంది
    4) పైవన్నీ
26. కథన పద్ధతిని శ్రేష్ఠమైందిగా పేర్కొన్న మనోవైజ్ఞానిక శాస్త్రవేత్త ఎవరు?
    1) స్టాన్లీ హాల్ 2) మాంటిస్సోరి
    3) రైబర్న్ 4) బ్రూనర్
27. 'కొన్ని పుస్తకాలను రుచిచూడాలి, మరికొన్ని పుస్తకాలను నమిలి మింగాలి, ఇంకొన్ని పుస్తకాలను నమిలి మింగడమేగాక జీర్ణం చేసుకోవాలి' అని వ్యాఖ్యానించినవారు?
    1) మహాత్మా గాంధీ
    2) రవీంద్రనాథ్ ఠాగూర్
    3) ఫ్రాన్సిస్ బేకన్ 4) హెర్బర్ట్ రీడ్
28. క్షుణ్ణ పఠనం ద్వారా సమగ్ర జ్ఞాన సముపార్జన, భాషపై అధికారం సమకూరుతుందని పేర్కొన్నవారు?
    1) గోడవర్తి సూర్యనారాయణ
    2) ఫ్రాన్సిస్ బేకన్
    3) ఎస్.కె. వర్మ 4) హెర్బర్ట్ రీడ్
29. విద్యార్థుల్లో విస్తృత జ్ఞాన సముపార్జనకు ఉపయోగపడే పఠనం?
    1) మౌన పఠనం
    2) విస్తార పఠనం 3) ఆదర్శ పఠనం
    4) క్షుణ్ణ పఠనం
30. పాఠకుడు పాఠ్యాంశంలో మొదటి కొన్ని వాక్యాలు చదివి, తర్వాత వాక్య భాగాలను వదిలి, మరలా చివర కొన్ని వాక్యాలను చదివి అందులోని భావాన్ని లేదా సారాంశాన్ని గ్రహించడాన్ని ఏ పఠనం అంటారు?
    1) మౌన పఠనం 2) ఆదర్శ పఠనం
    3) మండూకప్లుతి పఠనం
    4) వైయక్తిక పఠనం
31. మండూకప్లుతి పఠనాన్ని ఏ పఠనంలో భాగంగా పేర్కొంటారు?
    1) ఆదర్శ పఠనం
    2) విస్తార పఠనం
    3) సామూహిక పఠనం
    4) మౌన పఠనం
32. విద్యార్థులు పాఠ్యేతర పుస్తకాలు చదివేటప్పుడు పాటించే పఠన పద్ధతి?
    1) సామూహిక పఠనం
    2) మౌన పఠనం 3) ఆదర్శ పఠనం
    4) విస్తార పఠనం
33. ఉపాధ్యాయులు పాఠం చెప్పేటప్పుడు పాటించే పఠన పద్ధతి?
    1) ప్రకాశ పఠనం 2) వైయక్తిక పఠనం
    3) ఆదర్శ పఠనం
    4) సామూహిక పఠనం
34. వాగ్రూపంలో ఉన్న భాషకు స్థిరత్వం ఏర్పరిచేది?
    1) దిద్దడం 2) గీత గీయడం
    3) చెక్కడం 4) లేఖనం
35. ఉపాధ్యాయుడు బోధిస్తుంటే వింటూ అక్షరాలను చూడకుండా అక్షర స్వరూపాన్ని గుర్తు చేసుకుంటూ రాసే లేఖనం?
    1) దృష్ట లేఖనం 2) ఉక్త లేఖనం
    3) సంక్షిప్త లేఖనం
    4) వివరణాత్మక లేఖనం
36. రాసిన లేదా అచ్చు వేసిన అంశాన్ని విద్యార్థి చూసి తనలో తాను చదువుకుంటూ రాయడం?
    1) ఉక్త లేఖనం 2) విస్తార లేఖనం
    3) దృష్ట లేఖనం 4) క్షుణ్ణ లేఖనం
37. విద్యార్థుల అందమైన దస్తూరిని ప్రామాణీకరించే సాధనాలను ఏమంటారు?
    1) నికషలు 2) చెక్‌లిస్ట్
    3) లింగ్వాఫోన్ 4) రేటింగ్ స్కేల్
38. చూచిరాతకు, మేలు బంతిరాతకు (ఒరవడి) ఉన్న ప్రధాన భేదం?
    1) స్వతంత్ర లేఖనం కాకపోవడం
    2) చూచి రాయడం
    3) అక్షర పరిమాణం నియతంగా ఉండటం
    4) కాల నిర్ణీతి లేకపోవడం
39. 'సమగ్రత, సంక్షిప్తతలు మంచి రాత నైపుణ్యానికి ముఖ్యమైనవి. సంక్షిప్తత కోసం సమగ్రతను పరిత్యజించరాదు' అని చెప్పిన విద్యావేత్త?
    1) రైబర్న్ 2) మహాత్మా గాంధీ
    3) ఫ్రాన్సిస్ బేకన్
    4) రవీంద్రనాథ్ ఠాగూర్
40. విద్యార్థులకు లేఖనాన్ని నేర్పడానికి తెలుగు వర్ణాల్లో దాగి ఉన్న అనేక రకాల గీతలన ముందుగా రాయించాలి. ఈ పద్ధతిని ఏమని పిలుస్తారు?
    1) సాంప్రదాయిక పద్ధతి
    2) ఆధునిక పద్ధతి 3) అక్షర పద్ధతి
    4) రూప సాదృశ్య పద్ధతి

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 3 | 2) 2 | 3) 4 | 4) 3 | 5) 1 |
| 6) 2 | 7) 4 | 8) 4 | 9) 4 | 10) 3 |
| 11) 2 | 12) 4 | 13) 3 | 14) 2 | 15) 3 |
| 16) 4 | 17) 3 | 18) 3 | 19) 4 | 20) 4 |
| 21) 3 | 22) 4 | 23) 2 | 24) 4 | 25) 4 |
| 26) 3 | 27) 3 | 28) 2 | 29) 2 | 30) 3 |
| 31) 2 | 32) 4 | 33) 3 | 34) 4 | 35) 2 |
| 36) 3 | 37) 4 | 38) 3 | 39) 3 | 40) 2 |

## గతంలో అడిగిన ప్రశ్నలు

1. విద్యార్థి ఉపాధ్యాయుడి ఆదర్శలేఖనాన్ని మార్గదర్శకంగా తీసుకొని రాయడాన్ని ఏమంటారు?
   (ఏపీ టెట్ పేపర్ 3 - జూన్ 2018)
   1) ఉక్తలేఖనం 2) దృష్ట లేఖనం
   3) వాచకదృష్టి 4) ఒరవడి
2. భాషా సామర్థ్యాల సాధనకు, క్షుణ్ణ పఠనాభివృద్ధికి తోడ్పడేది?
   (ఏపీ టెట్ పేపర్ 3 - జనవరి 2018)
   1) ఉపవాచకం 2) ప్రధాన వాచకం
   3) కృషి పుస్తకం 4) అధ్యాపక దర్శిని
3. విద్యార్థి భాషలో ఉచ్చారణ, పఠన వేగం, పఠనంలో స్పష్టతను వేటి ద్వారా పరీక్షించవచ్చు?
   (ఏపీ టెట్ పేపర్ 3 - జనవరి 2018)
   1) లిఖిత పరీక్షలు
   2)లక్ష్యాధార నికషలు
   3) రచన పరీక్షలు 4) మౌఖిక పరీక్షలు
4. ఆధునిక విద్యావేత్తల అభిప్రాయం ప్రకారం విద్యార్థులకు పఠనం నేర్పడానికి అత్యుత్తమైన పద్ధతి?
   (ఏపీ టెట్ పేపర్ 3 జనవరి 2018)
   1) అక్షర పద్ధతి 2) పద పద్ధతి
   3) వాక్య పద్ధతి 4) కథా పద్ధతి
5. ప్రాథమిక దశలో భాషణాభివృద్ధికి ఉపాధ్యాయులు అనుసరించదగిన వ్యూహాలు?
   (ఏపీ టెట్ టీఆర్‌టీ - 2015)
   1) సంభాషణలు చెప్పించడం - కథా కథనం చేయించడం
   2) పద్యాలు, శ్లోకాలు చదివించడం
   3) పద్యాలు కంఠతాపట్టించడం - లేఖలు రాయించడం
   4) సామెతలు చెప్పించడం, నిఘంటువులు చదివించడం
6. 'పలుకు విస్తృతి - నయన విస్తృతి' అనే మాటలు? (ఏపీ టీఆర్‌టీ - 2015)
   1) పఠన నైపుణ్యానికి చెందినవి
   2) శ్రవణ నైపుణ్యానికి చెందినవి
   3) భాషా నైపుణ్యానికి చెందినవి
   4) లేఖన నైపుణ్యానికి చెందినవి
7. రాసినా లేదా అచ్చువేసిన అంశాన్ని విద్యార్థి చూసి తనలో తాను చదువుకుంటూ రాయడం?
   (ఏపీ టెట్ పేపర్ 3- జనవరి 2018)
   1) ఉక్త లేఖనం 2) దృష్ట లేఖనం
   3) విస్తార లేఖనం 4) క్షుణ్ణ లేఖనం
8. రీతి, సమత, స్పష్టత, వేగం అనే లక్షణాలుండాల్సిన భాషా నైపుణ్యం?
   (ఏపీ టెట్ పేపర్ 1 - జనవరి 2018)
   1) లేఖనం 2) శ్రవణం
   3) పఠనం 4) భాషణం
9. వాగ్రూపమైన భాషకు స్థిర రూపాన్ని కల్పించడం? (ఏపీ టెట్ పేపర్ 2ఎ- జూన్ 2018)
   1) పఠనం 2) లేఖనం
   3) భాషణం 4) శ్రవణం
10. విషయాన్ని గ్రహించడంలో వాగింద్రియాలకు ఏమాత్రం శ్రమ లేకుండా, కేవలం కంటి చూపుతో చదవడం?
    (ఏపీ టెట్ పేపర్ 1 - జూన్ 2018)
    1) బాహ్య పఠనం 2) ప్రకాశ పఠనం
    3) మౌన పఠనం 4) శబ్ద పఠనం
11. వక్తృత్వం అంటే?
    (ఏపీ టెట్ పేపర్ 1-జూన్ 2018)
    1) రాయడం 2) మాట్లాడటం
    3) వినడం 4) సమీక్ష
12. ఉపాధ్యాయుడు పిల్లల పెరుగుదల వికాసాలను దృష్టిలో పెట్టుకొని చివరగా నేర్పదగిన భాషా నైపుణ్యం?
    (తెలంగాణ డీఎస్సీ - 2018)
    1) పఠనం 2) శ్రవణం
    3) లేఖనం 4) భాషణం
13. నియంత్రిత అధ్యయనానికి మరో పేరు?
    (ఏపీ టెట్ పేపర్ 2ఎ- జూన్ 2018)
    1) క్షుణ్ణ అధ్యయనం
    2) పర్యవేక్షణాత్మక అధ్యయనం
    3) ప్రశంసాత్మక అధ్యయనం
    4) నిర్ణయాత్మక అధ్యయనం
14. భాషా దురభిమానాలు తగ్గించి వివిధ భాషా రూపాలను విద్యార్థులకు పరిచయం చేసే కార్యక్రమం?
    1) నీతి బోధన 2) భాషా క్రీడ
    3) పుస్తక పఠనం
    4) భాషా విహార యాత్ర

### సమాధానాలు

| | | | | |
|---|---|---|---|---|
| 1) 4 | 2) 2 | 3) 4 | 4) 2 | 5) 1 |
| 6) 1 | 7) 2 | 8) 1 | 9) 2 | 10) 2 |
| 11) 2 | 12) 3 | 13) 1 | 14) 3 | |





2024 DSC తెలుగు లాంగ్వేజ్ కి సంబంధించిన
మిగిలిన మొత్తం పూర్తి పేజీలు 5000 లకు పైగా
డిస్క్రిప్టివ్ అప్రోచ్ ప్రాక్టీస్ బిట్స్ గ్రూప్ PDF
పుస్తకంలో అందుబాటులో ఉన్నాయి.
గ్రూప్‌లో చేరేందుకు
CHEYUTHA DSC WHATSAPP GROUP
నెంబర్ 9177720100 కు
హాయ్ చెప్పండి

చేయూత ఫౌండేషన్